సాక్షి 24|7
చిత్తూరు
బుధవారం 30-8-2017



పాడనా తెలుగుపాట..
పరవశనై.. మీ ఎదుట మీపాట...

దేవులపల్లి కృష్ణశాస్త్రి విరచిత గీతానికి అచ్చం అద్దం పట్టినట్టుంది కదూ ఈ చిత్రం..తిరుపతిలోని మహతి థియేటర్‌లో కట్టు బొట్టులో తెలుగు సంప్రదాయాన్ని ఒలికిస్తూ నర్తించింది ఓ రష్యన్ యువతి.. రష్యా తపస్య అకాడమీకి చెందిన కూచిపూడి నృత్య కళాకారిణి ఈమె..



స్థానిక కోటాకు గోవిందా..

- తిరుపతి వాసులపై ప్రభుత్వానికి చిన్నచూపు
- శ్రీవారి దర్శన భాగ్యానికి దూరం చేసిన వైనం
- ప్రతినెలా మొదటి మంగళవారానికి మంగళం
- మూడునెలలకోసారీ దొరకని దర్శనం
- మహతి నుంచి తిరుమలకు బుకింగ్ కౌంటర్
- స్థానికుల కోటాపై దళారుల కన్ను

రోజూ ఎదురుగా సాక్షాత్కరిస్తుంది. ఏడుకొండలెక్కి దర్శించుకుందామంటే గంటల తరబడి క్యూలో వేచి ఉండాలి. తిరుమల పాదాల చెంత ఉండి కూడా స్వామి దర్శనం తిరుపతి వాసులకు కష్టమే. గతంలో పెట్టిన 'స్థానిక' కోటాకు ప్రభుత్వం మంగళం పాడేయడంతో వెంకన్నను దర్శించుకోవాలంటే దూర ప్రాంతాల భక్తుల్లానే నిరీక్షించాల్సిందే. పైగా తిరుపతి వాసుల కోటాపై దళారులు కన్నేసి అమ్మేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

2లో



గురుకులం.. సమస్యలు జటిలం



- శిథిలావస్థలో డార్మెటరీలు, తరగతి గదులు
- సా..గుతున్న కొత్త భవనాల నిర్మాణం
- మూడేళ్లుగా భర్తీకాని ఖాళీ పోస్టులు
- కీలక సబ్జెక్టులన్నీ కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకే
- పడిపోతున్న ఉత్తీర్ణతా శాతం
- పట్టించుకోని అధికార యంత్రాంగం
- ఎస్సీ గురుకులాలపై 'సాక్షి' ఫోకస్

సాక్షి ఫోకస్

ఇది రామకుప్పం గురుకుల పాఠశాల. ఇక్కడ 11 మంది రెగ్యులర్, 17 మంది పార్ట్ టైమ్ టీచర్లు పనిచేస్తున్నారు. రెగ్యులర్ టీచర్లు కొందరు తరచూ విధులకు డుమ్మా కొడుతుండగా మరికొందరు క్లాసులు ఎగ్గొట్టి లైబ్రరీలో కబుర్లు, సెల్‌ఫోన్లతో కాలక్షేపం చేస్తూ గడిపేస్తున్నారు. కీలక సబ్జెక్టులన్నీ కాంట్రాక్ట్ టీచర్లకే కట్టబెట్టేశారు. ఆరు వందల మందికిపైగా విద్యార్థులున్న ఈ పాఠశాలలో కనీసం వారానికి ఒక్కసారి కూడా మరుగుదొడ్లు శుభ్రం చేయడం లేదు. చినుకుపడితే డార్మిటరీ మొత్తం చిత్తడిగా మారుతోంది. గుక్కెడు నీటికోసం విద్యార్థులు ముప్పుతిప్పలు ఎదుర్కోవాల్సి వస్తోంది. దోమల నివారణకు చర్యలు శూన్యం. చీకటిపడితే అయ్యవార్లు కొందరు తప్పతాగి మైదానంలో చిందులేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. తరచూ పీడీ విధులకు గైర్హాజరవుతున్నా ప్రిన్సిపాల్ చూసీచూడనట్లు వదిలేస్తుండడం విమర్శలకు తావిస్తోంది. ఇది ఒక్క రామకుప్పం గురుకుల పాఠశాలలోనే కాదు.. జిల్లాలోని పలు ఎస్సీ గురుకుల పాఠశాలల్లో ఇదే పరిస్థితి.

- వివరాలు సెంటర్‌స్ప్రెడ్‌లో ▶



స్వర్ణ శేషునిపై శివప్రియుడు

కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వర్ణ చిన్న శేషవాహనంపై, రాత్రి స్వర్ణ పెద్ద శేష వాహనంపై సిద్ధి,బుద్ధి సమేతంగా వినాయకస్వామి విహరించా రు. అశేష భక్తజనం జై గణేష్ నామస్మరణలతో కాణిపాకం మార్మోగింది. డ్రోన్ కెమెరాతో భద్రతను పర్యవేక్షించారు.

16లో

కూర్నిపల్లెలో వైద్య శిబిరం ఏర్పాటు



మురుగు గుంతలను పరిశీలిస్తున్న డీఎంఓ

సాక్షి ఎఫెక్ట్..

గంగవరం: మండలంలోని కూర్నిపల్లెలో వైద్యాధికారులు మంగళవారం వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామస్తులు విషజ్వరాలతో బాధపడుతున్నట్లు మంగళవారం సాక్షి దినపత్రికలో 'కూర్నిపల్లెకు జ్వరమొచ్చింది' శీర్షికన వార్త ప్రచురితమైంది. దీనిపై స్పందించిన జిల్లా మానిటరింగ్ అధికారి శ్రీనివాసులు, ఎంపీడీఓ విద్యారమ, సర్పంచ్ మురళి గ్రామాన్ని సందర్శించారు. డీఎంఓ మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉందని, తద్వారా దోమలు వ్యాప్తి చెందుతున్నాయని, ఈ కారణంగానే జ్వరాలు వచ్చాయని తెలిపారు. వైద్య సిబ్బంది గ్రామస్తులకు రక్తపరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. డీఈఎంఓ నిర్మల, ఈపీఐడీ రాజశేఖర్, సబ్ డివిజన్ మలేరియా అధికారి జయశంకర్, వైద్యాధికారి సంధ్య, కార్యదర్శి రవిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆరుగురు డిప్యూటీ తహసీల్దార్లకు ప్రమోషన్లు

చిత్తూరు, సాక్షి: జిల్లాలో రెవెన్యూ, పౌరసరఫరాల శాఖలో డిప్యూటీ తహసీల్దార్లకు తహసీల్దార్లుగా ప్రమోషన్లు వచ్చాయి. ఈ మేరకు సోమవారం డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ ఉత్తర్వులిచ్చింది. ప్రమోషన్లు పొందిన వారిలో మంజులా దేవి, గుర్రప్ప, సురేశ్‌బాబు, బలరాముడు, లక్ష్మీప్రసన్న, నరసింహారావులు ఉన్నారు.

మదనపల్లె డివిజన్‌లో వర్షం

మదనపల్లె సిటీ : మదనపల్లె డివిజన్‌లో సోమవారం రాత్రి ఓ మోస్తరు వర్షం కురిసింది. అత్యధికంగా పీలేరులో 32.4 మి.మీ నమోదైంది. మదనపల్లెలో 18.4 మి.మీ, నిమ్మనపల్లెలో 15.2, కురబలకోటలో 11.2, బి.కొత్తకోటలో 1.8, తంబళ్లపల్లెలో 3, పెద్దమండ్యంలో 4.8, పీటీఎంలో 4.6, ములకలచెరువులో 7.8, వాల్మీకిపురంలో 22.4, కలికిరిలో 27, కలకడలో 1.2, గుర్రంకొండలో 7.8, చిన్నగొట్టిగల్లులో 16.4, ఎర్రావారిపాళెంలో 31.8, కె.వి.పల్లెలో 1.2, సదుంలో 2.2 మి.మీ వర్షపాతం నమోదైంది.

ఆర్టీసీ బీడబ్ల్యూయూ రాష్ట్ర నూతన కార్యవర్గం

తిరుపతి అర్బన్ : ఏపీఎస్ ఆర్టీసీ బహుజన వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్టు యూనియన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పి.ఆనందయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవాధ్యక్షురాలిగా మణిసింగ్, చీఫ్ అడ్వైజర్‌గా మల్లెల బాబురావు, అధ్యక్షుడిగా గోవిందు, ప్రధాన కార్యదర్శిగా శ్యామ్‌సంగ్, కోశాధికారిగా కేవీ రావు, ఉపాధ్యక్షులుగా నాగేంద్ర, ఓబి రాజు, జేజే కుమార్, డెప్యూటీ జనరల్ సెక్రటరీలుగా వెంకటయ్య, ధర్మారావు, ఆర్.పాల్, సుందరరాజ్, కేఎన్ రావ్, సింగం ఈశ్వరుడు, వీవీ రత్నం, ఇద్దరు ఆర్గనైజ్ సెక్రటరీలను ఎన్నుకున్నట్లు పేర్కొన్నారు.

గడపగడపకూ నవరత్నాలు



బూత్ కమిటీ సభ్యులనుద్దేశించి మాట్లాడుతున్న నారాయణస్వామి, పక్కన ఆదిమూలం



సభకు హాజరైన పార్టీ ప్రతినిధులు

- నంద్యాల ఫలితాలపై అధైర్యపడాల్సిన పనిలేదు
- వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే నారాయణస్వామి

సత్యవేడు:

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి ప్లీనరీలో ప్రకటించిన నవరత్నాల పథకాలను గడపగడపకూ తీసుకెళ్లాలని పార్టీ జిల్లా అధ్యక్షుడు, గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే నారాయణస్వామి కోరారు. సత్యవేడులోని బేరిశెట్టి కల్యాణ వేదిక ఆవరణలో మంగళవారం నిర్వహించిన నవరత్నాల సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వచ్చే నెల 11వ తేదీ నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి నవరత్నాల పథకాల గురించి ప్రజలకు వివరించాలని కోరారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబు హామీలు ఇచ్చి ఎలా మోసం చేశాడో తెలియజేయాలన్నారు. తద్వారా వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి బాట వేయాలని కోరారు.

బూత్ కమిటీలదే కీలకపాత్ర..

రాబోయే రోజుల్లో బూత్ కమిటీలే కీలక పాత్ర వహించాల్సి ఉంటుందని వైఎస్సార్‌సీపీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త ఆదిమూలం అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ఫలితాలపై అధైర్యపడాల్సిన అవసరం లేదన్నారు. బూత్ కమిటీ కన్వీనర్లు, కమిటీ సభ్యులు గ్రామస్థాయిలో నవరత్నాల పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు ఏవీఎం బాలాజీ రెడ్డి, ఆరణి విద్యానాథరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి భాస్కర్ నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏవీఎం మునిశేఖర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా కార్మిక విభాగం అధ్యక్షుడు బీరేంద్రవర్మ, సింగిల్ విండో అధ్యక్షుడు హరిబాబు, జిల్లా కార్యదర్శి జగదీష్‌రెడ్డి, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబరు లాల్‌బాబు యాదర్, జిల్లా ప్రచార కమిటీ మాజీ అధ్యక్షుడు రఘుపతిరెడ్డి, పార్టీ మండలాధ్యక్షులు సుశీల్‌కుమార్‌రెడ్డి(సత్యవేడు), గవర్ల కృష్ణయ్య(కేవీబీపురం), అపరంజిరాజు(నాగలాపురం), నాయుడు దయాకర్‌రెడ్డి (వరదయ్యపాళెం), గోపి(బుచ్చినాయుడుకండ్రిగ) సొరకాయలు(నారాయణవనం), హరిచంద్రారెడ్డి(పిచ్చాటూరు), జిల్లా స్టీరింగ్ కమిటీ మెంబరు చిన్నిదొరై, బూత్ కమిటీ మెంబర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు.

జగన్ సీఎం అయ్యేలా పనిచేద్దాం



తిరుపతి ఎంపీ వరప్రసాదరావు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి కుటుంబమూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖరరెడ్డి అమలు చేసిన పథకాల ద్వారా లబ్ధి పొందిందని, ఆ విషయం ప్రజలే చెబుతున్నారని అన్నారు. ప్రస్తుత సీఎం చంద్రబాబు కేంద్రం నిధులతో కరువు పనులు చేసి, గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శించారు. నీరు–చెట్టు పనులను మిషన్ల ద్వారా చేయిస్తూ కమీషన్లు పొందుతున్నారని ఆరోపించారు. అవినీతిలో నంబర్ వన్‌గా రాష్ట్రం నిలుస్తోందన్నారు. జగన్ సీఎం అయితే రాష్ట్రానికి ప్రత్యేక హోదా తీసుకువస్తారని, అందుకోసం ప్రతి కార్యకర్తా కృషి చేయాలని కోరారు.

వేదవ్యాస, గాయత్రి పథకాలకు దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి కల్చరల్: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా ఒకటి నుంచి పీజీ వరకు నగదు ప్రోత్సాహకాలకు ప్రవేశపెట్టిన వేదవ్యాస, గాయత్రి పథకాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ జిల్లా కో–ఆర్డినేటర్ చిత్రపు హనుమంతరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన వారు ఈ నెల 31వ తేదీలోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. బ్రాహ్మణ వృద్ధులు, అనాథ బాలలు, వితంతువులు కశ్యప పథకానికి సెప్టెంబర్ 15లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. విదేశీ విద్య కోసం విద్యార్థులు సెప్టెంబర్ 30లోపు దరఖాస్తులు పంపాల్సి ఉంటుందని వెల్లడించారు. మరిన్ని వివరాలకు 18001083579కు లేదా తిరుపతిలోని సంస్థ కార్యాలయంలో మధ్యాహ్నం 3 నుంచి రాత్రి 7 గంటల వరకు సంప్రదించవచ్చని తెలిపారు.

స్థానిక కోటాకు గోవిందా..

సాక్షి, తిరుపతి: తిరుమలేశుని దర్శన భాగ్యానికి తిరుపతి వాసులను ప్రభుత్వం దూరం చేస్తోంది. స్థానికులకున్న దర్శనం కోటాకు కోతపెట్టింది. ప్రతినెలా మొదటి మంగళవారం వీరికి కేటాయించిన శ్రీవారి దర్శనం కోటాను మూడునెలలకోసారిగా మార్చింది. ఇప్పుడు ఆ అవకాశానికి కూడా ప్రభుత్వం, టీటీడీ మంగళం పాడేందుకు రంగం సిద్ధం చేస్తున్నాయని తెలిసింది. తిరుమలకు ప్రపంచ నలుమూలల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తున్న నేపథ్యంలో స్థానికులకు దర్శనం కష్టంగా మారింది. తమ కోసం ప్రత్యేకంగా కోటా కల్పించాలని వీరంతా డిమాండ్ చేశారు. ఫలితంగా 2013 బ్రహ్మోత్సవాల అనంతరం స్థానికులకు దర్శనం కల్పించాలని టీటీడీ పాలకమండలి తీర్మానించింది. తిరుపతిలో నివాసం ఉండేవారికి (ఆధార్ ఆధారంగా) ప్రతినెలా మొదటి మంగళవారం ప్రత్యేకంగా దర్శనం కల్పించేలా నిర్ణయం తీసుకుంది. తిరుపతిలోని మహతి ఆడిటోరియంతో పాటు తిరుమలలో స్థానికుల కోసం ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశారు. టీటీడీ మొదటి మంగళవారం ఐదు సేవలకు అవసరమైన టికెట్లు ఇచ్చేవారు. మొదట్లో కొద్దిరోజులు 5వేల మంది వరకు స్థానికులు శ్రీవారిని దర్శించుకునేవారు.

టీడీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక 2015 నుంచి స్థానికుల దర్శనం కోటాలో సమూల మార్పులు చేయటం ప్రారంభించారు. ప్రతినెలా మొదటి మంగళవారం భక్తుల సంఖ్యను పరిమితం చేశారు. వేల నుంచి వందలకు కుదించారు. మొదటి మంగళవారంలో 600 టికెట్లు సుప్రభాతం, నిజపాద దర్శనం, తిరుప్పావడ, సహస్రకళసాభిషేకం, అష్టదళపాదపద్మారాదన సేవ కోసం ఇచ్చేవారు. కొన్నాళ్లకు ప్రతి మూడునెలల కొకసారి అంటూ నిబంధన పెట్టారు.

స్థానికుల కోటా ఎత్తివేత?

ప్రభుత్వ పెద్దల ఒత్తిడితో స్థానిక దర్శనం కోటాను ఎత్తేయడానికి టీటీడీ సిద్ధమైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. మహతిలో ఉన్న కౌంటర్‌ను తిరుమలలోని జేఈఓ కార్యాలయానికి మార్చారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్కడైనా స్థానికులకు శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తున్నారా? అంటే అదీ లేదని మండిపడుతున్నారు. గతంలో కరెంట్ బుకింగ్‌తో పాటు ఆన్‌లైన్‌లో కూడా టికెట్లు ఇచ్చేవారని, ప్రస్తుతం అవేమీ లేకుండా చేసినట్లు చెబుతున్నారు. ప్రతి మూడునెలల కొకసారి వచ్చే మొదటి మంగళవారంలో మొక్కుబడిగా 100 లేదా 120 టికెట్లు మాత్రం స్థానికులకు ఇచ్చి మిగిలినవి కొందరు దళారులు అమ్మి సొమ్ముచేసుకుంటున్నట్లు ప్రచారం జరుగుతోంది. టీటీడీ అధికారులు స్థానికుల దర్శన కోటా సేవా టికెట్లను సైతం వీఐపీలకు కేటాయించి తిరుపతి వాసులకు శ్రీవారి దర్శన భాగ్యం లేకుండా చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ విషయమై ప్రభుత్వం, టీటీడీ అధికారులు స్పందించి స్థానిక కోటాను కొనసాగించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. లేకుంటే ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

శ్రీవారి పరమభక్తుడు తిరుమలనంబి

జేఈవో కేఎస్.శ్రీనివాసరాజు



పుస్తకం ఆవిష్కరిస్తున్న జేఈవో శ్రీనివాసరాజు, సీవీఎస్‌వో రవికృష్ణ, తిరుమలనంబి వంశీయులు

సాక్షి, తిరుమల: వేంకటేశ్వర స్వామి వారికి అభిషేక సేవను ప్రవేశపెట్టిన ఘనత తిరుమలనంబికి దక్కిందని తిరుమల జేఈవో శ్రీనివాసరాజు కొనియాడారు. సీవీఎస్‌వో ఆకే రవికృష్ణతో కలిసి ఆయన తిరుమలనంబి ఆలయంలో నిర్వహించిన తిరుమల నంబి 1044వ అవతారోత్సవాల్లో పాల్గొన్నారు. జేఈవో మాట్లాడుతూ శ్రీవారి కైంకర్యాలు చేసేందుకు తిరుమలనంబి 973వ సంవత్సరంలో తిరుమల చేరుకున్నారని తెలిపారు. ఆయన తన తాత అయిన యమునాచార్యుల ఆజ్ఞతో తిరుమలకు వచ్చి పాపవినాశనం తీర్థం నుంచి ప్రతి రోజూ జలాన్ని తీసుకొచ్చి శ్రీవారిని అభిషేకించేవారన్నారు. వృద్ధాప్యంలోనూ అలాగే చేస్తుండడంతో స్వామివారు జాలిపడి అంజనాద్రిలో ఉద్భవింపచేసిన ఆకాశగంగ తీర్థంలో అభిషేకం చేయవలసిందిగా ఆజ్ఞాపించినట్లు పురాణాల ద్వారా తెలుస్తోందన్నారు. తిరుమలనంబి స్వామివారికి పుష్పకైంకర్యం, మంత్ర పుష్ప కైంకర్యం, ఇతర కైంకర్యాలను చేస్తూ తిరుమలలో ఉంటూ అపరభక్తుడిగా నిలిచాడని పేర్కొన్నారు. రామానుజాచార్యులకు రామాయణంలోని 18 రహస్య స్థావరాలను చెప్పి విశిష్టాద్వైత మతానికి పునాది వేశారన్నారు. అనంతరం ''తిరుమల నంబి చరిత్ర''పై రచించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుమలనంబి వంశీకులు తాతాచార్య కృష్ణమూర్తి, సి.రంగనాథన్, ఆళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ప్రత్యేకాధికారి చొక్కలింగం, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ అధ్యాపకులు కన్నన్, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

మంట కలుస్తున్న బాంధవ్యాలు

రోజులు మారుతున్నాయి.. మనుషులు మారుతున్నారు.. వారి ప్రవర్తనలో మార్పు వస్తోంది.. అనుకున్న వస్తువు, లేదా మరేదైనా దక్కకపోతే దానవులుగా మారిపోతున్నారు. మమతలు, అనురాగాలు, ప్రేమాభిమానాలు మరిచిపోయి కట్టుకున్న పెళ్లాన్ని, కడుపున పుట్టిన బిడ్డను సైతం హత్య చేస్తున్నారు. వ్యక్తిలో పెరుగుతున్న స్వార్థ చింతనే దీనికంతటికీ ప్రధాన కారణమని నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుత సమాజంలో ఇది సంక్లిష్ట పరిస్థితిగా మారిపోయింది. ఇక రాబోయే రోజుల్లో మరింత ప్రమాదకర పరిస్థితులకు దారితీసే అవకాశాలు ఉన్నాయని మానసిక నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

- మనిషిలో పెరుగుతున్న స్వార్థం
- చిన్న వివాదాలతోనే గొడవలు
- హత్యలు, అత్యాచారాలకు పాల్పడుతున్న వైనం
- కౌన్సెలింగ్ అవసరమంటున్న నిపుణులు


తిరుపతిలో శనివారం జరిగిన హత్య (ఫైల్)

తిరుపతి క్రైం : కారణాలు ఏవైనా జిల్లాలో హత్యలు పెరిగిపోతున్నాయి. వివాహేతర సంబంధాలు, వ్యాపార లావాదేవీలు, ఆస్తి గొడవలతో మనుషులన్న విచక్షణను కోల్పోయి హత్యలకు పాల్పడుతున్నారు. ప్రవర్తనలో మార్పును గమనించిన వెంటనే మానసిక నిపుణుల వద్దకు తీసుకెళ్లి కౌన్సెలింగ్ ఇప్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. అంతేగాక తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నప్పటి నుంచి నైతిక విలువలు, బంధాలు, బంధుత్వాల గురించి తెలియజేయాల్సి ఉంది. అప్పుడే సమసమాజ నిర్మాణం జరిగి ప్రపంచం నందన వనంగా మారుతుంది.

- రెండు రోజుల క్రితం నలుగురు వ్యక్తులు తమిళనాడు నుంచి వచ్చి గది అద్దెకు తీసుకున్నారు. పూటుగా మద్యం సేవించారు. వారి మధ్య జరిగిందో కాని ముగ్గురు వ్యక్తులు కలిసి ఒకరిని హతమార్చి పరారయ్యారు.
- తనకు తెలియకుండా వ్యవహారం నడుపుతున్నాడనే నెపంతో యువకుడిని కలికిరి మండలంలో అతిక్రూరంగా హింసించి హత్య చేశారు.
- ఐదు రోజుల క్రితం రేణిగుంట ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో బాబు అనే వ్యక్తిని ఇనుప రాడ్డుతో కొట్టి హత్య చేశారు.
- ఈ నెల మొదటి వారంలో ఇద్దరు స్నేహితుల మధ్య డబ్బు వివాదం చోటు చేసుకుంది. దీంతో కలిసి చదువుకున్న స్నేహితుడని కూడా చూడకుండా కిరాతకంగా స్నేహితుడే హత్య చేశాడు.
- మదనపల్లిలో మద్యం తాగేందుకు డబ్బులు ఇవ్వలేదని భార్యను కొడుతుండగా అడ్డు వచ్చిన అత్తను అల్లుడు దారుణంగా హత్య చేశాడు.

అన్ని చోట్ల మార్పులు రావాలి

వ్యక్తుల్లో నేను, నాది అన్న భావన రానురాను బలంగా వేళ్లూనుకుంటోంది. కూర్చుని చర్చించుకుంటే పరిష్కారమయ్యే చిన్న చిన్న సమస్యలపై హత్యలు చేసే స్థాయికి వస్తుండడం వ్యక్తిలో వస్తున్న మార్పులకు అద్దం పడుతోంది. పిల్లలకు చిన్నప్పటి నుంచే మంచీ చెడ్డ చెప్పాల్సిన తల్లిదండ్రులే సహనం కోల్పోతున్నారు. మనిషి అన్న ఆలోచనలు మరచిపోతున్నారు. చిన్న పిల్లలకు మనిషి ప్రాణాలు, విలువలు తెలియజేయాల్సిన వయస్సులో వారే దారితప్పుతున్నారు. క్షణికావేశానికి లోనై ఆలోచించకలిగే శక్తి ఉన్నా అనాలోచిత నిర్ణయాలతో ప్రాణాలు తీస్తున్నారు.

కొరవడిన నిఘా వ్యవస్థ

జిల్లాలో ప్రతిరోజూ ఎక్కడో ఒక హత్యలు జరుగుతూనే ఉన్నాయి. ఎక్కువగా భార్యాభర్తల మధ్య జరిగిన గొడవలతోనే హత్యలకు పాల్పడుతున్నారు. వీటిపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన పోలీసులు ప్రకటనలకే పరిమితమవుతున్నారు. పేరుకు మాత్రమే ఫ్యామిలీ కౌన్సెలింగ్‌లు నిర్వహిస్తున్నామని, భార్యాభర్తల మధ్య అనుమానాలు తొలగిస్తున్నామని చెబుతున్నారు. జరిగినా సంఘటన గురించి ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించడంలో విఫలమవుతున్నారు. ఇప్పటికైనా ప్రకటనలు వదలివేసి జరుగుతున్న హత్యలకు కారణాలు తెలుసుకుని ప్రజల్లో పూర్తిస్థాయి అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

కౌన్సెలింగ్ అవసరం

రక్త సంబంధం ఉన్నవారినే హత్య చేస్తున్న వారి ప్రవర్తనను ఒక కోణంలో విశ్లేషించలేం. అన్ని కోణాల్లోనూ పరిశీలించాలి. పాఠశాల వయస్సు నుంచే యుక్త వయస్సు వచ్చే వరకు పెరిగిన విధానాన్ని తెలుసుకోవాలి. ఏదో చిన్న సమస్యకే హత్యలు చేస్తున్నారంటే బంధాలు, బంధుత్వాల గురించి తెలియదు. చిన్నతనం నుంచి తల్లిదండ్రులకు దూరంగా పెరిగిన వారిలో ఈ తరహా భావాలు ఎక్కువగా ఉంటాయి. క్షణికావేశం పడుతున్న వారికి కౌన్సెలింగ్ అవసరం. అప్పుడే ఉద్వేగాలను నియంత్రించగలం.

– డాక్టర్ ఎన్ఎన్ రాజు, మానసిక నిపుణులు

సెల్ఫీ తీసుకుంటూ అనంత లోకాలకు

- **చెలిమిచేను జలపాతంలో పడి యువకుడి మృతి**


మృతి చెందిన చిట్టిబాబు

రామకుప్పం: చెలిమిచేను జలపాతం వద్ద సెల్ఫీ తీసుకుంటూ యువకుడు లోయలో పడి మృతి చెందిన సంఘటన మంగళవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. కంగుంది పంచాయతీ రాములగుట్టచేను గ్రామానికి చెందిన చిట్టిబాబు(27) ఆటో నడుపుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. మంగళవారం స్నేహితులతో కలిసి సరదాగా వీర్నమల పంచాయతీలోని చెలిమిచేను జలపాతం వద్దకు వెళ్లారు. అక్కడ చిట్టిబాబు జలపాతం పైభాగం నుంచి కిందకు దిగుతూ ఎక్కువగా నీరు ప్రవహిస్తున్న చోటికి వెళ్లాడు. స్నేహితులతో కలిసి సెల్ఫీ తీసుకునేందుకు ప్రయత్నించాడు. ఈ క్రమంలో కాలుజారి లోయలో పడిపోయాడు. స్నేహితులు గొర్రెల కాపరుల సహాయంతో లోయలోకి దిగి తీవ్రంగా గాయపడిన చిట్టిబాబును అతికష్టం మీద పైకి తీసుకొచ్చారు. ఆస్పత్రికి తరలిస్తుండగా మృతిచెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ఆస్పత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు బిడ్డలు ఉన్నారు.

అప్పుల్లో కూరుకుపోయిన స్పిన్నింగ్ మిల్లు

- రూ.35 కోట్ల బకాయి పడ్డ యాజమాన్యం
- మిల్లుకు వేలం నోటీసులు అంటించిన ఐడీబీ
- బకాయిలపై ఆందోళన చెందుతున్న కార్మికులు



ఐడీబీ అధికారులు గోడలకు అంటించిన వేలం నోటీసులు

మదనపల్లె టౌన్: మదనపల్లె స్పిన్నింగ్ మిల్లు ఒకప్పుడు మదనపల్లె డివిజన్‌కే తలమానికంగా నిలిచింది. ఈ మిల్లు ఏర్పాటయి 40 ఏళ్లు కావస్తోంది. 30 ఏళ్లపాటు సజావుగా సాగిన ఈ మిల్లులో సుమారు 2 వేలకు పైగా కార్మికులు ఉపాధి పొందారు. యాజమాన్యంలో తలెత్తిన విభేదాలతో మిల్లును పదేళ్ల క్రితం లాకౌట్‌ను ప్రకటించారు. ఏడాది క్రితం బెంగళూరుకు చెందిన గోపాల్, లక్ష్మీకాంత్ బండారీ తిరిగి మిల్లును ప్రారంభించారు. ఐదు నెలలు కూడా తిరగకనే నష్టాలు వస్తున్నాయంటూ లాకౌట్ ప్రకటించారు. వీరు బెంగళూరు ఐడీబీ బ్యాంకుకు యాజమాన్యం రూ.23 కోట్లు బకాయి ఉన్నారు. వాటిని చెల్లించాలని, లేకుంటే మిల్లును వేలం వేస్తామని బ్యాంకు అధికారులు మంగళవారం మిల్లు గోడలు, గేట్లకు, కార్యాలయానికి నోటీసులు అంటించారు. ఈ విషయం తెలుసుకున్న కార్మిక నాయకులు, కార్మికులు మిల్లు వద్దకు చేరుకుని ఆందోళన వ్యక్తం చేశారు. తాము చేసిన పనికి యాజమాన్యం జీతాల రూపంలో రూ.5 కోట్లు చెల్లించాల్సి ఉందన్నారు. ట్రాన్స్‌కో అధికారులకు మరో రూ.5 కోట్లు బకాయి ఉందని కార్మిక యూనియన్ నాయకులు తెలిపారు. సకాలంలో బకాయిలు చెల్లించకపోవడంతో మిల్లుకు విద్యుత్ సరఫరాను నిలిపివేశారన్నారు. దీంతో 2 వేల మంది కార్మికులు వీధిన పడాల్సి వచ్చిందన్నారు. తమకు రావాల్సిన బకాయిలు ఎవరు చెల్లిస్తారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. త్వరలో జరగబోయే ఐడీబీ బ్యాంకు వేలం పాటలను తాము అడ్డుకుంటామన్నారు. ప్రభుత్వం స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడి మృతి


మృతి చెంది కిశోర్‌కుమార్

గుడుపల్లె : గుర్తు తెలియని వాహనం ఢీకొని యువకుడు దుర్మరణం చెందిన సంఘటన సోమవారం రాత్రి మండలంలోని శెట్టిపల్లె సమీపంలో చోటుచేసుకుంది. గుడుపల్లె ఎస్ఐ భాస్కర్ కథనం మేరకు.. నెల్లూరు జిల్లా నాయుడుపేట సమీపంలోని చిలకలూరు గ్రామానికి చెందిన కిశోర్ కుమార్(34) పీఈఎస్ మెడికల్ కళాశాలలో ట్యూటర్‌గా పనిచేస్తున్నాడు. సమీపంలోని బెగ్గిలిపల్లెలో కాపురం ఉంటున్నాడు. సోమవారం రాత్రి స్వంత పనుల మీద కుప్పం పట్టణానికి వెళ్లి తిరిగి వస్తుండగా చిన్న శెట్టిపల్లె గ్రామ సమీపంలో ఎదురుగా వస్తున్న గుర్తు తెలియనవాహనం ఢీకొంది. తీవ్రంగా గాయపడిన కిశోర్‌కుమార్‌ను స్థానికులు ఆస్పత్రికి తరలించారు. అయన అక్కడ మృతి చెందాడు. ఎస్ఐ భాస్కర్ కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్తుమార్టం పూర్తయిన తర్వాత బంధువులకు అప్పగించారు.

ప్రాణం తీసిన వడ్డీ వ్యాపారం


పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు జయకుమార్


రాజలక్ష్మి మృతదేహాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ, సీఐ

- నగల కోసం మహిళ హత్య
- పోలీసుల అదుపులో నిందితుడు

చిత్తూరు అర్బన్ : అధిక వడ్డీలు ఓ మహిళ ప్రాణాలు తీశాయి. చిత్తూరు నగరంలోని తోటపాళ్యంలో వివాహిత మంగళవారం హత్యకు గురైంది. నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు.. చిత్తూరుకు చెందిన రాజలక్ష్మి (44) నికంగా వడ్డీ వ్యాపారం చేస్తోంది. ఈ క్రమంలో నగరంలోని శంకరయ్య గుంటకు చెందిన జయకుమార్ అనే వ్యక్తితో రాజలక్ష్మికి పరిచయమైంది. వ్యాపార నిమిత్తం జయకుమార్ ఐదేళ్ల క్రితం రూ.2 లక్షలను రాజలక్ష్మి వద్ద అప్పుగా తీసుకున్నాడు. ఇందుకు గాను తన ఇల్లు, బంగారు ఆభరణాలను తాకట్టు పెట్టాడు. అప్పు సక్రమంగా చెల్లించకపోవడంతో రాజ్యలక్ష్మి చట్ట ప్రకారం జయకుమార్ ఇంటిని, ఆభరణాలను స్వాధీనం చేసుకుంది. సోమవారం రాత్రి రాజలక్ష్మి ఇంటికి వెళ్లిన జయకుమార్ 'అధిక వడ్డీకి ఇంటిని స్వాధీనం చేసుకున్నావ్.. కనీసం నా భార్య నగలైనా ఇచ్చేయ్' అని ప్రాధేయపడ్డాడు. ఆమె ఇవ్వలేదు. భార్యతో కలిసి ఓ వివాహానికి వెళ్లాలని, బంగారు నగలు ఓ సారి ఇస్తే మళ్లీ ఇచ్చేస్తానని చెప్పినా ఆమె అంగీకరించలేదు. మంగళవారం ఉదయం అతను మళ్లీ ఆమె వద్దకు వెళ్లి రాజలక్ష్మితో వాదనకు దిగాడు. ఈ క్రమంలో తన వెంట తెచ్చుకున్న లారీ బోల్టులు తీసే రాడ్‌తో రాజలక్ష్మి తలపై కొట్టి చంపేశాడు. అనంతరం పారిపోవడానికి ప్రయత్నించిన జయకుమార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఘటనా స్థలాన్ని పరిశీలించిన చిత్తూరు డీఎస్పీ సుబ్బారావు, టూటౌన్ సీఐ వెంకటప్ప వేలిముద్రల సేకరణ విభాగపు సిబ్బంది పలు ఆధారాలను సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


రాజలక్ష్మి

భవిష్యం

మేషం: ముఖ్యమైన కార్యక్రమాలు ముందుకు సాగవు. ధనవ్యయం. ముఖ్య నిర్ణయాలలో మార్పులు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు నిరుత్సాహవంతంగా ఉంటాయి.

వృషభం: పరిస్థితులు అనుకూలిస్తాయి. సంఘంలో గౌరవం. ఆధ్యాత్మిక చింతన. వ్యవహారాలలో విజయం. వ్యాపారాలు ఊపందుకుంటాయి. ఉద్యోగులకు ఉన్నతహోదాలు.



మిథునం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. పాత సంఘటనలు గుర్తుకు తెచ్చుకుంటారు. విద్యావకాశాలు. వృత్తి, వ్యాపారాలలో కొత్త ఆశలు.

కర్కాటకం: ఎంత శ్రమ పడ్డా ఫలితం కనిపించదు. భూవివాదాలు. ఆలోచనలు నిలకడగా ఉండవు. ఆధ్యాత్మిక చింతన. అనారోగ్య సూచనలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళ పరిస్థితి.

సింహం: పనుల్లో జాప్యం. ఆర్థిక ఇబ్బందులు. దూరప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువర్గంతో అకారణ వైరం. వ్యాపార, ఉద్యోగాలలో చిక్కులు.

కన్య: అనుకున్న పనులు విజయవంతంగా సాగుతాయి. ఆర్థిక ప్రగతి. వస్తులాభాలు. చిన్ననాటి స్నేహితుల కలయిక. విందువినోదాలు. వృత్తి, వ్యాపారాలు సాఫీగా సాగుతాయి.

తుల: కొత్త రుణాలు చేస్తారు. ఆలోచనలు నిలకడగా ఉండవు. బంధుమిత్రులతో విభేదాలు. ఆరోగ్యభంగం. వ్యాపారాలు నిరాశ కలిగిస్తాయి. ఉద్యోగులకు అదనపు పనిభారం.

వృశ్చికం: కుటుంబంలో శుభకార్యాలు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. సన్నిహితులతో ఉత్సాహంగా గడుపుతారు. కొన్ని వివాదాల నుంచి బయటపడతారు. వృత్తి, వ్యాపారాలలో అనుకూలత.

ధనుస్సు: ఆదాయం అంతగా కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. అనారోగ్యం. వ్యాపార విస్తరణ యత్నాలు మందగిస్తాయి. ఉద్యోగులకు శ్రమాధిక్యం.

మకరం: నూతన కార్యక్రమాలకు శ్రీకారం. శుభవార్తలు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. ఆహ్వానాలు అందుతాయి. ముఖ్య నిర్ణయాలు. వృత్తి, వ్యాపారాలలో పురోగతి.

కుంభం: చిన్ననాటి సంఘటనలు గుర్తుకు వస్తాయి. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. వ్యాపారాలు, ఉద్యోగాలు సంతృప్తినిస్తాయి.

మీనం: రుణాలు చేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. ఆరోగ్య, కుటుంబసమస్యలు. వ్యయప్రయాసలు. మిత్రుల నుంచి ఒత్తిడులు. వృత్తి, వ్యాపారాలు సాదాసీదాగా ఉంటాయి.

– సింహంభట్ల సుబ్బారావు

రేపు బ్యాడ్మింటన్ జిల్లా జట్ల ఎంపిక పోటీలు

చంద్రగిరి: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని జిల్లా స్కూల్ గేమ్స్ సెక్రటరీ తిరుపతి కేశవయ్య అన్నారు. చంద్రగిరిలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అండర్ –17 బాల బాలికల బాల్ బ్యాడ్మింటన్ జిల్లా జట్టు ఎంపికను గురువారం కురబలకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారు నెల్లూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీల్లో పాల్గొనదలచిన క్రీడాకారులు 01.01.2001 తరువాత జన్మించి ఉండాలన్నారు. పాఠశాల నుంచి జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా తీసుకురావాలని ఆయన తెలిపారు. ఇతర వివరాలకు 9441093646, 9581621522 నంబర్లను సంప్రదించాలన్నారు.

రేపు అండర్– 19 స్కూల్‌గేమ్స్ సెలక్షన్స్

ములకల చెరువు: అండర్ 19 బాల, బాలికల విభాగం బాల్ బ్యాడ్మింటన్ స్కూల్ గేమ్స్ సెలక్షన్స్ 31న జరుగుతాయని జిల్లా స్కూల్ గేమ్ సెక్రటరీ తిరుపతి కేశవయ్య మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాస్థాయిలో జరిగే ఈ పోటీలకు బురకాయలకోట జెడ్పీ హైస్కూల్ మైదానం ఆతిథ్యమిస్తుందని ప్రధానోపాధ్యాయులు రెడ్డెప్ప రెడ్డి, పీడీ విజయ్‌కుమార్ పేర్కొన్నారు.

నేటి నుంచి పాలిటెక్ ఫెస్టివల్

తిరుపతి ఎడ్యుకేషన్: తిరుపతి కపిలతీర్థం రోడ్డులోని ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 30, 31వ తేదీల్లో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కళాశాలలు కలిసి పాలిటెక్ ఫెస్టివల్‌ను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమ చైర్మన్, సాంకేతిక విద్యాశాఖ ఆర్జేడీ బి.సూరీడు, జిల్లా కన్వీనర్, ఎస్వీ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కె.వెంకట్రామిరెడ్డి ఈమేరకు ఒక సంయుక్త ప్రకటన మంగళవారం విడుదల చేశారు. ఈ ఫెస్టివల్‌లో వివిధ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు తయారు చేసిన 140 ప్రాజెక్టులను ప్రదర్శించనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో నైపుణ్యం, ప్రతిభ, సృజనాత్మకత వెలికి తీయడానికి ఈ ఫెస్టివల్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

1 నుంచి పీజీ ఈసెట్ కౌన్సెలింగ్

యూనివర్సిటీ క్యాంపస్: ఎస్వీయూలోని హెల్ప్‌లైన్ సెంటర్‌లో సెప్టెంబర్ ఒకటి నుంచి ఎంటెక్, ఎంఫార్మసీ, ఫార్మాడీ కోర్సుల్లో ప్రవేశానికి పీజీ ఈసెట్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్టు సెంటర్ కో–ఆర్డినేటర్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. సెప్టెంబర్ 7వతేదీ వరకు ఈ ప్రక్రియ కొనసాగుతుందన్నారు. ఇందులో భాగంగా 1వ తేదీన ఎన్‌సీసీ, స్పోర్ట్స్, సీఏపీ, పీహెచ్ అభ్యర్థులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. 2వతేదీ నుంచి నిర్వహించే కౌన్సెలింగ్‌లో సివిల్, కంప్యూటర్ సైన్స్, ఈఈఈ, మెకానికల్, ఈసీఈ, ఫార్మసీ కోర్సులకు కౌన్సెలింగ్ నిర్వహిస్తామన్నారు. 2వతేదీ ఒకటి నుంచి 600 ర్యాంకు వరకు, 3న 601 నుంచి 1350 వరకు, 4న 1351 నుంచి 2100 వరకు, 5న 2101 నుంచి 2850 వరకు, 6న 2,851 నుంచి 3850 వరకు, 7న 3,851 నుంచి చివరి ర్యాంకు వరకు కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. కౌన్సెలింగ్‌కు హాజరయ్యేవారు గేట్, పీజీ ఈసెట్ ర్యాంకుకార్డులతో పాటు అన్ని ఒరిజనల్ సర్టిఫికెట్లను తీసుకురావాలని సూచించారు.

ఓపెన్ స్కూల్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

ఏర్పేడు: ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కో–ఆర్డినేటర్ రామచంద్రనాయుడు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 31 చివరి తేదీ సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు చెప్పారు. మరిన్ని వివరాలకు 98490568479 నంబరును సంప్రదించాలన్నారు.

నేడు తిరుమలకు గవర్నర్

చిత్తూరు, సాక్షి: ఉమ్మడి తెలుగు రాష్ట్రాల గవర్నర్ ఈఎస్ఎల్.నరసింహన్ 30, 31 తేదీల్లో జిల్లాలో పర్యటిస్తారని కలెక్టర్ ప్రద్యుమ్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన బుధవారం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి సాయంత్రం 4 గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి 4.50 గంటలు తిరుచానూరుకి వెళ్లి శ్రీపద్మావతి అమ్మవారిని దర్శించుకుంటారు. 5.15 గంటలకు బయలుదేరి తిరుమలకు చేరుకుని పద్మావతి అతిథిగృహం చేరుకుని తర్వాత స్వామివారి సేవలో పాల్గొంటారు. రాత్రికి తిరుమలలోనే బస చేస్తారు. గురువారం ఉదయం 9.15 గంటలకు తిరుమల నుంచి బయలుదేరి 10.30గంటలకు రేణిగుంట విమానాశ్రయానికి చేరుకుని 11.15 గంటలకు ప్రత్యేక విమానంలో హైదరాబాద్‌కు వెళ్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

నేడు జిల్లాకు ఉపసభాపతి బుద్ధప్రసాద్

చిత్తూరు: రాష్ట్ర శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ 30, 31తేదీల్లో జిల్లాలో పర్యటిస్తారని కలెక్టర్ ప్రద్యుమ్న మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన బుధవారం ఉదయం 5.20 గంటలకు ఆయన తిరుపతి చేరుకుంటారు. అక్కడి నుంచి తిరుమలకు వెళ్లి రాత్రికి అక్కడే బస చేస్తారు. గురువారం ఉదయం శ్రీవారిని దర్శించుకుని ఉదయం 10 గంటలకు తిరుపతి పద్మావతి అతిథి గృహానికి చేరుకుని స్థానికంగా పలు కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనంతరం రాత్రి 8.30 గంటలకు తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో బయలుదేరి విజయవాడకు వెళ్తారని కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.



విమాన ప్రయాణ వేళలు (మంగళవారం)

హైదరాబాద్– తిరుపతి	స్పైస్‌జెట్	ఉ॥ 8.10గంటలకు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉ॥ 8.30గంటలకు
హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	ఉ॥ 9.00గంటలు
తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	ఉ॥ 9.25గంటలు
హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	ఉ॥ 10.45గంటలు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	ఉ॥ 11.10గంటలు
విశాఖపట్నం–తిరుపతి	ఎయిర్ ఇండియా	ఉ॥ 11.00గంటలు
తిరుపతి–విశాఖపట్నం	ఎయిర్ ఇండియా	ఉ॥ 11.20గంటలు
హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	మ॥ 12.,20గంటలు
తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	మ॥ 12.45గంటలు
హైదరాబాద్–తిరుపతి	ఎయిర్ ఇండియా	మ॥ 13.45గంటలు
తిరుపతి–హైదరాబాద్	ఎయిర్ ఇండియా	మ॥ 14.20గంటలు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	మ॥ 13.55గంటలు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	మ॥ 14.15గంటలు
హైదరాబాద్–తిరుపతి	ఎయిర్‌కోస్తా	మ॥ 15.35గంటలు
తిరుపతి–హైదరాబాద్	ఎయిర్‌కోస్తా	సా॥ 16.00గంటలు
హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	సా॥ 18.55గంటలు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి॥ 19.15గంటలు
హైదరాబాద్–తిరుపతి	ట్రూజెట్	రాత్రి॥ 20.20గంటలు
తిరుపతి–హైదరాబాద్	ట్రూజెట్	రాత్రి॥ 20.45గంటలు
హైదరాబాద్–తిరుపతి	స్పైస్‌జెట్	రాత్రి॥ 20.05 గంటలు
తిరుపతి–హైదరాబాద్	స్పైస్‌జెట్	రాత్రి॥ 20.25గంటలు

తిరుపతి బులియన్

బంగారం

24 క్యారెట్లు 10 గ్రాములు	₹ 30,790
22 క్యారెట్లు ఒక గ్రాము	₹ 2,849

వెండి

హోల్‌సేల్ ధర (కిలో)	₹ 41,050
రిటైల్ వెండి ఒక గ్రాము	₹ 43.30

తిరుమల సమాచారం



తిరుమలలో మంగళవారం భక్తుల రద్దీ తగ్గింది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 8 కంపార్టుమెంట్లు నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం :

గదుల వివరాలు:
ఉచిత గదులు –3 ఖాళీ ఉన్నాయి
రూ.50 గదులు –7 ఖాళీ ఉన్నాయి
రూ.100 గదులు–25 ఖాళీ ఉన్నాయి
రూ.500 గదులు–10 ఖాళీ ఉన్నాయి

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ –250 ఖాళీ ఉన్నాయి
వసంతోత్సవం–200ఖాళీ ఉన్నాయి
ఆర్జిత బ్రహ్మోత్సవం–230 ఖాళీ ఉన్నాయి

బుధవారం ప్రత్యేక సేవ: సహస్రకలశాభిషేకం

చికెన్ (సుగుణ)

కిలో, రూ.లలో

ఫాంగేట్	రిటైల్	డ్రస్డ్	స్కిన్‌లెస్
86	96	136	151

మటన్, గుడ్ల ధరలు

మటన్ (1కిలో) తిరుపతిలో	₹ 460.00
కోడిగుడ్లు(100) చిత్తూరులో	₹ 375.00
చెన్నై కోడిగుడ్లు (100) హోల్‌సేల్	₹ 382.00

వాతావరణం

రానున్న 24 గంటల్లో గుజరాత్, కొంకణ్, ముంబైలల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయి. ఉత్తరాఖండ్, కేరళ, కర్ణాటక, ఒడిశా, తూర్పు రాజస్తాన్, ఈశాన్య రాష్ట్రాల్లో ఓ మోస్తరు వర్షపాతం నమోదవుతుంది. దక్షిణ తమిళనాడు, జమ్మూ కశ్మీర్ వాయవ్య ప్రాంతం మినహా దేశంలోని మిగిలిన ప్రాంతాల్లో అక్కడక్కడ చెదురుమదురు వర్షాలు కురుస్తాయి.

చిత్తూరు వాతావరణం

గరిష్టం కనిష్టం
33.5°/25.4°

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	35.4	27.0
కోల్‌కతా	32.8	25.6
బెంగళూరు	26.6	20.6
ముంబై	28.2	24.1
చెన్నై	33.8	25.7

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/ కనిష్ట
కర్నూలు	33.7/24.3	రాజమండ్రి	30.9/25.5
ఒంగోలు	33.7/24.3	తాడేపల్లిగూడెం	30.9/25.5
అనంతపురం	33.6/24.7	వరంగల్	30.7/24.5
చిత్తూరు	33.5/25.4	కరీంనగర్	30.6/24.8
తిరుపతి	33.5/25.4	శ్రీకాకుళం	30.5/25.0
నెల్లూరు	33.4/25.0	విజయనగరం	30.5/25.0
కడప	33.2/25.0	ఆదిలాబాద్	30.1/22.1
విజయవాడ	33.0/24.5	విశాఖపట్నం	29.7/24.4
గుంటూరు	32.2/24.6	హైదరాబాద్	29.0/22.1
నల్లగొండ	31.6/23.6	రంగారెడ్డి	29.0/22.1
ఖమ్మం	31.6/21.0	నిజామాబాద్	28.9/23.9
కాకినాడ	31.1/25.0	మెదక్	28.8/21.2
ఏలూరు	30.9/25.5	మహబూబ్‌నగర్	28.7/22.1

బుల్లితెర


www.sakshi.com

సాక్షి SAKSHI TV


ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.08.30 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 స్క్రీన్‌ప్లే
మ.02.30 న్యూస్ ఫీచర్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 పొలిటికల్ కారిడార్
రా.08.00 ఫోర్త్ ఎస్టేట్
రా.09.00 న్యూస్ 360
రా.09.30 మ్యాగజీన్ స్టోరీ
రా.10.30 స్క్రీన్‌ప్లే
రా.11.30 న్యూస్ ఫీచర్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 కథ
మ.12.00 నాయకుడు
మ.03.00 అమ్మాయి బాగుంది
సా.06.00 నీ స్నేహం
రా.09.00 ఆటాడిస్తా




మూవీస్ నౌ
ఉ.06.15 ఇన్‌టు ద స్టార్మ్
ఉ.08.00 మిస్టర్ నైస్ గై
ఉ.09.50 స్పిసిస్
మ.01.40 డై అనదర్ డే
రా.09.00 వాల్-ఈ




హెచ్‌బీవో
ఉ.07.43 ఎక్స్ ఎక్స్ ఎక్స్
ఉ.11.28 షావోలిన్ సాసర్
మ.03.10 సూసైడ్ స్క్వాడ్
సా.05.15 ద హ్యాంగోవర్-3
రా.09.00 మంకీ ట్రబుల్



సోనీ పిక్స్
ఉ.06.00 స్పైడర్ మ్యాన్
ఉ.08.24 మెన్ ఇన్ బ్లాక్ 3
ఉ.10.35 ద మమ్మీ రిటర్న్స్
సా.05.56 వార్‌క్రాఫ్ట్
రా.11.00 వోల్ఫ్ టోటెమ్



మా మూవీస్
ఉ.07.00 నా బంగారు తల్లి
ఉ.09.00 ఒకటో నంబర్ కుర్రోడు
మ.12.00 రాజేశ్వరి కల్యాణం
మ.03.00 రౌద్రం
సా.05.00 విల్లా



జీ యాక్షన్
ఉ.07.07 స్టైల్
ఉ.11.08 ఇన్సాఫ్
మ.02.04 శివమ్
రా.08.00 ప్లాట్‌ఫామ్
రా.11.05 ఇన్సానియత్



తెలిసిందల్లా.. తెగగొట్టడమేనా?

గతేడాది వర్షపు నీటితో కళకళ్లాడుతున్న చిత్తూరు కట్టమంచి చెరువు కట్టను కార్పొరేషన్ అధికారులు ఇలా దగ్గరుండి తెంపేశారు. ఫలితంగా ఇప్పుడు చెరువు సమీపంలోని కట్టమంచి, కుమార్‌నగర్ కాలనీ, వెంగళరావుకాలనీ, రీడ్స్ పేట, సీఎంటీ రోడ్డు, లాయర్స్ కాలనీ, రెడ్డి అండ్ రెడ్డి కాలనీల్లో నీటి బోర్లు ఎండిపోయాయి.

నాలుగు రోజుల క్రితం నగరంలోని దుర్గానగర్ కాలనీ చెరువు కార్పొరేషన్ అధికారులు తెగ్గొట్టారు. అదికూడా తూములు ఉన్న చోట నీటిని బయటకు వదలకుండా.. బలంగా ఉన్న కట్టను అశాస్త్రీయంగా తెగ్గొట్టడంపై కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



కట్టమంచి చెరువు కట్టను తెంచేసిన అధికారులు (ఫైల్)



దుర్గానగర్ కాలనీ చెరువు కట్టకు గండికొట్టిన అధికారులు

- నిన్న కట్టమంచి.. నేడు దుర్గానగర్ చెరువు
- కార్పొరేషన్ అధికారుల ఇష్టారాజ్యం
- కృత్రిమ నీటి కొరత సృష్టిస్తున్న వైనం

చిత్తూరు అర్బన్:

చిత్తూరు నగరంలో నీటి కష్టాల కోసం ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. 2 లక్షల జనాభా ఉన్న నగరవాసులకు అద్దె నీటి ట్యాంకర్ల ద్వారా రెండు రోజులకు ఓ మారు కార్పొరేషన్ నీటిని సరఫరా చేస్తోంది. ఇందు కోసం నెలకు దాదాపు రూ.45 లక్షల ప్రజాధనాన్ని వెచ్చిస్తోంది. అయితే రెండేళ్ల క్రితం కురిసిన వర్షాలకు నగరంలోని కట్టమంచి, గిరింపేట, దుర్గానగర్ చెరువులు నిండాయి. కట్టమంచి చెరువులో మురుగు నీళ్లు వచ్చి చేరిందనే సాకుతో అధికారపార్టీ నేతలు కట్టను తెంపేయమని చెప్పడం, కార్పొరేషన్ అధికారులు తూచా తప్పకుండా ఆదేశాలను పాటించి చెరువును ఖాళీ చేయడం జరిగిపోయాయి. భవిష్యత్తులో వర్షాలు పడితే ఎన్టీఆర్ జలాశయం నుంచి నీటిని చెరువుకు పంపింగ్ చేస్తామని.. అలా సాధ్యం కాకపోతే తెలుగు గంగ నుంచి నీటిని ఎన్టీఆర్ జలాశయానికి అటు నుంచి కట్టమంచి చెరువుకు పంపింగ్ చేస్తామని చెప్పిన నేతల మాటలు నీటిపై మాటలుగా మిగిలిపోయాయి.

ప్రస్తుతం దుర్గానగర్ కాలనీలో ఉన్న చెరువును కార్పొరేషన్ కార్యాలయ అధికారులు దగ్గరుండి మరీ తెంపేశారు. ఇదేమిటని అడిగితే అదే సమాధానం.. చెరువులో మురికినీళ్లు ఉన్నాయని అందుకే ఇలా చేశామని చెబుతున్నారు. వాస్తవానికి దుర్గానగర్ కాలనీ చెరువులో గతేడాది రూ.10 లక్షల వరకు కార్పొరేషన్ నిధులు వెచ్చించి చెరువులో పూడికలు తీయడం, పైపులైన్లు ఏర్పాటు చేసే పనులు చేశారు. అలాంటిది ఉన్నపలంగా పైపులైన్లను ధ్వసం చేసి చెరువు కట్టను అశాస్త్రీయంగా తెంపేశారు. ఇక వర్షాలు సమృద్ధిగా పడితే తప్ప చెరువులోకి వచ్చే పరిస్థితి కనిపించడంలేదు. పైగా తెంపేసిన చెరువు కట్టను పునః నిర్మించాలంటే రూ.లక్షల్లో నిధులు వెచ్చించాల్సిన పరిస్థితి. ఇవేమీ ఆలోచించని అధికారులు ఏకపక్షంగా వ్యవహరించడంతో కాలనీ వాసులకు భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవనున్నాయి.

ఇదేం పద్ధతి..

చెరువులో సగం మురుగునీళ్లు ఉంటే సగం వర్షపు నీళ్లున్నాయి. నీటిని ఇప్పటికిప్పుడు బయటకు వదలాల్సిన పనిలేదు. కనీసం కార్పొరేటర్‌కు ఓ మాట కూడా చెప్పకుండా అధికారులు దౌర్జన్యంగా ఇలా చేశారు. నీళ్లు బయటకు వదలాలంటే పక్కన తూము తెరిస్తే సరిపోతుంది. ఇలా ఓ పద్ధతి లేకుండా అడ్డంగా కట్టను తెంపేశారు.

– వెంకటరమణ, కార్పొరేటర్, దుర్గానగర్



ఇకపై నీరు నిల్వ ఉండదు..

కాలనీలో నీటి బోరు నుంచి పైపులు, మోటారు తీసుకోని పోయి రెండే నెలలౌతా ఉండాది. ఇంకా దాన్ని బిగించ లేదు. ఇప్పుడు కట్ట తెంచేసినారు. వర్షం పడితే నీళ్లు ఎట్లా చెరువులో ఉంటాయి. అది కూడా తెలియకుండా కట్ట తెంచేస్తే ఎలా..?

– నాగయ్య, స్థానికుడు

శిక్షణ పోలీసులకు తర్ఫీదు



కానిస్టేబుళ్లకు మెలుకువలు తెలియజేస్తున్న అధికారులు

చిత్తూరు అర్బన్: నగరంలో జిల్లా పోలీసు శిక్షణ కేంద్రంలో కానిస్టేబుళ్లగా శిక్షణ పొందుతున్న మహిళలకు అగ్నిమాపక శాఖ సిబ్బంది మంగళవారం పలు అంశాలపై తర్ఫీదునిచ్చారు. అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధితులను కాపాడే విధానాలపై మెళకువలు తెలియజేశారు. అగ్నిమాపక శాఖ అధికారి ఆదినారాయణ పాల్గొన్నారు.

రైతులకు ఉలవల పంపిణీ

చిత్తూరు రూరల్: రాయితీ ఉలవల కోసం నగరం, మండలంలోని రైతులు మండల వ్యవసాయ కార్యాలయానికి మంగళవారం పోటెత్తారు. ఆధార్, వేలిముద్ర సేకరణ ఆధారంగా ఉలవలు పంపిణీ చేయడంతో రైతులు ఇబ్బందికి గురయ్యారు. క్యూలో గంటల కొద్ది నిరీక్షించాల్సి వస్తోంది. బీడు భూముల ఉద్దేశించి ప్రభుత్వం ప్రత్యమ్నాయ పంటల కింద ఉలువలు 53 క్వింటాళ్ల ఉలవలు సరఫరా చేసినట్లు మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. వీటిని ప్రతి రైతుకూ 4 కిలోల చొప్పున పంపిణీ చేస్తామని పేర్కొన్నారు.

ధ్యాన్‌చంద్ స్ఫూర్తితో రాణించాలి

గుడిపాల: యువత హాకీ దిగ్గజం ధ్యాన్‌చంద్‌ను ఆదర్శంగా తీసుకుని క్రీడల్లో రాణించాలని బొమ్మసముద్రం ప్రధానోపాధ్యాయులు హస్సన్ బాషా అన్నారు. మంగళవారం పాఠశాలలో క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. పీఈటీ గిరిజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సేవా సంస్థ ఆధ్వర్యంలో ..

చిత్తూరు రూరల్: ప్రజాహిత సేవాసంస్థ ఆధ్వర్యంలో కాణిపాక వరసిద్ధి వినాయకస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రజాహిత సంస్థ అధ్యక్షుడు రాజరత్నం రెడ్డి తెలిపారు. వచ్చే నెల 1న ఈ కార్యక్రమం ఉంటుదన్నారు. 9908274927 నంబరును సంప్రదించాలని తెలిపారు.

తెలుగు వెలుగు

నగరంలోని పలు పాఠశాలల్లో, కళాశాలల్లో తెలుగుభాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులకు తెలుగు ప్రాముఖ్యతను వివరించారు. విద్యార్థులు భవిష్యత్‌లో ఎంత ఎత్తుకు ఎదిగినా మాతృభాషను మరవకూడదని సూచించారు. అనంతరం పలువురు విద్యార్థులు వివిధ కవుల వేషధారణలో హాజరయ్యారు.

– చిత్తూరు ఎడ్యుకేషన్



కవుల వేషధారణలో హాజరైన కేశవరెడ్డి పాఠశాల విద్యార్థులు



బృందావన్ పాఠశాలలో..

రెడ్‌క్రాస్‌పై విస్తృత ప్రచారం

- సభ్యత్వ నమోదును 10 వేలకు పెంచాలి
- కలెక్టర్ ప్రద్యుమ్న పిలుపు

చిత్తూరు, సాక్షి: జిల్లా రెడ్‌క్రాస్ సంస్థల్లో మెంబర్‌షిప్ చాలా తక్కువగా ఉందని, రెడ్‌క్రాస్ విధానాలపై విస్తృతం ప్రచారం నిర్వహించి 10 వేల మంది చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ప్రద్యుమ్న అన్నారు. మంగళవారం కలెక్టర్ చాంబర్‌లో రెడ్‌క్రాస్ సంస్థ ప్రతినిధులతో సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్‌క్రాస్ సంస్థ ద్వారా చేపట్టే వివిధ రకాల కార్యక్రమాల వివరాలను ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. ప్రజల్లో రెడ్‌క్రాస్ సొసైటీపై అవగాహన కల్పించాలన్నారు. సెప్టెంబర్ 10న తహసీల్దార్లు, ఎంపీడీఓలు, వివిధ శాఖల అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహిస్తామన్నారు. ఆ రోజు నుంచి స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించి ప్రజలకు అవగాహన కార్యక్రమాలు జరిగే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. జూనియర్ రెడ్‌క్రాస్ సంస్థలకు సంబంధించి విద్యాశాఖాధికారులతో సమన్వయం చేసుకుని వివిధ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. జిల్లాలోన్ని అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని మెంబర్‌షిప్‌లను పెంచేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. నగరంలో 4వేల చదరపు అడుగులతో రెడ్‌క్రాస్ భవనాన్ని నిర్మించేందుకు ఆర్కెటిక్ ద్వారా ప్రణాళికలు సిద్ధం చేయించాలన్నారు. సమావేశంలో జేసీ –2 చంద్రమౌళి, రెడ్‌క్రాస్ సంస్థ చైర్మన్ సుందరనాయుడు, కార్యదర్శి గల్లారం గనాథం, సభ్యులు బాలకృష్ణారెడ్డి, రమేష్, మనోహర్, ఏట గోపీ తదితరులు పాల్గొన్నారు.



రెడ్‌క్రాస్ ప్రతినిధులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

ప్రభాకరశాస్త్రి స్ఫూర్తి ప్రదాత



విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేస్తున్న అధికారులు

తిరుపతి అర్బన్: వేటూరి ప్రభాకరశాస్త్రి స్ఫూర్తి ప్రదాత అని తిరుపతి జేఈఓ పోల భాస్కర్ కొనియాడారు. శాస్త్రి 67వ వర్ధంతి వేడుకలను మంగళవారం ఎస్వీ ఓరియంటల్ కాలేజీ తెలుగు అధ్యయన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ముందుగా శ్వేత భవనం వద్ద ఉన్న వేటూరి ప్రభాకరశాస్త్రి విగ్రహానికి టీటీడీ అధికారులు పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఓరియంటల్ కాలేజీలో జేఈఓ స్మారక ఉపన్యాసం చేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభాకరశాస్త్రి రచనలతో సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేసిన మహనీయులన్నారు. అన్నమయ్య కీర్తనలకు ప్రాచుర్యం కల్పించడంలో ప్రభాకరశాస్త్రి ఎనలేని కృషి చేశారన్నారు. అనంతరం విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించి, బహుమతులు అందజేశారు. తృతీయ సంవత్సరం చదువుతున్న ఎం.అశ్విని ప్రథమ, పి.చినరెడ్డెమ్మ ద్వితీయ, జి.చంద్రశేఖర్‌రెడ్డి తృతీయ బహుమతి అందుకున్నారు. శ్రీనివాస భక్తి వాఙ్మయ అధ్యయన సంస్థ ప్రత్యేకాధికారి డాక్టర్ మేడసాని మోహన్, రిటైర్డ్ ప్రొఫెసర్ ఆచార్య సర్వోత్తమరావు, ఓరియంటల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ సురేందర్, టీటీడీ పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేకాధికారి డాక్టర్ సముద్రాల లక్ష్మణయ్య, టీటీడీ డీఈవో రామచంద్ర, అధికారులు కేజే కృష్ణమూర్తి, పి.ఆంజనేయులు, వెంకటేశ్వర్లు, అధ్యాపకులు నారాయణస్వామిరెడ్డి, లక్ష్మీనారాయణ, హేమంత్‌కుమార్ పాల్గొన్నారు.

వ్యవసాయంతోనే దేశాభివృద్ధి

యూనివర్సిటీ క్యాంపస్: వ్యవసాయంతోనే దేశాభివృద్ధి సాధ్యమని ఎస్వీయూ వీసీ దామోదరం పేర్కొన్నారు. ఎస్వీయూ సోషియాలజీ విభాగంలో మంగళవారం 'భారతదేశంలో రైతు ఆత్మహత్యలు, పర్యవసానాలు, పరిష్కార మార్గాలు' అనే అంశంపై జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. రైతులకు సరైన దిగుబడులు, గిట్టుబాటు ధరలు లభించక నష్టాల పాలవుతున్నారన్నారు. దీనివల్లే చాలా మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని పేర్కొన్నారు. రిజిస్ట్రార్ దేవరాజులు మాట్లాడుతూ రైతుల ఆత్మహత్యలపై అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సవరయ్య, సదస్సు సంచాలకులు నరసింహరాజు, అధ్యాపకులు స్టాన్లీ జయకుమార్, ఆనందరెడ్డి పాల్గొన్నారు.

వెటర్నరీ కళాశాలలో ఐసీఏఆర్ కమిటీ

యూనివర్సిటీ క్యాంపస్: శ్రీవేంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీలో ఆరురోజుల పర్యటన కోసం వచ్చిన భారత వ్యవసాయ పరిశోధనా మండలి(ఐసీఏఆర్) రివ్యూ పీర్ కమిటీ మంగళవారం తిరుపతిలోని వెటర్నరీ కళాశాల, డెయిరీ టెక్నాలజీ కళాశాలను సందర్శించింది. ముందుగా డెయిరీ టెక్నాలజీ కళాశాలలో వివిధ విభాగాలను కమిటీ తనిఖీ చేసింది. ఆ కళాశాల అసోసియేట్ డీన్ కోటిలింగారెడ్డి కళాశాలలోని వసతులు, సౌకర్యాలు, పరిశోధనలను కమిటీకి వివరించారు. కళాశాల అసోసియేట్ డీన్ ఈశ్వరప్రసాద్ కమిటీకి అవసరమైన వివరాలను అందించారు. తర్వాత తాతయ్యగుంట గంగమ్మ ఆలయం వద్ద ఉన్న కళాశాల అనుబంధ ఆసుపత్రిని కమిటీ పరిశీలించింది. ఈ కమిటీ బుధవారం ముత్తుకూరులోని మత్స్యకళాశాలను సందర్శిస్తుంది. 31న ప్రొద్దుటూరులోని వెటర్నరీ కళాశాల, ఒకటిన గన్నవరంలోని వెటర్నరీ కళాశాలను సందర్శిస్తుంది.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



శ్రీరాములు మృతదేహం

తిరుచానూరు: దామినేడు ఇందిరమ్మ గృహాల వద్ద మంగళవారం వ్యక్తిపై ఆర్టీసీ బస్సు దూసుకెళ్లడంతో మృతి చెందాడు. సీఐ భాస్కర్ కథనం మేరకు.. కర్ణాటక రాష్ట్రం కోలార్‌కు చెందిన శ్రీరాములు(40) దామినేడు ఇందిరమ్మ గృహ సముదాయంలోని 23వ నంబరు బ్లాకులో నివాసముంటున్నాడు. క్యాటరింగ్, ఫ్లవర్ డెకరేషన్స్‌లో కూలి పనులు చేస్తున్నాడు. మంగళవారం మధ్యాహ్నం దామినేడులో టీదుకాణం నడుపుకుంటున్న రామచంద్రతో కలిసి ద్విచక్ర వాహనంపై తిరుపతి వెళ్లాడు. మధ్యాహ్నం దామినేడుకు తిరిగి వస్తుండగా బారికేడ్‌ను ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ఘటనలో వెనుక కూర్చున్న రామచంద్ర ఎడమ వైపునకు, శ్రీరాములు కుడి వైపునకు పడిపోయారు. వెనుకే వస్తున్న సత్యవేడు డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు శ్రీరాములు తలపై దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మరణించాడు. రామచంద్రకు స్వల్ప గాయాలయ్యాయి. సీఐ భాస్కర్, ఎస్ఐ మధు అక్కడికి చేరుకుని ఆర్టీసీ బస్సు డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు. కేసు నమోదు చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఎస్వీ వైద్య కళాశాలకు తరలించారు.

ఆర్టీసీ రిజర్వేషన్...

ఆమడదూరం

- బెంగళూరులో ఆర్టీసీ రిజర్వేషన్ కోసం తిప్పలు
- బస్టాండ్‌కు, రిజర్వేషన్ కౌంటర్‌కు కిలోమీటర్ దూరం
- దీంతో ఇతర బస్సులను ఆశ్రయిస్తున్న ప్రయాణికులు
- లగేజీ రవాణా లేక రోజుకు రూ.10 లక్షలు నష్టం
- కోల్పోతున్న రిజర్వేషన్ ఆదాయం రూ.1.50 లక్షలు
- పట్టించుకోని ఏపీఎస్ ఆర్టీసీ అధికారులు



బెంగళూరులో నామమాత్రంగా ఏపీ బస్ రిజర్వేషన్ కౌంటర్

ప్రైవేట్ బస్సులు, వాహనాలతో పోటీని తట్టుకుని ప్రయాణికులకు మెరుగైన సేవలు అందించే విధంగా ఏపీఎస్ ఆర్టీసీ సిబ్బంది నానా తంటాలు పడుతున్నా.. అధికారుల్లో చలనం రావడంలేదు. దీంతో ఆదాయం లక్షల్లో కోల్పోతుండగా రోజు వందలాది మంది ప్రయాణికులకు రిజర్వేషన్ తిప్పలు తప్పడం లేదు. బెంగళూరు సిటీలోని టెర్మినల్-3 బస్టాండులో ఏపీఎస్ ఆర్టీసీ బస్సులకు రిజర్వేషన్ చేసుకోవాలంటే నానా అవస్థలు పడాల్సి వస్తోంది. బస్సులు ఆగే టెర్మినల్‌కు, టిక్కెట్లు రిజర్వేషన్ చేసుకునే కౌంటర్‌కు కిలోమీటర్ పైగా దూరం ఉంది. దీంతో ప్రయాణికులు కూడా అంతదూరం వెళ్లి రిజర్వేషన్ చేసుకోలేక ప్రైవేటు, కర్ణాటక ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఏపీఎస్ ఆర్టీసీ రోజుకు రూ.1.50 లక్షలకు పైగా ఆదాయం కోల్పోవాల్సి వస్తోంది.

తిరుపతి సిటీ: రాష్ట్రంలోని నెల్లూరు, కడప ఆర్టీసీ రీజియన్ల పరిధిలోని డిపోలకు చెందిన 240 బస్సు సర్వీసులు బెంగళూరులోని టెర్మినల్-3 శాంథాల్ బస్టాండ్‌కు నడుస్తున్నాయి. అక్కడ కర్ణాటక ఆర్టీసీ, రవాణా శాఖ అధికారుల వింత పోకడలతో ఏపీఎస్ ఆర్టీసీ బస్సులు 15 నిమిషాలకు మించి ప్లాట్‌ఫామ్‌పై నిలపకూడదనే నిబంధన ఉంది. అయితే డ్యూటీడ్రైవర్లు, వన్‌మ్యాన్ సర్వీస్ డ్రైవర్లు బస్సు దిగి కిలోమీటర్‌కు పైగా దూరం ఉన్నా రిజర్వేషన్ కౌంటర్ వద్దకు వెళ్లి ప్రయాణికుల చార్ట్‌ను తెచ్చుకునేలోపే నిబంధన సమయం ముగిసిపోతోంది. దీంతో ప్రతిరోజు ఆంధ్రా ఆర్టీసీ బస్సు డ్రైవర్లు వందల్లో అపరాధం చెల్లించాల్సి వస్తోంది. ఇంత జరుగుతున్నా మన ఆర్టీసీ అధికారుల్లో చలనం ఉండడం లేదు.

రిజర్వేషన్ కౌంటర్ మార్చాలి

చెన్నైలో ఏపీఎస్ ఆర్టీసీ బస్సులకు బస్టాండు, రిజర్వేషన్ కౌంటర్లు ఒకే చోట ఉన్నాయి. దీంతో ప్రయాణికులకు సౌకర్యంతోపాటు ఆర్టీసీకి ఎక్కువ ఆదాయం కూడా సమకూరుతోంది. అదే తరహాలో బెంగళూరులోని టెర్మినల్-3లో కూడా బస్టాండులోనే రిజర్వేషన్ కౌంటర్‌ను ఏర్పాటు చేస్తే ప్రతి రోజు ఒకటిన్నర లక్షవరకు ఆదాయం చేకూరుతుంది. ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులకు కిలో మీటర్ నడిచి వెళ్లడం, ఆటోలో వెళ్లే అవస్థలు తప్పుతాయి. ఇదే టెర్మినల్‌లో ఆర్టీసీ నిర్వహిస్తున్న కార్గో, పార్సిల్స్ విభాగాలను కూడా దూరంగా ఉన్నాయి. దీంతో వ్యాపారులకు కూడా అవస్థలు తప్పడంలేదు. ముఖ్యంగా తిరుపతి, నెల్లూరు, కడప, ఒంగోలు అనంతపురం, కదిరి, మదనపల్లె, రాయచోటి, ప్రొద్దుటూరు, చిత్తూరుకు చెందిన వ్యాపారస్తులు ప్రతిరోజు బెంగళూరు నుంచి సరుకులు, ఇతర వ్యాపార వస్తువులు, దుస్తులు లాట్లుగా కొని, ఆర్టీసీ ద్వారా రవాణా చేయించుకుంటున్నారు. అయితే పార్సిల్ విభాగం సౌకర్యంగా లేకపోవడంతో ప్రైవేట్ కొరియర్, పార్సిల్ సర్వీస్ సంస్థలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ఆర్టీసీ రోజుకు రూ.10 లక్షల వరకు ఆదాయం కోల్పోవాల్సి వస్తోంది.

ఈడీ గారూ.. చొరవ చూపండి

బెంగళూరులోని టెర్మినల్-3లో నెలకొన్న సమస్యలపై రెండు జోన్ల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చొరవ చూపాల్సి ఉంది. ఇక్కడి సమస్యలను తరచూ వెళ్లే వివిధ జోన్లకు చెందిన రీజినల్ మేనేజర్లు, ఆపై స్థాయి అధికారులు పరిశీలించడం తప్ప పరిష్కారానికి తీసుకున్న చర్యలు మాత్రం శూన్యం. దీంతో సిబ్బంది, ప్రయాణికులు నిరంతరం అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైనా నెల్లూరు ఈడీ, ఇతర అధికారులు చొరవ తీసుకుని సమస్యను పరిష్కరించాల్సి ఉంది.

ఆరు నెలల్లో కొత్త పోర్టల్

- అటవీభూముల సరిహద్దుల వివరాలతో నివేదిక తయారు చేయండి
- రాష్ట్ర భూ పరిపాలనా ప్రధాన కమిషనర్ అనీల్‌చంద్ర పునేత



తిరుపతి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులతో సీసీఎల్ఏ కమిషనర్ అనీల్‌చంద్ర పునేత

తిరుపతి మంగళం: భూములతో సంబంధం ఉన్న అన్ని శాఖలను ఒకే వేదికపైకి తీసుకొచ్చే విధంగా క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పోర్టల్(ల్యాండ్‌హబ్) ఏర్పాటుకు ప్రత్యేకచర్యలు చేపడుతున్నామని రాష్ట్ర భూ పరిపాలనా శాఖ ప్రధాన కమిషనర్ అనీల్‌చంద్ర పునేత పేర్కొన్నారు. తిరుపతి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం ఆయన సంబంధిత శాఖాధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరునెలల్లో రెవెన్యూ శాఖ కొత్త పోర్టల్‌ను రూపొందిస్తామన్నారు. ఈ పోర్టల్లో రెవెన్యూ, పురపాలక, సర్వే, రిజిస్ట్రేషన్, పంచాయతీ రాజ్ శాఖలు భాగస్వాములవుతాయని తెలిపారు. దీంతో సివిల్ తగాదాలు తగ్గుతాయన్నారు. జిల్లాలోని అటవీ సరిహద్దు భూములను కొలిచేటప్పుడు సంబంధిత రికార్డులు సమగ్రంగా ఉండాలన్నారు. రెవెన్యూ, అటవీశాఖ సమన్వయంతో సరిహద్దులను ఏర్పాటు చేసుకోవాలని ఆయన ఆదేశించారు. అటవీ భూములకు సంబంధించిన సమస్యలు ఉన్నత స్థాయిలో పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా సంయుక్త కలెక్టర్ గిరీషా మాట్లాడుతూ జిల్లాలో ఐదు ప్రాంతాల్లో రైల్వే పనులకు భూ సేకరణ నిర్వహించామన్నారు. శ్రీకాళహస్తి, సత్యవేడు, నియోజకవర్గాల్లో 4వేల ఎకరాలు వివిధ పరిశ్రమల స్థాపనకు సేకరించామన్నారు. కృష్ణ నీటిని కుప్పంకు తరలించడానికి భూ సేకరణ నిర్వహించామన్నారు. జిల్లాలో రెండు పారిశ్రామిక కారిడార్‌లకు జాతీయ రోడ్డు విస్తరణ ద్వారా భూ సేకరణ చేపట్టామని తెలిపారు. తిరుపతి సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్ మాట్లాడుతూ తిరుపతి డివిజన్ పరిధిలో భూముల కొనుగోలు పథకం ద్వారా ప్రత్యేక చర్యలు చేపడుతున్నామన్నారు. ఈనెల 10వ తేదీ నుంచి రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమం ద్వారా 1బి అడంగల్ కాపీలను అందజేశామన్నారు. ఈ సమావేశంలో చిత్తూరు ఆర్డీమో కోదండరామిరెడ్డి, ఏఓ అబ్దుల్ మునాఫ్, తిరుపతి డివిజన్ పరిధిలోని తహశీల్దార్లు చంద్రమోహన్, రాజగోపాల్, యుగంధర్ పాల్గొన్నారు.

ప్రజాసేవలో ముందుండాలి

ప్రజలకు సేవలందించడంలో రెవెన్యూశాఖ ముందుండాలని రాష్ట్ర భూ పరిపాలనా కమిషనర్ అనీల్‌చంద్ర పునేత రెవెన్యూ అధికారులకు సూచించారు. తిరుపతి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జిల్లా సంయుక్త కలెక్టర్ గిరీషా, తిరుపతి సబ్‌కలెక్టర్ నిషాంత్‌కుమార్ ఆయనకు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. అనంతరం రెవెన్యూ అధికారులతో ఆయన పరిచయ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లాలోని విభిన్న ప్రతిభావంతులకు గృహ వసతి ఏర్పాటు చేయాలని ప్రతిభావంతుల ఐక్య కార్యాచరణ సమితి వారు ఆయనకు వినతిపత్రాన్ని సమర్పించారు.

15లోపు మరుగుదొడ్లు పూర్తి చేయాలి

తిరుపతి మంగళం: జిల్లాలో అర్హులైన వారికి నాణ్యమైన మరుగుదొడ్లు నిర్మాణ పనులను సెప్టెంబర్ 15వ తేదీ లోపు పూర్తి చేయాలని జిల్లా సంయుక్త కలెక్టర్ గిరీషా తహశీల్దార్లకు ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి సబ్‌కలెక్టర్ కార్యాలయం నుంచి మంగళవారం తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలోని 66 పంచాయతీల్లో సెప్టెంబర్ 15వ తేదీలోపు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మాణ పనులు పూర్తి చేయాలని, జియోట్యాగింగ్ ద్వారా లబ్ధిదారుడికి బిల్లులు అందజేస్తామన్నారు. బి.కొత్తకోట, బంగారుపాళెం, బైరెడ్డిపల్లి మండలాల్లో మరుగుదొడ్లు నిర్మాణం వేగవంతం చేయాలని ఆదేశించారు. తహశీల్దార్లతో భూసమస్యలపై ప్రతి మంగళవారం ఈ కాన్ఫరెన్స్ ఉంటుందన్నారు. చిత్తూరు ఆర్డీఓ కోదండరామిరెడ్డి, తహశీల్దార్లు రాజగోపాల్, యుగంధర్ పాల్గొన్నారు.

వ్యక్తి ఆత్మహత్య

చంద్రగిరి: ఎర్రగుట్ట దళితవాడ సమీపంలోని బచ్చయ్య మామిడితోపులో మంగళవారం గుర్తుతెలియని వ్యక్తి(48) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్టు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. నీలం రంగు షర్టు, సిమెంట్ రంగు ప్యాంటు ధరించి ఉన్నాడని తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని తిరుపతి మెడికల్ కళాశాలకు తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. వివరాలకు చంద్రగిరి పోలీసు స్టేషన్‌లో సంప్రదించాలన్నారు.



దండు కృష్ణారెడ్డి, దండు శాంతమ్మ

నాన్నే స్ఫూర్తి

మా నాన్న దండు నారాయణరెడ్డి గ్రామంలో సొంతంగా రామాలయం నిర్మించారు. నాన్న స్ఫూర్తితో సోదరులు బయ్యారెడ్డి, చంద్రారెడ్డి, కృష్ణారెడ్డి, రమణారెడ్డి సహకారంతో గ్రామానికి సేవలు అందిస్తున్నా. దీనికితోడు కుమారులు శేఖర్ రెడ్డి, ప్రదీప్‌రెడ్డి కూడా తోడ్పాటు అందిస్తున్నారు. గ్రామంలో ప్రభుత్వ ఆస్పత్రి ఏర్పాటు చేస్తే అందుకు స్థలం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నా.

-దండు కృష్ణారెడ్డి

ప్రగతి ప్రదాత!

● సర్కారు కార్యాలయాలకు భూములు ● ఏడుగురు దళితులకు ఇళ్ల స్థలాలు ● దండు కుటుంబం దాతృత్వం

'దేశమంటే మట్టికాదోయ్.. దేశమంటే మనుషులోయ్.. సొంత లాభం కొంత మానుకుని.. తోటి వారికి సాయపడవోయ్..' ప్రముఖ కవి గురజాడ అప్పారావు కలం నుంచి జాలువారిన వాక్కులివీ. తోటి మనిషికి సాయం అందించడంలోనే సంతృప్తి కలుగుతుందనేది పెద్దల ఉవాచ. అయితే సంపద ఉంటే సరిపోదు. సాయంచేసే మనస్సు కూడా ఉందని నిరూపిస్తున్నారు ఓ పల్లెటూరి దంపతులు.



పాశంవారిపల్లెలోని అంగన్‌వాడీ కేంద్రం

మదనపల్లె సిటీ :

మదనపల్లె రూరల్ మండలం పెంచుపాడు గ్రామానికి చెందిన దండు కృష్ణారెడ్డి, శాంతమ్మ దంపతులు స్వగ్రామంలో ఏ అభివృద్ధికై నా అండగా నిలుస్తున్నారు. సుమారు రూ.50 లక్షల విలువజేసే భూములను గ్రామంలో ప్రభుత్వ కార్యాలయాలకు ఉచితంగా అందజేసి ఉదారతను చాటుకున్నారు. శాంతమ్మ ప్రస్తుతం పెంచుపాడు సర్పంచ్‌గా ఉన్నారు. గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం, పశువైద్య శాల పక్కా భవనాలకు ఎవరైనా స్థలం ఇస్తే నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని అధికారులు చెప్పడంతో దండు దంపతులు ముందుకు వచ్చారు. అంగన్‌వాడీ కేంద్రానికి మూడు కుంటలు, పశువైద్య శాలకు అర్ధ ఎకరా భూమి ఉచితంగా ఇచ్చారు. గ్రామానికి పశు వైద్యశాల, అంగన్‌వాడీ కేంద్రం ఏర్పాటయ్యాయి. ఇటీవల పంచాయతీలో విద్యుత్ సమస్య తీవ్రమైంది. 33 కె.వి సబ్‌స్టేషన్‌కు స్థలం లేక పోవడంతో ఆగిపోయింది. దాతలు ముందుకు వస్తే ఏర్పాటు చేస్తామని విద్యుత్ అధికారులు ప్రకటించారు. స్పందించిన దండు కృష్ణారెడ్డి పెంచుపాడు రోడ్డు పక్కనే ఉన్న ఎకరా స్థలాన్ని సబ్‌స్టేషన్ కోసం ఉచితంగా రాసిచ్చారు. సబ్ స్టేషన్ ఏర్పాటైంది. అంతేగాక కృష్ణారెడ్డి తన అన్న దండు బయ్యారెడ్డి పేరు మీద గ్రామంలో రూ.1.3 లక్షలతో బస్సు షెల్టర్ ఏర్పాటు చేశారు. గ్రామంలో చెన్నకేశస్వామి ఆలయం నిర్మించారు. పంచాయతీలోని పాశంవారిపల్లెలో హరిజనవాడలో ఏడుగురు హరిజనులకు ఒకొక్కరికి కుంటకుపైగా స్థలం ఉచితంగా ఇచ్చారు. ఇలా సొంత స్థలాలు ఇస్తూ గ్రామస్తుల మన్ననలు పొందుతున్నారు.

రోడ్డుప్రమాద మరణాల నివారణే లక్ష్యం

డేంజర్ జోన్ల పరిశీలనలో ఎస్పీ రాజశేఖర్

బంగారుపాళెం : జిల్లాలో రోడ్డుప్రమాద మరణాలను నివారించడమే లక్ష్యమని ఎస్పీ రాజశేఖర్ అన్నారు. మంగళవారం సాయంత్రం ఎస్పీ బంగారుపాళెం మండలంలోని చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిలో డేంజర్ జోన్లను పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. సిబ్బందితో సమీక్షించి సమస్యలను తెలుసుకున్నారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి మనుషుల ప్రాణాలను కాపాడేందుకు కృషిచేస్తున్నట్లు తెలిపారు. రోడ్డు నిబంధనలు పాటించడంలో వాహనదారులు నిర్లక్ష్యం చేస్తుండడంవల్లే ప్రాణాలు పోగొట్టుకుంటున్నారని చెప్పారు. జాతీయ రహదారిపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెంట్ ధరించాలని సూచించారు. ఇతర వాహనదారులు సీట్ బెల్టు పెట్టుకోవాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేకంగా యాప్ రూపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ డీఎస్పీ శ్రీకాంత్, పలమనేరు డీఎస్పీ శంకర్, గంగవరం ఇన్‌చార్జి సీఐ సురేంద్రరెడ్డి, ఎస్‌ఐ నెట్టికంఠయ్య పాల్గొన్నారు.

ఎస్పీ హామీతో ఆందోళన విరమణ

– రెవెన్యూ ఉద్యోగుల నేత నరసింహులు నాయుడు

రేణిగుంట : నాగలాపురం తహసీల్దార్ రేణుకపై నిబంధనలకు విరుద్ధంగా కేసు నమోదు చేసిన ఎస్‌ఐ మునిస్వామిపై శాఖాపరమైన చర్యలకు చిత్తూరు ఎస్పీ స్పష్టమైన హామీ ఇచ్చారని, దాంతో తాము జిల్లా వ్యాప్తంగా ఆందోళనలను విరమిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నరసింహులు నాయుడు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన రేణిగుంట తహసీల్దార్ కార్యాయలంలో యూనియన్ జిల్లా అధ్యక్షుడు విజయసింహారెడ్డి, వీఆర్‌ఓల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భక్తవత్సలం నాయుడుతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎస్‌ఐ మునిస్వామి గతంలో కూడా వెంకట్రాయులు అనే తహసీల్దార్‌పై కూడా ఇలాగే కేసు పెట్టారని తెలిపారు. మండల మెజిస్ట్రేట్ అధికారాలున్న తహసీల్దార్‌పై కేసు నమోదు చేయడం పట్ల అభ్యంతరాలు వ్యక్తం చేస్తూ జిల్లాలోని 66 మండలాల్లో ఆందోళనలు చేపట్టామన్నారు. పోలీసు వ్యవస్థపై తమకు అపారమైన గౌరవం ఉందని, ఓ ఉద్యోగి సాటి ఉ ద్యోగిపై కక్షపూరితంగా వ్యవహరించడం వల్లే తాము ఆమెకు మద్దతుగా నిలిచామని తెలిపారు.

నంద్యాల ఎన్నిక తీరుపై ఉద్యమం

వైఎస్సార్‌సీపీ కుప్పం నియోజకవర్గ నేత చంద్రమౌళి



కుప్పం : నంద్యాల ఎన్నికల తీరు పునరావృతం కారాదని ఓ ఉద్యమానికి ఊపిరి పోసేందుకు పదోన్నతి పొందిన ఐఏఎస్, ఐపీఎస్‌లు పిలుపునిస్తున్నారని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి చంద్రమౌళి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఏళ్లపాటు ఉన్నత స్థాయిలో సేవలందించిన ఎంతో మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు నంద్యాలలో జరిగిన ఎన్నికల తీరు వెంటనే మారాలని ఉద్యమానికి ఊపిరి పోసేందుకు సిద్ధమయ్యారని తెలిపారు. ఉద్యమానికి కార్యాచరణ త్వరలో వెల్లడిస్తామని ఆయన తెలిపారు. ప్రజాస్వామ్యం స్వేచ్ఛగా పదికాలాల పాటు కొనసాగాలంటే ఎన్నికల తీరు నంద్యాల మాదిరిగా ఉండరాదని తెలిపారు. వరదలై పారిన డబ్బు, మద్యం, ఇతర ప్రలోభాలే కాకుండా ఓటర్ల స్వేచ్ఛను టీడీపీ హరించిన తీరు చాలా జుగుప్సాకరంగా ఉందన్నారు. ఫలి తాలు వెలువడిన తరువాత రెండో రోజు నంద్యాల ఓటర్లు గళం విప్పి చెబుతున్నారన్నారు. ఒక్కో ఓటును ఎంత డబ్బుతో కొనుగోలు చేశారని తెలిసి ఎంతోమంది మేధావులు సిగ్గుతో తలవంచుకుంటున్నారని తెలిపారు. పకడ్బందీగా చట్టాలను అమలుచేయకపోతే ప్రజాసంక్షేమం పూర్తిగా పాతర వేయబడుతుందన్నారు. ప్రజా స్వామ్య విలువలు ఉన్న ఎవరైనా నంద్యాల ఎన్నికల తీరును, అబ్జర్వర్ వహించిన మౌనాన్ని, అధికారగణం పాల్పడ్డ పక్షపాత వైఖరిని గర్హించాల్సిందేనని తెలిపారు.

సాగునీటి పెంపునకు నీరాంచల్ వాటర్‌షెడ్

వాటర్‌షెడ్ డెవెలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ శివప్రసాద్



ముదివేడు వద్ద రైతులతో మాట్లాడుతున్న శివప్రసాద్

కురబలకోట : పంట పొలాలకు నీటి పారుదల పెంచే ఉద్దేశంతో కొత్తగా నీరాంచల్ వాటర్‌షెడ్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు వాటర్ షెడ్ డెవెలప్‌మెంట్ జాయింట్ కమిషనర్ శివప్రసాద్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హైడ్రాలజీ రీజనల్ డైరెక్టర్ సత్యాజీరావు వెల్లడించారు. మంగళవారం వారు మండలంలోని ముదివేడు తానామిట్ట వద్ద వాటర్ షెడ్ ఏరియా ప్రాంతాన్ని పరిశీలించారు. రాష్ట్రంలో తొలుత చిత్తూరు, అనంతపురం జిల్లాలు ఈ పథకం కింద ఎంపికయ్యాయని తెలిపారు. ప్రపంచ బ్యాంకు సాయంతో కేంద్రం రాష్ట్రానికి నీరాంచల్ పథకానికి రూ.200 కోట్లు కేటాయించిందన్నారు. జిల్లాలో నీరాంచల్ వాటర్ షెడ్ కింద కురబలకోట, ములకలచెరువు, వి.కోట, పెద్దపంజాణి, అర్బన్ ప్రాజెక్టు కింద పలమనేరు ఎంపికయ్యాయని తెలిపారు. మండలంలో ముదివేడు, పిచ్చలవాండ్లపల్లె ఎంపికయ్యాయన్నారు. పంట పొలాలకు సాగునీరు, సమర్థ జల నిర్వహణ నీలాంచల్ ఉద్దేశమన్నారు. నీటిని నిలువరించి భూమిలో ఇంకేలా చేస్తారని తెలిపారు. తొలి విడతలో 3,705 ఎకరాల్లో ఈ పనులు చేపడతారన్నారు. ఐదేళ్ల కాలపరిమితిలో వివిధ కార్యక్రమాలు చేపడతారని తెలిపారు. నీటి ఆవశ్యకత, వినియోగంపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పిస్తామన్నారు. ఒక్కో నీరాంచల్ వాటర్ షెడ్‌కు రూ.5 కోట్ల నిధులను తొలుత విడుదల చేస్తారన్నారు. డ్వామా పీడీ కూర్మనాథ్, ఏపీడీ దీక్షా కుమారి, ఎంపీపీ శీతి భూమిరెడ్డి, మండల నాయకులు వైజి. రమణ, పి. సురేంద్ర యాదవ్, ఏపీఓ మంజుల తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకుంటా

అధికారులను పరుగుపెట్టించిన దివ్యాంగుడు



సుబ్రమణ్యంతో మాట్లాడుతున్న హౌసింగ్ డీఈ చంద్రశేఖర్‌బాబు, ఏఈ సదాశివరెడ్డి

వాల్మీకిపురం : తన ఇంటికి బిల్లులు మంజూరు చేయకపోతే బుధవారం ఉదయం 11 గంటలకులోగా తాను ఆత్మహత్య చేసుకుంటానని ఓ దివ్యాంగుడు అధికారులను పరుగులు పెట్టించారు. జాయింట్ కలెక్టర్‌కు మంగళవారం వాల్మీకిపురం మండలం, కూరపర్తి గ్రామ పంచాయతీ, గంగాదొడ్డికి చెందిన సుబ్రమణ్యం అనే దివ్యాంగుడు ఫోన్‌చేసి ఈ మేరకు తెలిపారు. తక్షణమే స్పందించిన జాయింట్ కలెక్టర్ పీలేరు హౌసింగ్ డీఈ చంద్రశేఖర్‌బాబుకు విషయాన్ని తెలిపారు. హుటాహుటిన డీఈ పీలేరు నుంచి వాల్మీకిపురం హౌసింగ్ ఏఈ సదాశివరెడ్డితో కలసి ఆ గ్రామానికి వెళ్లి సుబ్రమణ్యాన్ని విచారించారు. రెండేళ్ల క్రితం నిర్మించుకున్న రేకుల ఇంటికి ఎన్‌టీఆర్ గృహ పథకం కింద బిల్లులు మంజూరు చేయాలని అధికారులను అతడు కోరాడు. దీనిపై హౌసింగ్ డీఈ చంద్రశేఖర్‌బాబు మాట్లాడుతూ నిబంధనల మేరకు ఈ ఇంటికి బిల్లులు ఇవ్వలేమని, దీన్ని తొలగించి, కొత్తగా గోడలు నిర్మిస్తే వెంటనే బిల్లులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తక్షణమే ఇంటి బేస్‌మెంట్ బిల్లు అందిస్తామని, గోడలు మాత్రం నిబంధనల మేరకు నిర్మించుకోవాలని అధికారులు సూచించారు. ఈ సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

సాక్షి
చిత్తూరు
బుధవారం । ఆగస్టు । 30 । 2017

సాక్షి ఫోకస్



విజలాపురంలో వంటగది

- పాఠశాలలు, వసతి గృహాల్లో వేధిస్తున్న సమస్యలు
- అరకొరగా విద్యార్థులకు సామగ్రి
- అందని యూనిఫాం
- దోమల నివారణకు చర్యలు లేవు
- పార్ట్‌టైం, కాంట్రాక్టర్ టీచర్లతో బోధన
- కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు


పలమనేరు : పాత యూనిఫామ్‌తోనే విద్యార్థినులు

గురుకులం.. సమస్యలు జటిలం

వారందరిదీ పేద కుటుంబాల నేపథ్యం. తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనా పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలన్నది వారి ఆశయం. ఈ విద్యార్థుల ఆశయాలకు ఆలంబనగా నిలవాల్సిన గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రధానంగా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోచుకోక పోవడంతో పార్ట్‌టైం, కాంట్రాక్ట్ టీచర్లతో బోధన సాగిస్తున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలైనా యూనిఫాం, పుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదు. చిరిగిన, పాత దుస్తులతోనే సర్దుకోవాల్సి వస్తోంది. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నా నాణ్యతగా ఉండడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. పలుచోట్ల పిల్లల బాగోగులు తెలుసుకునేందుకు వచ్చే తల్లిదండ్రులపై ఛీదరించుకుంటున్నారు. చాలీచాలని మరుగుదొడ్లు, పారిశుద్ధ్య లోపంతో దోమల బెడదతో జ్వరాలు సోకుతున్నాయి. గురుకులాలపై 'సాక్షి' ఫోకస్ ..

శ్రీకాళహస్తి : ఒక వెలుగు వెలిగిన శ్రీకాళహస్తి బాలికల ఎస్సీ గురుకుల పాఠశాల ప్రస్తుతం చతికిలపడింది. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేమి కొట్టచ్చినట్లు కన్పిస్తోంది.

- ఐదు నుంచి ఇంటర్మీడియెట్ సెకండియర్ వరకు 652 మంది విద్యార్థినులు చదువుతున్నారు.
- 18 మంది రెగ్యులర్, ఐదుగురు కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు.
- పాఠశాల, ఎలిమెంట్రీ సెక్షన్ ఉంటున్న డార్మెంటరీ శిథిలావస్థకు చేరాయి. చినుకుపడితే పైఅంతస్తు తడిసిముద్దవుతోంది.
- పరిసరాలు లోతట్టులో ఉండడంతో వర్షం వస్తే నీళ్లు రోజుల తరబడి నిల్వ ఉంటున్నాయి. మున్సిపాలిటీకి ఏటా లక్ష రూపాయలు పన్ను కడుతున్నా ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు.
- ఎలిమెంట్రీలో చదువులు అంతంతమాత్రమే. రెగ్యులర్ ఉపాధ్యాయులు స్టాఫ్ రూమ్‌లో సెల్‌ఫోన్లు చూస్తూ, కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కనీసం నోట్సు సక్రమంగా చెప్పని పరిస్థితి. ఐదో తరగతి నుంచే ఆల్ ఇన్‌వన్ కొనుక్కోవాలంటూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఫలితంగా టెన్త్ రిజల్ట్ భారీగా పడిపోతోంది. 2010–11లో 76 మందికిగాను 75 మంది టెన్త్ విద్యార్థినులు పాసవగా, 2016–17లో 77 మందికి గాను కేవలం 56 మంది పాసయ్యారు.
- పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వచ్చే తల్లిదండ్రులపై టీచర్లు ప్రతాపం చూపుతున్నారు. కొందరు విద్యార్థినులపై కక్షసాధింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.
- బాత్‌రూములు వారానికి ఒక సారి కూడా శుభ్రం చేయడంలేదు.


అన్నానికి ఒకే వరుసలో వెళ్లాల్సిందే..

జిల్లాలో ఎస్సీ గురుకులాలు

బాలికలు-8

చిత్తూరు, మదనపల్లె, వాల్మీకిపురం, కుప్పం, శ్రీకాళహస్తి, సత్యవేడు, పీలేరు, జీడీనెల్లూరు

బాలురు -4

పూతలపట్టు, విజిలాపురం, బి.కొత్తకోట, రామకుప్పం

చదువుకునేవారి సంఖ్య

బాలికల గురుకులాల్లో 5, 400

బాలుర గురుకులాల్లో 1900

వసతుల వినియోగంలో నిర్లక్ష్యం

మదనపల్లె రూరల్ : మదనపల్లె సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో వసతులు బాగానే ఉన్నా వినియోగించుకోవడంలో సమస్యలు ఎదురవుతున్నాయి.

- ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు మొత్తం 624 మంది బాలికలు ఉన్నారు.
- 32మంది బోధనా సిబ్బందికి గానూ, 23మంది టీచర్లు మాత్రమే ఉన్నారు. వారిలో కాంట్రాక్ట్ ఐదుగురు, పార్ట్‌టైం ఉపాధ్యాయులు 9 మంది ఉన్నారు.
- ఇప్పటివరకు ఐదు, ఆరు, ఏడు తరగతుల విద్యార్థినులు 240మందికి మాత్రమే యూనిఫాం ఇచ్చారు.
- హాస్టల్ పరిసరాల్లో కుక్కల బెడద అధికంగా ఉంది.
- వైద్యసహాయకురాలు అత్యవసర సమయంలో అందుబాటులో ఉండటం లేదని తెలుస్తోంది.
- దోమల బెడద ఎక్కువగా ఉంది.
- నీటి సమస్య అధికంగా ఉంది. రోజూ 3 ట్యాంకర్ల నీరు సరఫరా అవుతోంది.
- భోజనశాల చాలడం లేదు. 624మందికి ముగ్గురే ముగ్గురు పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

209మందికి మూడే మరుగుదొడ్లు

రామకుప్పం: మండలంలో విజలాపురం, రామకుప్పంలో రెండు గురుకుల పాఠశాలలు ఉన్నాయి. సమస్యలు రాజ్యమేలుతున్నాయి.

–విజిలాపురం గురుకుల పాఠశాలను రెండేళ్ల క్రితం ప్రారంభించారు. సొంత భవనంలేదు. ఇక్కడ 209 మంది విద్యార్థులు ఉండగా ప్రిన్సిపాల్ మినహా మిగిలిన పోస్టులన్నీ కాంట్రాక్ట్ టీచర్లతోనే నెట్టుకొస్తున్నారు. చదువులు అంతంతమాత్రమే.

209 మందికి మూడు మరుగుదొడ్లే

పాఠశాలలోని 209 మందికి విద్యార్థులకు కేవలం మూడు మరుగుదొడ్లే ఉన్నాయి. ఎక్కువ మంది ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోంది. స్నానం చేయడానికి ప్రత్యేకంగా గదులు లేవు. నీటి సమస్య అధికంగా ఉంది. వర్షం వస్తే అద్దె భవనం తడిసిముద్దవుతోంది. రాత్రి పూట జాగారం చేయాల్సి వస్తోంది.

వంటగదిగా రేకుల షెడ్

రేకుల షెడ్ కింద భోజనాలు చేస్తున్నారు. రెండు రోజుల క్రితం టిఫిన్‌లో బల్లిపడి 200 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.

పలమనేరులో సమస్యలతో సహవాసం


పలమనేరు: గతమెంతో ఘనకీర్తి కలిగిన సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రాభవం ఏటా తగ్గుముఖం పడుతోంది. ఇక్కడ ఐదోతరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు 600 మంది చదువుతున్నారు.

–26 పోస్టుల్లో 7గురు కాంట్రాక్టు ఉపాధ్యాయులు

- యూనిఫాం సగం మందికి అందలేదు.
- దోమల నివారణకు మందులు వాడడం లేదు.
- ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరిపై పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- పిల్లలను చూసేందుకు వస్తే తల్లిదండ్రులకు ఇబ్బందులు తప్పడం లేదు.

– హాస్టల్‌లో మంచి నీళ్లు లేవు. మున్సిపాలిటీ ట్యాంకర్ల నుంచి సరఫరా చేస్తున్నారు.

కనీస సౌకర్యాలు కరువు


వసతులు లేని వగళ్లు ఎస్సీ హాస్టల్

కేవీపల్లె : మండలంలో కేవీపల్లె, గ్యారంపల్లె, చీనేపల్లె, వగళ్లలో ఎస్సీ బాలుర వసతి గృహాలు ఉన్నాయి. చీనేపల్లె, గ్యారంపల్లెలో పక్కా భవనాలు ఉన్నాయి. కేవీపల్లెలో పాత భవనానికే మెరుగులు దిద్దారు. ఇక్కడ విద్యార్థులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు లేవు. నీటి సమస్య కూడా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తోంది. వగళ్లలో హాస్టల్ అద్దె భవనలో నడుస్తుండడంతో ఎలాంటి సౌకర్యాలు లేవు. కనీసం సరైన గాలీ వెలుతురు కూడా లేదు. ఇక మరుగుదొడ్లు, స్నానపు గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అందని యూనిఫాం



సత్యవేడు: విద్యా సంవత్సరం ప్రారంభమై 3నెలలు గడుస్తున్నా సత్యవేడు బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందలేదు.

- జూలైలో ఫాగింగ్ చేశారు.
- వీక్లీ మెనూ పాటిస్తున్నారు.. అప్పుడప్పుడు నాణ్యమైన కూరగాయలు వాడడంలేదన్న ఫిర్యాదులు ఉన్నాయి.

చాలని గదులు, దోమల బెడద


నిర్మాణాలు పూర్తికాని అదనపు గదులు

బి.కొత్తకోట: మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో సమస్యలు తిష్టవేశాయి.

- 5 నుంచి ఇంటర్ రెండో సంవత్సరం వరకు ఇక్కడ 640 మంది విద్యార్థులు చదువుతున్నారు.
- చాలినన్ని తరగతి గదులు లేవు. అదనపు గదులను రెండేళ్లుగా నిర్మిస్తూనే ఉన్నారు.
- దోమల బెడద అధికంగా ఉంది. నివారణకు ఏలాంటి చర్యలు లేవు.
- 29మంది ఉపాధ్యాయులకు 13మంది పార్ట్‌టైమ్ వారే పనిచేస్తున్నారు. వీరికి వేతనం రెండింతలు చేస్తున్నట్టు గత జూన్‌లోనే ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటి వరకు అందడంలేదు.

మండలం ఒక చోట.. స్కూలు మరో చోట

గంగాధరనెల్లూరు గురుకుల పాఠశాలకు శాశ్వత భవనం లేకపోవడంతో రెండేళ్లుగా చిత్తూరు లక్ష్మీనగర్‌లో ఒక భవనంలో కొనసాగిస్తున్నారు. ఆ మండలంలో నూతన భవన నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్లు రెండేళ్లుగా పనులు చేస్తూనే ఉన్నారు.

- లక్ష్మీనగర్ కాలనీ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. కూలేందుకు సిద్ధంగా ఉంది.
- ఇక్కడ 360 మంది చదువుతున్నారు. సరైన సౌకర్యాలులేవు. పారిశుద్ధ్య లోపంతో పలువురు అనారోగ్యం పాలవుతున్నారు.
- రెగ్యులర్ టీచర్ పోస్టులు భర్తీ కాకపోవడంతో సిలబస్ సకాలంలో పూర్తి కావడం లేదు. విద్యార్థుల సమస్యలను, ప్రగతిని పట్టించుకునే వారే లేరు.
- వైద్యపరీక్షలు చేయాల్సిన ఏఎన్‌ఎంలు అటువైపు కన్నెత్తి చూడడం లేదు.
- పాఠశాల ఎదురుగా ఉన్న రెడ్‌క్రాస్ భవనాన్ని అద్దెకు తీసుకుని విద్యార్థులకు వసతి ఏర్పాటు చేశారు. అద్దెకింద రూ.18వేలు చెల్లిస్తున్నారు.



శాంతన్, మదనపల్లె



కె.సెల్వి, తిరుపతి



అఖిల్,చాణుక్యశ్రీ,తిరుపతి



అనిల్, పుంగనూరు



ఏడుకొండలు, తిరుచానూరు

మట్టి విగ్రహాలతో గట్టి మేలు

'సాక్షి' పిలుపు మేరకు వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా ప్రజలు మట్టి విగ్రహాలనే పూజించారు. కాలుష్యం నుంచి ప్రకృతిని కాపాడేందుకు రసాయనాలతోచేసిన వాటితో కాకుండా మట్టి వినాయకుడికే జై కొట్టారు. ఈ విగ్రహాలతో కలిసి సెల్ఫీలు దిగి, వాటిని 'సాక్షి'కి పంపారు. వీరిలో లక్కీడిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి త్వరలో నగదు బహుమతులు అందిస్తాం.



యువరాజ్, చిత్తూరు



కాంచన, తిరుపతి



శ్రీనాథ్, తిరుపతి



కె.క్రిష్‌రెడ్డి, తిరుపతి



సుజ, శ్రీకాళహస్తి



వైష్ణవి, శ్రీకాళహస్తి



ప్రతాప్, తిరుపతి



దీప, తిరుపతి



విష్ణువర్ధన్, మదనపల్లె



లత, శ్రీకాళహస్తి



స్వరప్రపూర్ణ, తిరుపతి



ధనుష్,గీతాచరణ్, శ్రీకాళహస్తి



ఏ.కె. అనిల్‌కుమార్, చిత్తూరు



కృష్ణప్రియ, తిరుపతి



నాని,పుంగనూరు



శాంతి, తిరుపతి



శ్రీనివాస్, తిరుపతి



ప్రభు, తిరుపతి



దీక్షారెడ్డి, రేణిగుంట



తరుణ్,పలమనేరు



గిరిషా,హాషిత, కొల్లాగుంట



ఉమానాథ్, చిత్తూరు



మీ వీధిలో లేదా ఇంటిలో మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705347806 నెంబరుకు వాట్సప్ ద్వారా పంపండి. సాక్షి.. కేఆర్ ఆస్పత్రి అందించే బహుమతిని గెలుచుకోండి.. ..ఎంపిక చేసిన చిత్రాన్ని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా..మొబైల్ నెంబరు తప్పని సరిగా తెలియజేయండి. గణపతి ఉత్సవాలనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం..ముగ్గురు విజేతలకు ఈ నగదును అందిస్తాం..

రాష్ట్ర హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక


రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

తిరుపతి స్పోర్ట్స్:

రాష్ట్రస్థాయిలో జరిగే హ్యాండ్‌బాల్ పోటీలకు జిల్లా జట్టును ఎంపిక చేసినట్లు చిత్తూరు జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శివప్రసాద్ తెలిపారు. సెప్టెంబర్ 2, 3 తేదీలలో కృష్ణా జిల్లా కొండపల్లెలో సబ్ జూనియర్ బాలుర రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ పోటీల్లో పాల్గొనేందుకు 15 మందితో కూడిన జిల్లా జట్టును, స్టాండ్‌బైగా మరో ముగ్గురిని మంగళవారం చింతకాల్వలోనే క్రీడామైదానంలో ఎంపిక చేశామన్నారు. ఇందులో ఐ.జయప్రకాష్, జీ నరేంద్ర వర్మ, పీ సుధీర్‌కుమార్(నాంపల్లి), కే గణేష్, కే దామోదర్(ఎస్వీ హైస్కూల్, తిరుపతి), ఎం.తరుణ్, కే విజయ్‌దుర్గాప్రసాద్ (శ్రీ కోదండరామస్వామి హైస్కూల్, తిరుపతి), వీ తేజ, ఎన్.లహరికుమార్(పెద్ద మల్లెల), వీ ఉదయ్‌కుమార్, డీ లోకేష్, డీ గణేష్(చింతకాల్వ), సోమశేఖర్, రుషి (స్టేట్‌స్కూల్), కే నాగేంద్ర(ఐతేపల్లి) ఉన్నారు. స్టాండ్‌బైగా సి.తిరుమలయ్య (శ్రీకోదండరామస్వామి హైస్కూల్, తిరుపతి), యశ్వంత్ (స్టేట్‌స్కూల్), డీ సాయిచంద్ర(ఎస్‌వీఐ టీటీసీ, తిరుపతి) ఉన్నారు. ఎంపికైన క్రీడాకారులను అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నందికాల్వ విజయ్‌కుమార్ అభినందించారు.

సాక్షి క్లాసిఫైడ్స్



ADMISSIONS

■ అను (VOC) జూనియర్ కాలేజ్, టాఫే బిల్డింగ్ RGT రోడ్డు, తిరుపతి లో10thపాస్/ఇంటర్ ఫెయిల్ విద్యార్థులకు MPHW(F) నర్సింగ్, MLT, కంప్యూటర్ సైన్స్, హోటల్ మేనేజ్‌మెంట్, ఫిజియోథెరపీ కోర్సులకు స్పాట్ అడ్మిషన్స్,9440511697, 0877-2239569. [T-5242]

■ ఒకే సం॥లో 10th, Inter, Degree, Y/W/ B.Tech, Dip, M.Tech, B.Ed, M.Ed, M.Phil, Ph.d,UGC University-Authorised. Study Cum Exam Center- SBI- Tirupati, 7671012678. [T-2702]

COMPUTER EDUCATION

■ Job Oriented Java Course Free Demo in Aces Tech, Tirupati. Only 10 Members per batch. Register by Calling 8977615145. [T-845933]

HOME TUITION

■ 10 Years Experienced Faculty will Teach all Subjects at your Home (1st to X Class) State/ITI/CBSE. Contact Cell: 8555972650. [T-5273]

ONE SITTING

■ 10th/Inter Fail? 21yrs Direct Degree (BA,B.Com,B.Sc),Ag B.Sc,B.Tech, Diploma with Regular campus student Exams: Oct17, Education World, TPT, 9515439659. [T-4084]



FLAT FOR SALE

■ తిరుపతి D.R.మహల్ రోడ్డు దగ్గర గ్రీన్ పార్క్ అపార్ట్‌మెంట్ నందు Block No:6, Flat No.203 Wood Work తో ఉత్తర ముఖంగల 1250 Sft గల త్రిబుల్ బెడ్‌రూం House అమ్మబడును. ✆ 9393620304. [T-77]

■ తిరుపతి-రేణిగుంట రోడ్డు నందు R.K.Hundai Showroom వెనుక ప్రదీప్తి రెసిడెన్సీలో 2 & 3 BHK Flats 5th Floor నందు అమ్మకమునకు కలవు. ✆ 96524 30332. [T-79]

PLOT FOR SALE

■ M.M.Homes & Developers వారి తిరుపతి రాయలచెరువు రోడ్డు Tuda అప్రూవల్ కలిగిన లీలాకృష్ణ గార్డెన్స్‌లో Plots అమ్మకమునకు కలవు.స్పాట్ రిజిస్ట్రేన్ బ్యాంక్ లోన్ సౌకర్యం కలదు. 9885188510, 9032875777. [T-2234]

TOLET

■ At Bairagipatteda, Tirupati, 2 BHK @ 7,500/ Month, 1000 Sqft, Godown @ 12,000/ Month, Petty Shop @ 4,000/ Month, Landlord Mobile: 8801521525. [T-97]

ASTROLOGY



■ ఈశ్వరి జ్యోతిర్వాస్తు కేంద్రం. లక్షజాతకాల పరిశోధనా సంస్థ, Since:1996 మీ ఇంటి వాస్తు మరియు మీ సమస్యలకు చక్కటి పరిష్కారము, పుట్టినతేది లేని వారికి కూడా చెప్పబడును.9848206616. [T-863269]

■ శ్రీ గురు బృందావన జ్యోతిష్యం. నమ్మండి నమ్మకపోండి ఇది నిజం. యంత్రాలు, మంత్రాలు, తంత్రాలు, మీ ఎటువంటి సమస్యలకైనా 9 రోజులలో పరిష్కారం చేయగలరు. Opp : సబ్ కలెక్టర్ ఆఫీసు, మదనపల్లి. ఫోన్ : 79000 76760. [V- 680259]


BEAUTY CARE



BEAUTICIAN COURSE

■ తిరుపతిలో 10th చదివిన యువతులకు బ్యూటీషియన్ కోర్సు నేర్పించబడను. కోర్సు పూర్తి కాగానే జాబ్ సెక్యూరిటీ కలదు. సంప్ర : 8328688757. [T-2276]

BUSINESS SERVICES



BUSINESS OFFER

■ శ్రీ మాధా క్యాండిల్స్ రోజుకు ఆదాయం రూ।। 2700 సంపాదించుకోవచ్చు. ముడి సరుకు మేమే ఇస్తాం. బై బ్యాక్ మేమే కోంటాం. నో చార్జెస్ సంప్ర: 7550173997, 7550173998 [C-852033]

■ నెలకు అధిక ఆదాయం. ప్లాస్టిక్ పరిశ్రమ - ప్లాస్టిక్ వస్తువులు తయారుచేయు మిషన్లు అమ్మకం. ముడిసరుకు ఇచ్చి తయారైన సరుకు కొంటాం. సంప్ర॥ రేవతి - 91339 44326 & 91339 39826. [R-169]

■ మైనపు వత్తులు తయారు చేసి రోజుకు రూ. 2700/- సంపాదించండి. ముడి సరుకు మేమే ఇస్తాం. కొంటాం. నో చార్జెస్.శ్రీ మాధా కేండిల్స్. Cont : 75501 73997/75501 73998. [V- 680261]

HEALTH CARE



WEIGHT LOSS

■ 5 వారాలలో డైట్ లేకుండా 8-10 KG ల బరువు, చేతులు, తొడలు, పొట్ట సైజు, మలబద్దకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పు లు తగ్గుతాయి. ఫోన్: 7207923770. [HA-14278]


TOURS & TRAVELS



యాత్రా స్పెషల్

■ తేది 2/9 గోవాటూర్ 3రో.4,500/-, 10/9, 14/9,18/9 కావేరి పుష్కరాలు 3రో. 3,500/- (తమిళనాడు), 18/9 కావేరిపుష్కరాలు5రో. 5,000/- (కర్ణాటక). InfiTurism, Tirupati, 7730810126. [T-845989]

■ రామ్మూర్తి యాత్రా స్పెషల్! కావేరి పుష్కరాల ప్రత్యేక యాత్ర. 11&14.09.2017 2రోజులు యాత్ర రూ.1550, శ్రీరంగం, చిదంబరం, కుంబకోణం.9441891921, 93962 43700. [T-2232]



■ తిరుపతి నందు టెలిబ్రాండ్ స్వంత ఆఫీసు కొరకు టెలికాలర్స్-10 (F) మరియు డెలివరీ చేయుటకు డెలివరి Boys-5 కావలెను. సంప్రదించండి: 9299992035. [T-845996]

■ తిరుపతి నవ్య డిజిటల్స్ నందు పనిచేయుటకు Photoshop, Premier, After Effects, Multimedia తెలిసిన లేడీస్ కావలెను. సంప్ర:9014488879, 9848088878. [T-863306]

■ తిరుపతిలో పనిచేయడానికి సెక్యూరిటీ గార్డ్స్, హౌస్ కీపింగ్ స్టాఫ్ మగవారు కావలెను. జీతం:6,000, 6,500, 7,000, Age: 18-45సం.లు.✆ 9032224442. [T-4090]

■ ప్రముఖ మెడికల్ డిస్ట్రిబ్యూటర్ నందు పనిచేయుటకు బాయ్స్ కావలెను.సంప్రదించండి: సాయి పవిత్ర మెడికల్స్, పెద్ద కాపువీధి, తిరుపతి,సెల్:93920 52555. [T-2275]

■ Wanted Teachers for Primary Maths, Hindi, Social & Higher English. వాచ్‌మెన్, ఆడ వంట మనిషి కావలెను, తిరుపతి, ✆ 82474 57565. [T-430]

■ తిరుపతి, చిత్తూరుజిల్లా నందు కాంట్రాక్ట్ Out Soursing Department Jobs కొరకు సంప్రదించండి : Sri Surya Services, Cell: 73290 64347. [T-2241]

■ ఇండియన్ గ్రూప్ ఆఫీసులో ట్రైనీ మేనేజర్స్‌గా జాబ్ చేయుటకు 10th/Inter/Degree/ITI, డిప్లొమా P/F అభ్యర్థులు కావలెను. ట్రైనింగ్‌లో నెలకు రూ.7000 to రూ. 9000, ట్రైనింగ్ తర్వాత 18000 (నో ఫీజ్) + ఫ్రీ రూం సెల్: 9652965528 [T-2278]

■ ప్రముఖ రియల్ ఎస్టేట్స్ నందు పనిచేయుటకు Tallyలో అనుభవం కల్గిన అకౌంటెంట్ కావలెను. & మార్కెటింగ్ చేయుటకు Sr. మార్కెటింగ్ మేనేజర్స్, ఎగ్జిక్యూటివ్స్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ కావలెను. ✆ 95810 24968. [T-2271]

■ తిరుపతి, బైరాగిపట్టెడ (ఆర్చ్ రోడ్డు) బ్యూటీపార్లర్ నందు పనిచేయుటకు బ్యూటీషియన్ (స్త్రీలు)కావలెను. ఆకర్షణీయమైన జీతం. సంప్ర : 9553454335 [T-2277]

■ తిరుపతి నగరంలోని Fitness Institute లో పనిచేయుటకు Receptionist, Yoga Teacher మరియు Hostel లో పనిచేయుటకు హాస్టల్ వార్డన్, కుక్ కావలెను. స్త్రీలకు మాత్రమే. 9515686264 [T-2709]

■ **A well reputed educational group** require exp.mktg executives for promotion of educational services in Rayalaseema Districts. Contact: 8008882480, 8008155508 (between 10am to 5pm). email: careershyd.edu@gmail.com [HA-19219]

■ ప్రభుత్వ సంస్థలందు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతిన పనిచేయుటకు అటెండర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్, వార్డ్ బాయ్స్, హౌస్‌కీపింగ్ సూపర్‌వైజర్స్, బ్యాంక్ టెల్లర్స్ కావలెను. 8897189845, 918249 7779, 91213 71129. [T-2283]

■ ఫోటో స్టూడియో, తిరుపతిలో పనిచేయుటకు 18-20 సం॥ మధ్య ఉత్సాహవంతులైన అమ్మాయిలు / అబ్బాయిలు కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 9701425835. [T-5256]

■ తిరుపతిలో పనిచేయుటకు 4 వీలర్ లైసెన్స్, అనుభవం ఉన్న డ్రైవర్ కావలెను. తిరుపతి వారు మాత్రమే అర్హులు. సెల్: 9032281045 [T-5252]

■ హెవీ లైసెన్స్ కల్గిన డ్రైవర్లు & క్లీనర్లు కావలెను. షాపులో పనిచేయుటకు వర్కర్లు కావలెను. తిరుపతి వారికి ప్రాధాన్యత. సంప్రదించండి : 9948465882. [T-5257]

■ S.V.డిఫెన్స్ అకాడమీ నందు పనిచేయుటకు వార్డెన్స్, కం.ఆపరేటర్, ఫిజిక్స్ & కెమిస్ట్రి జూనియర్ లెక్చరర్స్ కావలెను. సంప్రదించండి సెల్: 99639 00477. [T-2289]

■ తిరుపతి స్పీచ్ & హియరింగ్ సెంటర్ నందు పనిచేయుటకు డిగ్రీ/B.Ed/ నర్సింగ్ చదివిన వారు కావలెను. జీ:6000 పైన, కొంకా వీధి, తిరుపతి, ✆ 98490 85342. [T-2279]

■ తిరుపతిలోకల్ నందు కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ పద్ధతి ద్వారా సెక్యూరిటీ గార్డ్స్ (జీ:18,000), టెలికాలర్స్, సూపర్‌వైజర్స్ (జీ:10,000),జాబ్స్ కలవు. Q:SSC, ఎత్తు: 5'.7", A:32 Blow, 9000180616. [T-2280]

■ హైదరాబాద్, తాడిపత్రి, నెల్లూరు, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, బెంగుళూర్, రాయచూర్, బళ్లారి, చెన్నైలో జాబ్ చేయుటకు సెక్యూరిటీగార్డ్స్, Ex-సర్వీస్‌మెన్, స్టోర్ కీపర్స్, హౌస్ కీపింగ్ బాయ్స్ & గర్ల్స్ వెంటనే కావలెను. Q: 8th to డిగ్రీ. జీతం: 15,000/- + TA, DA, అలవెన్స్‌లు, O.T. అదనం. ఉచిత రూము, క్యాంటీన్ సౌకర్యం కలదు. సంప్రదించండి: 9652349508. [A-8498]

■ MLM లీడర్స్, డాక్టర్స్ & బ్యూటీషియన్స్, ఏజెంట్స్‌కి గొప్ప వ్యాపార అవకాశం. మొట్ట మొదటి పేటెంట్ (లీగల్ వ్యాపారం కలిగిన కంపెనీ) మన ఊరిలో ప్రారంభం. ✆ 72077 68999 [B-609473]

■ Srinivasa Agencies, తొండవాడ, తిరుపతి, చంద్రగిరి, రేణిగుంట నందు పనిచేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, కలెక్షన్ బాయ్స్, హెల్పర్స్, TATA ACE డ్రైవర్ కావలెను.రూం+ ఆకర్షణీయమైన జీతం కలదు. 8885506654. [T-5270]

■ బెంగుళూరు, Hyd, చెన్నై నందు ప్రముఖ MNC కంపెనీలలో MBA, MCA, B.Tech,M.Tech,Diploma, ITI వారికి జాబ్స్‌కలవు.✆ 7093976549. [T-2679]

■ తిరుపతి నందు ప్రభుత్వ మరియు ప్రైవేట్ సంస్థలందు పనిచేయుటకు చదువుకున్న పు/స్త్రీ అభ్యర్థులు కావలెను. జీ:7000-20,000. సంప్రదించండి: 91214 95234, 91213 71129. [T-2284]

■ Job Oriented Training Programme. 300 + Openings, Placements Guarantee at MNC Companies, Sal:12000-17000 P.M. Q:Any Degree, 8367031161,84660 70028. [T-99]

■ Wanted Soft Skills Trainers & HR Executives, Students Councillors, Admin Offiicers & Tele Callers, Sal: 10,000 - 20,000 P.M. ✆ 77949 49689. [T-98]

■ Wanted Experience Male Computer Operator for reputed Gas Agency, Tirupati Required MS Office Mandatory and 2 Wheeler must. 9394240010, 7674959604. [T-5271]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అన్నా.. నీ జాడేది?

- తిరుపతికి ఐదు క్యాంటీన్లు ప్రకటన
- స్థల పరిశీలించి రెండున్నరేళ్లు
- ఆచరణలో శూన్యం



నింగిలోన ధరలు.. రెక్కలు ముక్కలు చేసుకున్నా చాలీచాలని సంపాదన.. కడుపు నిండుగా భోజనం చేద్దామన్నా చేయలేని దుస్థితి పట్టణ ప్రాంతాల్లో పేదలది. వారి ఆకలి తీర్చడానికి ఎన్టీ రామారావు పేరతో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తామని ప్రకటనలు.. ఆ మేరకు ఫైళ్లపై సంతకాలు.. స్థలాల పరిశీలనలు.. మెనూ ప్రకటనలు.. అన్నీ చకచక జరిగిపోయాయి. అయినా అన్న క్యాంటీన్ల జాడ మాత్రం కనిపించడం లేదు.

తిరుపతి తుడా: అన్న క్యాంటీన్లు పెట్టి పేదల ఆకలి తీర్చుతానని 2014 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో చంద్రబాబు ఆర్భాటంగా ప్రకటించారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రోజున ఈ పథకానికి సంబంధించి తొలి ప్రాధాన్యతగా సంతకం కూడా చేశారు. అయితే ఆ తొలి సంతకం అపహాస్యమైంది. మూడేళ్లయినా పేదల ఆకలి తీరలేదు.

తక్కువ ధరలకే భోజనం

నగర ప్రాంతాల్లో మగ్గుతున్న పేదలకు రూ.5కే టిఫిన్, రూ.7.50కే మధ్యాహ్న భోజన పథకాన్ని తీసుకొస్తానని మాట ఇచ్చారు. ఈ మేరకు రాష్ట్ర మంత్రుల బృందం తమిళనాడుకెళ్లి అక్కడ అమలులో ఉన్న అమ్మ క్యాంటీన్లను పరిశీలించారు. అదే తరహాలో రాష్ట్రంలోని అన్ని నగరాల్లో అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. తిరుపతిలో మున్సిపల్ ఎన్నికలు ఉండవచ్చేనే ఉద్దేశంతో తొలుత తిరుపతిలో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రులు హడావుడి చేశారు. గత ఏడాది సెప్టెంబర్‌లో అప్పటి మంత్రులు నారాయణ, బొజ్జల గోపాకృష్ణారెడ్డి బృందంతో ఉన్నతాధికారులు అన్న క్యాంటీన్లపై చర్చించారు. తిరుపతి నగరానికి మూడు క్యాంటీన్‌లు మంజూరయ్యాయని మంత్రి నారాయణ చెప్పారు. తిరుపతికి మూడు క్యాంటీన్‌లు చాలవని, వీటి సంఖ్య ఐదుకు పెంచుతున్నట్టు అదే వేదికలో ప్రకటించారు. పేదలు ఎక్కువగా ఉండే శ్రీనివాసం, విష్ణునివాసం సముదాయాలు, బస్టాండ్, రుయా ఆస్పత్రి, నాలుగు కాళ్లమండపం ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. టీటీడీ సహాయం తీసుకుని వీలైతే మరిన్ని క్యాంటీన్‌లను ఏర్పాటు చేయనున్నట్టు తెలిపారు అయితే అవి ఆచరణకు నోచుకోలేదు. ఈ తతంగం జరిగి రెండున్నరేళ్లు అవుతున్నా క్యాంటీన్ల జాడ లేదు.


తమిళనాడులోని అమ్మక్యాంటీన్ (ఫైల్)

మెనూ ప్రకటన

అప్పట్లో అమరావతిలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి అన్న క్యాంటీన్ల మెనూను ప్రకటించారు. రూ. 5కే టిఫిన్‌గా ఇడ్లీ, పొంగల్, ఉప్మా అందించాలని నిర్ణయించినట్టు ప్రకటించారు. అలాగే రూ.7.50కే మధ్యాహ్న భోజనంలో పులిహోరా, సాంబారు రైస్, పెరుగన్నం పెడుతున్నట్టు తెలిపారు. రంగు రంగుల ఫొటోలతో ఈ మెనూ విడుదల చేశారు. దీనిపై విస్తృత ప్రచారం చేశారు. అంత హడావుడి చేసిన ప్రభుత్వం ఇప్పటికీ వీటి ఊసెత్తడంలేదు.

మొక్కల పరిరక్షణకు పటిష్ట చర్యలు


శ్రీనివాసులురెడ్డి

చిత్తూరు కార్పొరేషన్: జిల్లాలో మొక్కల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు సామాజిక వన విభాగం (సోషల్‌ఫారెస్టు) డీఎఫ్‌ఓ శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భక్తి భావంతో పాటు ఆలయాలు, వాటి ఆవరణల్లో పచ్చదనం పెంపునకు భక్తులకు మొక్కలు అందజేసి, వారితో నాటించనున్నట్లు తెలిపారు. సెప్టెంబర్‌లో కాణిపాకంలో వృక్షప్రసాదం కార్యక్రమం ప్రారంభిస్తామన్నారు. జిల్లాలోని అభివృద్ధి చెందిన 50 గ్రామాలను ఎంపిక చేసి, ఆయా పల్లెల్లో చెట్ల కింద బల్లలు ఏర్పాటు చేస్తామన్నారు. పిల్లలు ఆడుకునే మైదానాల్లో మొక్కల పెంపకం, సౌకర్యాల కల్పన, పెన్సింగ్ ఏర్పాటు చేస్తామన్నారు. ఇందుకు ఒక్కొక్క పంచాయతీకి రూ.50 వేలు వరకు ఖర్చు చేసే వెసులుబాటు ఉందన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఐదు మొక్కలు నాటి, సంరక్షించినట్లు వీఆర్‌ఓ, సంబంధిత అధికారుల వద్ద నుంచి ధ్రువీకరణ పత్రాలు తీసుకొచ్చిన 2 వేల మందికి తిరుపతిలోని నారాయణాద్రి ఆస్పత్రిలో రూ.2,500 విలువైన కార్డియాలజీ వైద్య పరీక్షలు ఉచితంగా చేయించనున్నమన్నారు. జిల్లాలో కోటి మొక్కలు పెంపకంలో భాగంగా 38 లక్షల మొక్కలు ప్రజలకు పంపిణీ చేయడానికి నివేదిక సిద్ధం చేసి, కలెక్టర్‌కు అందజేశామన్నారు. అలాగే 22 లక్షల మొక్కలు ఫారెస్టులో నాటుతామన్నారు. మిగిలిన మొక్కలు డీఆర్‌డీఏ, ప్రభుత్వ కార్యాలయాలకు, రైతులకు అందజేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

దళితులపై దాడులు హేయం


సమావేశంలో మాట్లాడుతున్న సుబ్బారావు

పుత్తూరు: స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లవుతున్నా ఇంకా దళితులపై దాడులు జరగడం హేయమని ఆంధ్రప్రదేశ్ దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్బారావు మండిపడ్డారు. మంగళవారం పట్టణంలోని ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి దళిత జాతిలో పుట్టాలని ఎవరు కోరుకుంటారంటూ చులకన చేసి మాట్లాడడం దారుణమన్నారు. మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులు శుభ్రంగా ఉండరు.. సరిగా చదువుకోరని హేళనగా మాట్లాడడం భావ్యం కాదన్నారు. ముఖ్యమంత్రి, మంత్రుల స్థాయి వ్యక్తులే దళిత జాతి గురించి హీనంగా మాట్లాడితే, దళితులకు రక్షణ ఎక్కడుంటుందని ఆయన ప్రశ్నించారు. కేంద్రంలో ఎన్డీఏ, రాష్ట్రంలో టీడీపీ ప్రభుత్వాలు అధికారంలోకి వచ్చిన తరువాత దళితులు, మైనార్టీలపై దాడులు పెరిగాయని అభిప్రాయపడ్డారు. సమావేశంలో నాయకులు డి.మహేష్, నాగరాజన్, లక్ష్మయ్య, కాళయ్య, ఉమాపతి, నాగరాజు, రఘు,బాలాజీరావు తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలపై నిర్లక్ష్యం వద్దు

చిత్తూరు రూరల్: అంగన్‌వాడీ కేంద్రాలపై నిర్లక్ష్యం వద్దని, అన్ని కేంద్రాల్లో మౌళిక సదుపాయాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని ఐసీడీఎస్ పీడీ లక్ష్మి ఆదేశించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం ఆమె సీడీపీఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కేంద్రాలకు వచ్చే పిల్లలకు మెరుగైన సదుపాయాలను కల్పించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ప్రతి కేంద్రంలోనూ కరెంటు, లైటు, ఫ్యాను, తాగు నీరు తదితర సౌకర్యాలు తప్పక ఉండాలన్నారు. ఇందుకు ఆయా పంచాయతీలోని 14వ ఆర్థిక సంఘం నిధుల నుంచి రూ. 5 వేల చొప్పున కేంద్రానికి ఖర్చు చేయాలని ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. ఈ విషయాన్ని సర్పంచులకు తెలియజేయాలన్నారు.

లింక్ సూపర్‌వైజర్ల పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు

చిత్తూరు రూరల్: ప్రభుత్వ ఆదేశాల మేరకు లింక్ సూపర్‌వైజర్ల పోస్టుల భర్తీకి స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం నుంచి ఇంటర్వ్యూలు నిర్వహించారు. జిల్లాలో 21 ప్రాజెక్టుల కింద 75 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఈ పోస్టులకు సీనియర్ అంగన్‌వాడీ కార్యకర్తలు 150 మంది పోటీ పడ్డారు. వీరికి ఐసీడీఎస్ కార్యాలయంలో కమిటీ ఇంటర్వ్యూలు నిర్వహించింది. అభ్యర్థుల పనితీరు, విద్యార్హత, తదితర పత్రాలను క్షుణంగా పరిశీలించింది. ఎంపికైన వారి వివరాలను బుధవారం వెల్లడించనున్నట్లు కమిటీ పేర్కొంది.

ఉద్యమం ఆగదు

చిత్తూరు సాక్షి: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్) రద్దు చేసే వరకు తమ ఉద్యమం ఆగదని రాష్ట్రోపాధ్యాయ సంఘం నాయకులు హెచ్చరించారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ ఎస్టీయూ ఆధ్వర్యంలో అనేక ఉద్యమాలు, ఆందోళన కార్యక్రమాలు చేశామన్నారు. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం దారుణమన్నారు. తమ ఉద్యమాలకు కంటితుడుపు చర్యగా రాష్ట్ర ప్రభుత్వం గ్రాట్యూటీ, ఫ్యామిలీ పెన్షన్ ఉత్తర్వులు విడుదల చేసిందని చెప్పారు. ఆ ఉత్తర్వులు కేవలం ఉపశమనం మాత్రమేనని, తమ ప్రధాన సమస్య సీపీఎస్ రద్దు చేయడమేనని తెలిపారు. ఉద్యోగులకు జీవన భద్రత లేకుండా చేసిన సీపీఎస్ విధానాన్ని ప్రభుత్వం పూర్తిగా రద్దు చేసేంతవరకు తమ ఉద్యమం ఆగదని ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి రమణప్ప అన్నారు. సెప్టెంబర్ 1న విజయవాడలో జరిగే మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షుడు సహదేవ నాయుడు కోరారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎస్టీయూ నాయకులు వజ్రవేలురెడ్డి, పోతంశెట్టి రమేష్, ఉపాధ్యాయ సంఘం నాయకులు రామచంద్ర, దేవరాజులరెడ్డి, వెంకటరత్నంనాయుడు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషకు అత్యంత ప్రాముఖ్యత ఇవ్వాలి

చిత్తూరుఎడ్యుకేషన్:

తెలుగువారందరూ తెలుగు భాషకు అత్యంత ప్రాముఖ్య తను ఇవ్వగలిగితే భాషను కాపాడుకోవచ్చని కలెక్టర్ పీఎస్.ప్రద్యుమ్న అన్నారు. తెలుగుభాషాదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం జిల్లా కేం ద్రంలోని జెడ్పీ సమావేశ మందిరంలో అధికారికంగా వేడుకలు నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తెలుగుభాషను గౌరవించాలని చెప్పారు. జిల్లాలో పలు పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల ఎదుట బోర్డులు తెలుగులో లేకపోవడం బాధాకరమన్నారు. ఇకపై ప్రతి చోటా బోర్డులు తెలుగులోనే ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. జిల్లాలో ప్రీస్కూల్ పేరుతో నడుస్తున్న పాఠశాలలు ఆ పేరును తొలగించి బాలబడి అనే పేరును తప్పనిసరిగా పెట్టేలా ఆదేశాలు త్వరలో జారీ చేస్తామని చెప్పారు. చిత్తూరు ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ తెలుగుకు గతంలో ఉన్న ప్రాధాన్యత నేడు లేదని విచారం వ్యక్తం చేశారు. పరభాష అయిన ఇంగ్లిషుపై పలువురు మక్కువ పెంచుకోవడం తోనే తెలుగు కనుమరుగవుతోందని చెప్పారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గీర్వాణి, నగర పాలక సంస్థ మేయర్ కటారి హేమలత తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు. అనంతరం వ్యాకరణ నాగమాలిక, నీతిపద్యాలు అనే పుస్తకాలను కలెక్టర్ ఆవిష్కరించారు. తెలుగు భాషాభిమానులైన రచయితలు, కవులు కట్టమంచి బాలకృష్ణారెడ్డి, సాతం నాగరాజు, హరికృష్ణారెడ్డి, శ్రీదేవి, అబ్దుల్ ఖాదర్, చంద్రశేఖర్ తదితరులను సత్కరించి, గిడుగు వెంకటరామమూర్తి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ –2 చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.


తెలుగుభాషాదినోత్సవ సభలో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రద్యుమ్న

శ్రీకృష్ణదేవరాయల పాలన ఓ 'సువర్ణాధ్యాయం'


మాట్లాడుతున్న ద్రవిడ వర్సిటీ మాజీ ఉపకులపతి అరుణాచలం

చిత్తూరురూరల్: దేశ చరిత్రలో శ్రీ కృష్ణదేవరాయల పాలన ఓ సువర్ణాధ్యాయమని ద్రవిడ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య పీవీ అరుణాచలం అన్నారు. స్థానిక రేణుక కల్యాణ మండపంలో మంగళవారం ప్రముఖ కవి మద్రిపూడి దేవేంద్రరావు నేతృత్వంలో 'శ్రీకృష్ణదేవరాయల సువర్ణపాలన వైభవం' పై జరిగిన జాతీయసదస్సులో ఆయన ప్రత్యేక అతిథిగా పాల్గొని, ప్రసంగించారు. రాయలు ద్రావిడ జాతికి ఇచ్చిన సాహితీ సంపద గు రించి ఎంత చెప్పిన తక్కువేనన్నారు. ప్రపంచ పర్యావరణవేత్త ఆచార్య ఎన్ఎన్ మూర్తి మాట్లాడుతూ చెరువులు, బావులను తవ్వించి వ్యవసాయభివృద్ధికి తోడ్పడి, వృక్ష సంపదకు రాయలు ఎంతో ప్రాధాన్యత నిచ్చారని చెప్పారు. మదరాసు వర్సిటీ తెలుగుశాఖ అధ్యక్షుడు ఆచార్య మాడభూషి సంపత్ కుమార్ మాట్లాడుతూ సంస్కృతి, సాహిత్యానికి పట్టాభిషేకం చేసిన సాహితీ సమరాంగణ చక్రవర్తిగా రాయలు వినుతికెక్కారని కొనియాడారు. అనంతరం 54 మందికి శ్రీకృష్ణదేవరాయ జాతీయ, రాష్ట్రీయ పురస్కారాలను మద్రిపూడి దేవేంద్రరావు అందజేశారు. అలాగే 200 మందికి విద్యార్థులకు ఉత్తమ విద్యార్థి ప్రశంసాపత్రాలను ప్రదానం చేశారు. వైఎస్సార్ ఆత్మీయ అవార్డు, వైఎస్సార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలుగు వైభవం పేరిట ముద్రించిన పుస్తకాన్ని అందజేశారు. రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మాజీ సంచాలకులు చంద్రశేఖర్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత నారాయణస్వామి, గిరిబాబు, వెంకటేష్, జ్యోతిశ్వరీ దేవి, శ్రీధర్‌రెడ్డి, రఘునాథరెడ్డి, అరుణాచలం, మూర్తి, సంపత్‌కుమార్, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

నదుల పరిరక్షణపై అవగాహన సదస్సు



ఫోన్ సంఖ్య ఆకృతిలో విద్యార్థుల ప్రదర్శన

చిత్తూరు ఎడ్యుకేషన్: నగరంలోని మిట్టూరులో ఉన్న విశ్వం పాఠశాలలో మంగళవారం నదుల రక్షణ – భారత సంరక్షణ అనే అంశంపై ఇషా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు జరిగింది. పాఠశాల నిర్వాహకులు జయచంద్రారెడ్డి, చిట్టిబాబు మాట్లాడుతూ నీటి ఎద్దడి, నీటి కాలుష్యం నివారణ కోసం నదులను పరిరక్షించుకోవాలన్నారు. నదుల సంరక్షణ కోసం చేపట్టిన మిస్డ్‌కాల్ నంబర్ ఆకారంలో ప్రదర్శన నిర్వహించారు. నదులను కాపాడడానికి చేపట్టిన ఓటింగ్‌లో పాల్గొనే వారు 8000980009 నంబర్‌కు మిస్డ్‌కాల్ ఇవ్వాలని పిలుపునిచ్చారు.

ఇన్‌వాయిస్‌తోనే వస్తువులు విక్రయించాలి

చిత్తూరు కార్పొరేషన్: ఇన్‌వాయిస్ డిటైల్స్‌తోనే డీలర్లు వస్తువులను విక్రయించాలని వాణిజ్యపన్నులశాఖ జేసీ ఓంకార్‌రెడ్డి తెలిపారు. వాహనాల ద్వారా పలు ప్రాంతాల్లో వస్తువులను విక్రయించేవారు తప్పకుండా ఇన్‌వాయిస్ డిటైల్స్ కలిగి ఉండాలన్నారు. వ్యాపారులు జీఎస్టీ బిల్లు ఇవ్వకుండా పన్ను వేయడానికి వీలు లేదన్నారు. వినియోగదారులు జీఎస్టీ పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతి నెలా 20వ తేదీలోగా కచ్చితంగా ట్యాక్స్ రిట్నర్స్ చేయాలని లేకపోతే రోజు ఇంట్రస్ట్ (వడ్డీ) రూ.200 లెక్కన, సంవత్సరానికి 18శాతం వడ్డీ పడుతుందని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది వెహికల్ చెక్ చేస్తూ వ్యాపారులకు పలు సూచనలు చేస్తున్నట్లు వివరించారు.

దరఖాస్తుల సమర్పణలో గిరిజనుల కష్టాలు

చిత్తూరు ఎడ్యుకేషన్: ఎస్టీ కార్పొరేషన్ ద్వారా గిరిజనులకు స్వయం ఉపాధి పథకం కింద యూనిట్లు మంజూరు చేస్తున్నారని జిల్లా యానాది ఉద్యోగుల సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రఘురామ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజనులు ఉపాధి పథకాలను వినియోగించుకోవడానికి బయోడేటా పూర్తి చేసి సంబంధిత మండల ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్‌తో సంతకాలు చేయించుకుని రావాలని జిల్లా అధికారులు ఆదేశించినట్లు చెప్పారు. అయితే దరఖాస్తు ఫారాలపై రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంతకాలు చేయడం లేదని, వాటితో తమకు సంబంధం లేదని చెబుతున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తులు సమర్పించడానికి 30 చివరితేదీ కావడంతో చాలా మంది గిరిజనులు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని వాపోయారు. ఉన్నతాధికారులు న్యాయం చేయాలని కోరారు.

సీతమ్స్‌లో ఆండ్రాయిడ్ శిక్షణ తరగతులు

చిత్తూరు ఎడ్యుకేషన్: నగరంలోని సీతమ్స్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతున్న సీఎస్ఈ విభాగం విద్యార్థులకు ఆండ్రాయిడ్ డెవలప్‌మెంట్ శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు ఆ కళాశాల ప్రిన్సిపల్ రమేష్‌కుమార్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మంగళవారం తమ కళాశాలలో శిక్షణ తరగతులు మొదటి దశ 30వ తేదీ వరకు ఉంటుందన్నారు. రెండవ దశ అక్టోబర్ 5 నుంచి 7వతేదీ వరకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ద్వారా జరుగుతాయన్నారు. ఆండ్రాయిడ్ స్టూడియో సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి సొంతంగా అప్లికేషన్‌ను రూపొందించే మెళుకువలను తెలుసుకోవచ్చునన్నారు. వైస్ ప్రిన్సిపల్ మైనుద్దీన్ సుల్తాన్, సీఎస్ఈ విభాగం హెచ్ఓడీ శ్రీరామన్ తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

గుడిపాల: విద్యార్థులకు మెరుగైన భోజనం అందించాలని మండల విద్యాశాఖాధికారి రామ్‌నాయక్ తెలిపారు. మండలంలోని అడవిచేను ప్రాథమిక పాఠశాలను ఆయన మంగళవారం తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయుడు సూరిబాబు ఉన్నారు.

పంచాయతీల నుంచి పైసావసూల్

- అధికారుల అద్దె వాహనాలకు పంచాయతీ నిధులు
- లబోదిబోమంటున్న సర్పంచులు



చిత్తూరు కార్పొరేషన్: అరకొర తాగునీటి సరఫరా, అధ్వాన పారిశుద్ధ్యం, అంతటాలేని అంతర్గత రోడ్లు, కంపుకొడుతున్న మురుగునీటి వ్యవస్థ, వెలగని వీధిదీపాలు, అందని పింఛన్లు, కట్టలేని కరెంటు బిల్లులు, అందరికీ అందని గృహాలు, బియ్యం తప్ప మరేమీ ఇవ్వలేని రేషన్ వ్యవస్థ...ఇలా సాగుతోంది గ్రామపంచాయతీల పరిపాలన. అత్తెసరు నిధులు అంతంతమాత్రం అభివృద్ధి ఉన్నవేళ పంచాయతీల పై మరోభారం మోపుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అదేంటంటే ఇక నుంచి పంచాయతీ డివిజనల్ అధికారులు తిరిగే అద్దె వాహనాలకు పంచాయతీల నుంచే నిధులు సమాకూర్చు కోవాలి. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న వివిధ రకాల సర్వేలు.. సీజనల్ వ్యాధుల పట్ల తీసుకుంటున్న చర్యలు వగైరాలను అధికారులు పరిశీలించాల్సి ఉంటుంది.

ఒక్కో డివిజన్ పరిధిలో 300 నుంచి 400 పంచాయతీలు ఉంటాయి. ఆయా గ్రామాలకు తిరగాల్సిన భారాన్ని పంచాయతీలే భరించాలన్నది సర్కారు మాట. అయితే ఇప్పటికే నిధులు లేక, ఉన్నవి సరిపోక ఇబ్బందిపడుతున్న తాము ఈ అధిక భారాన్ని మోయలేమని సర్పంచులు అంటున్నారు. అదే కుదరదు ఉన్నంతలో.. వాహనాలకు అద్దెలు చెల్లించాల్సిందేనని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో మొత్తం 66 మండలాల్లో 1,363 పంచాయతీలు ఉన్నాయి. ఇందులో చిత్తూరు 20, తిరుపతిలో 14 మండలాలు ఉండగా ఎక్కువగా మదనపల్లెలో 32 మండలాలు ఉంది. చిత్తూరులోని డీపీఓ తిరుపతిలోని డీఎల్‌పీఓకు ప్రభుత్వ వాహనాలు ఉండగా మదనపల్లె డీఎల్‌పీఓ అద్దె వాహనం ఉంది. దీంతో మండలాలు ఎక్కువగా ఉండటంతో ఆమె గ్రామ పర్యటనకు అయ్యే వాహన రాకపోకల ఖర్చు పంచాయతీలు చెల్లించాల్సి ఉంటుంది.

నెలకు రూ.24 వేలు చొప్పున వాహనానికి చెల్లించే విధంగా ఆదేశాలు జారీచేశారు. వీటిని ప్రతి ఆరునెలలకొసారి చెల్లిస్తామని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి ఆగస్టు వరకు రూ.1.20 లక్షలు రాబడుతున్నారు. వీటిని ఆదాయం ఉండే పంచాయతీల నుంచి సేకరించామని అధికారులకు తెలిపారు.

జిల్లాలోనే ఎక్కువగా మదనపల్లెలో 32 మండలాలు 512 పంచాయతీలు ఉన్నాయి. అధికారులకు ఎక్కువ సమయంలో పర్యటించడానికే కేటాయించాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో బిల్లులు తడిసి మోపెడవుతున్నాయి.

స్థానికుల కోసమే..

మేం తిరిగేది కూడా పంచాయతీ అక్కడ ప్రజల కోసమే కాబట్టి వాహనాల అద్దెలు పంచాయతీల నుంచే తీసుకోవాల్సి ఉంది. ఆదాయముండే పంచాయతీల నుంచే అద్దెలు తీసుకోవాలని చెప్పారు. గత ఆరునెలలుగా పెండింగ్‌లో ఉన్న మొత్తం మంజూరు చేయాలని అధికారులను కోరాం. వారు సానుకూలంగా స్పందించారు.

– లక్ష్మి, డీఎల్‌పీఓ, మదనపల్లె

పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు

సాక్షి, చిత్తూరు: జిల్లాలో నిర్మాణ దశలో ఉన్న భారీ పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులివ్వాలని కలెక్టర్ ప్రద్యుమ్న పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు. మంగళవారం రాత్రి కలెక్టరేట్‌లో ఆ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. తొట్టంబేడు వద్ద ఏర్పాటు చేయనున్న సిరామిక్ పరిశ్రమల క్లస్టర్ సముదాయానికి నీరు సరఫరా చేయాల్సిందిగా ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చాయన్నారు. కుప్పంలో లెదర్ పరిశ్రమలకు అవసరమైన కామన్ ఫెసిలిటి సెంటర్ (సీఎఫ్‌సీ)కు రూ.6.5 కోట్లకు గాను ప్రభుత్వం రూ.1.87 కోట్లు విడుదల చేసిందన్నారు. స్టాండప్ ఇండియా కింద 500 మందికి అనుమతి పత్రాలు ఇవ్వడానికి చర్యలు చేపట్టామన్నారు. జిల్లాలో పనిచేస్తున్న వివిధ పరిశ్రమలకు రూ.3.5 కోట్ల మేర వివిధ రాయితీలు మంజూరైనట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ అనిల్‌కుమార్‌రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ షఫి అహమ్మద్, నగర పాలక సంస్థ కమిషనర్ బాలసుబ్రమణ్యం, సాంఘిక సంక్షేమ శాఖ జేడీ విజయకుమార్ పాల్గొన్నారు.

తెలుగుపై మమకారం పెంచుకోవాలి

గుడిపాల: తెలుగుభాషాపై ప్రతి ఒక్కరికీ మమకారం పెంచాలని ఆంధ్ర ఉపన్యాసకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ అర్జున్ తెలిపారు. తెలుగుభాషా ఉన్నతికి వ్యవహారిక భాషా అభ్యున్నతికి నిర్విరామ కృషిచేసిన గిడుగు రామ్మూర్తి 154వ జయంతి సందర్భంగా సీఎన్ఆర్ కళాశాలలో వ్యవస్థాపక కార్యదర్శి లోకేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాల కోసం నిరాహార దీక్షచేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు కీర్తి అజరామరం అన్నారు.

సీకే కేసు 14కు వాయిదా

చిత్తూరు అర్బన్: చిత్తూరు మాజీ ఎమ్మెల్యే సీకే బాబుపై జరిగిన హత్యాయత్నం కేసు విచారణను సెప్టెంబరు 14కు వాయిదా వేస్తూ న్యాయమూర్తి కపర్తి ఆదేశాలు జారీ చేసింది. 2007లో సీకే బాబు లక్ష్యంగా జరిగిన మందుపాతర దాడి కేసు విచారణకు నిందితులుగా ఉన్న ప్రవీణ్ తదితరులు మంగళవారం న్యాయస్థానానికి హాజరయ్యారు.

విద్యార్థుల్లో నైపుణాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ



గుడిపాలలో శిక్షణ ఇస్తున్న ప్రాజెక్టు డైరెక్టర్ లోకనాథం



చిత్తూరులోని విజయం కళాశాలలో..

గుడిపాల: విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచేందుకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించినట్లు సీఎన్ఆర్ కళాశాల అధినేత లోకేష్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ క్లాసులు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ శిక్షణ కార్యక్రమం కింద తమ కళాశాల ఎంపిక కావడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. విద్యార్థులకు వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులు, బీమా సంస్థలు, సాఫ్ట్‌వేర్ సంస్థల్లో ఉపాధిని పొందే ప్రణాళికను ప్రాజెక్ట్ డైరెక్టర్ లోకనాథం వివరించారు. ప్రిన్సిపల్ రామచంద్ర, అధ్యాపకులు రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

విజయం కళాశాలలో..

చిత్తూరు ఎడ్యుకేషన్: డిగ్రీ అనంతరం ప్రైవేటు, బ్యాంకింగ్ రంగాల్లో సులువుగా ఉద్యోగాలు పొందడానికి కావాల్సిన మెళుకువల కోసం శిక్షణ ఇవ్వడం జరిగిందని విజయం కళాశాల కరస్పాండెంట్ తేజోమూర్తి అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాలలో ఈనెల 28, 29 తేదీల్లో ఏపీఎస్ఎస్ డీసీ ఆధ్వర్యంలో శిక్షణ కల్పించి విద్యార్థులకు పలు సూచనలు ఇవ్వడం జరిగిందని తెలిపారు. ప్రాజెక్టు డైరెక్టర్ లోకనాథం, అధ్యాపకులు జగదీష్, చిన్నబ్బరెడ్డి, చంద్రమౌళి పాల్గొన్నారు.

విజేత కళాశాలలో..

చిత్తూరు ఎడ్యుకేషన్: విద్యార్థులు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణలో పాల్గొనడం వల్ల ఉపాధి అవకాశాలు మెండుగా ఉంటాయని విజేత కళాశాల నిర్వాహకులు హేమచంద్ర నాయుడు, గోవిందరాజులు అన్నారు. వారు మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు రెండు రోజుల పాటు స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు చెప్పారు. విద్యతో పాటు వృత్తి నైపుణ్యాలపై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలని వారు సూచించారు. కార్యక్రమంలో ట్రైనింగ్ కో–ఆర్డినేటర్ పవన్‌కుమార్, అకడమిక్ డైరెక్టర్ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

వెండితెర	తెలుగు/తమిళం
విజయలక్ష్మి	– నేనే రాజు నేనే మంత్రి
శ్రీగురునాథ	– ఫిదా
రాఘవ	– లై
దేవి	– ఆనబెల్ క్రియేషన్
చాణుక్య	– ఆనందోబ్రహ్మ
ఎంఎస్ఆర్	– జయ జానకి నాయక
ఆనంద	– భైరవ (త)
వెంకటేశ్వర	– పొదువాగ యన్ మనసు తంగం (త)

తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాలు చేసిన కేసు?



కొప్పుల మల్లేశం
అసిస్టెంట్ ప్రొఫెసర్,
ప్రభుత్వ కళాశాల.

జనరల్ స్టడీస్
ఇండియన్ పాలిటీ
ప్రత్యేకం

మాదిరి ప్రశ్నలు

1. స్వాతంత్ర్యానంతరం తొలి భాషాప్రయుక్త రాష్ట్రం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1948 2) 1953
3) 1955 4) 1956

2. భారత్, బ్రిటిష్ రాజ్యాంగాల్లో ఉండే సాధారణ అంశాలు ఏవి?
ఎ) సమన్యాయ పాలన
బి) ఏక పౌరసత్వం
సి) డాక్ట్రిన్ ఆఫ్ ప్లెజర్
డి) తాత్కాలిక సభాధ్యక్షుడు
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, బి, డి 4) ఎ, బి, సి, డి

3. జమ్ము-కశ్మీర్ రాష్ట్రానికి సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?
1) అసెంబ్లీ పదవీ కాలం ఆరేళ్లు
2) గవర్నర్ కనీస వయసు 30 ఏళ్లు
3) విధాన పరిషత్ సభ్యుల సంఖ్య - 36
4) తొలిసారి రాష్ట్రపతి పాలన - 1984

4. భారతదేశంలో ప్రధానమంత్రి అధికారం కింద పేర్కొన్న ఏ సందర్భంలో బలహీనమవుతుంది?
1) సంకీర్ణ ప్రభుత్వం వల్ల
2) పార్లమెంటరీ ప్రభుత్వం వల్ల
3) ఏక పార్టీ ఆధిపత్యం వల్ల
4) అత్యవసర అధికారాల వల్ల

5. భారత రాజ్యాంగం ప్రకారం, బలహీన వర్గాలకు విద్యా, ఉద్యోగాల్లో రిజర్వేషన్లు అనేవి..?
1) ఆదేశిక సూత్రాలు
2) సంక్షేమ సూత్రాలు
3) ప్రాథమిక హక్కులు
4) పౌరహక్కులు

6. భారతదేశంలో 'నిర్ణయీకరణ'కు అత్యున్నత వేదిక ఏది?
1) సుప్రీంకోర్టు
2) పార్లమెంట్ 3) రాజకీయ పార్టీలు
4) గ్రామసభ

7. భారత పార్లమెంట్‌ను రాష్ట్రపతి 'ప్రోరోగ్' చేస్తారు. దీని అర్థం?
1) లోక్‌సభను రద్దు చేయడం
2) పార్లమెంట్‌ను సమావేశ పరచడం
3) పార్లమెంట్ సమావేశాలను ముగించడం
4) పార్లమెంట్‌ను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించడం

8. రాజ్యాంగంలోని ఏ ఆర్టికల్ ప్రకారం, రాజ్యాంగాన్ని వ్యాఖ్యానించే అధికారం సుప్రీంకోర్టుకు ఉంది?
1) 142 2) 144
3) 146 4) 147

9. భారత రాజ్యాంగంలో 'పీఠిక' అనేది?
1) షెడ్యూళ్లలో అంతర్భాగం
2) భాగాల్లో అంతర్భాగం
3) ఆర్టికళ్లలో అంతర్భాగం
4) రాజ్యాంగంలో ప్రత్యేకంగా ఉండే అంతర్భాగం

10. దేశంలో అతిపెద్ద హైకోర్టు 'అలహాబాద్ హైకోర్టు' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1866 2) 1871
3) 1884 4) 1862

11. రాష్ట్ర స్థాయిలో విధాన సభ ఆమోదించిన సాధారణ బిల్లును విధాన పరిషత్ గరిష్ఠంగా ఎంతకాలం జాప్యం చేయగలుగుతుంది?
1) ఒక నెల 2) మూడు నెలలు
3) నాలుగు నెలలు 4) ఆరు నెలలు

12. మండల సంఘాలు (జోనల్ కౌన్సిల్స్) అనేవి?
1) రాజ్యాంగబద్ధమైనవి
2) సలహా సంఘాలు
3) కార్య నిర్వాహక సంస్థలు
4) శాసనపర సంస్థలు

13. రాజ్యాంగ సవరణ మొదటగా ఎక్కడ నుంచి ప్రారంభమవుతుంది?
1) రాజ్యసభలో 2) లోక్‌సభలో
3) రాజ్యసభలో లేదా లోక్‌సభలో
4) రాజ్యసభలో, లోక్‌సభలో లేదా రాష్ట్ర శాసనసభలో

14. జాతీయ వేతన సవరణ కమిషన్ మొదటి చైర్మన్ ఎవరు?
1) రవీంద్ర వర్మ
2) వి.టి. కృష్ణమాచారి
3) ఎస్.ఎన్. ముఖర్జీ
4) వరదాచారి అయ్యర్

15. కింది వాటిలో నిర్ణీత కాల పరిమితి లేని పదవి ఏది?
1) అటార్నీ జనరల్
2) యూపీఎస్సీ చైర్మన్
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) ప్రధాన ఎన్నికల కమిషనర్

16. జిల్లా కలెక్టర్ ఏ శాఖ పరిధిలోకి వస్తాడు?
1) రెవెన్యూ 2) ఫైనాన్స్
3) ప్రణాళిక శాఖ
4) సాధారణ పరిపాలన శాఖ

17. కింది వాటిలో ప్రాథమిక హక్కు ఏది?
1) ఎస్సీ, ఎస్టీలకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు
2) ఎస్సీ, ఎస్టీలకు లోక్‌సభ, అసెంబ్లీల్లో రిజర్వేషన్లు
3) ఎస్సీ, ఎస్టీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు
4) పైవన్నీ

18. కేంద్ర, రాష్ట్రాల సంబంధాల పునఃపరిశీలనకు ఎం.ఎం. పూంచీ కమిషన్‌ను వేసిన ప్రధాని ఎవరు?
1) అటల్ బిహారీ వాజ్‌పేయి
2) మన్మోహన్ సింగ్
3) వి.పి. సింగ్ 4) దేవెగౌడ

19. కింది వారిలో 1966లో తాష్కెంట్ ఒప్పందం పై సంతకాలు చేసిందెవరు?
1) ఎల్.బి. శాస్త్రి, జుల్ఫికర్ అలీభుట్టో
2) ఎల్.బి. శాస్త్రి, అయూబ్ ఖాన్
3) ఇందిరాగాంధీ, జుల్ఫికర్ అలీ భుట్టో
4) ఇందిరాగాంధీ, అయూబ్ ఖాన్

20. లోక్‌సభకు తొలిసారి 'హంగ్' ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1977 2) 1971
3) 1989 4) 1991

21. కింది వాటిలో హైకోర్టు లేని నగరం ఏది?
1) రాంచీ 2) బిలాస్‌పూర్
3) డెహ్రాడూన్ 4) అహ్మదాబాద్

22. 'ఆపరేషన్ విజయ్' ద్వారా భారత్‌లో విలీనమైన రాష్ట్రం?
1) పుదుచ్చేరి 2) సిక్కిం
3) గోవా 4) జమ్ము-కశ్మీర్

23. కింది వారిలో భారత్‌లో వైస్రాయ్, గవర్నర్ జనరల్‌గా పనిచేసిన వారెవరు?
1) లార్డ్ కానింగ్, లార్డ్ రీడింగ్
2) లార్డ్ కానింగ్, మౌంట్ బాటెన్
3) మౌంట్ బాటెన్, లార్డ్ రీడింగ్
4) లార్డ్ వెల్లింగ్టన్, లార్డ్ మెకాలే

24. కొంతమంది విధాన పరిషత్ సభ్యులను విధాన సభ సభ్యులు ఎన్నుకునే విధానాన్ని ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
1) జర్మనీ 2) దక్షిణాఫ్రికా
3) నార్వే 4) ఫ్రాన్స్

25. రాజ్యాంగాన్ని అధికారికంగా హిందీ, అరబిక్ భాషల్లోకి తర్జుమా చేసిన సంవత్సరాలు వరుసగా?
1) 1987, 2007 2) 1987, 2014
3) 1997, 2014 4) 1997, 2007

26. 1946లో భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం దేని ప్రకారం ఏర్పడింది?
1) రాజాజీ ఫార్ములా
2) వేవెల్ ప్లాన్
3) కేబినెట్ మిషన్ ప్లాన్
4) మౌంట్ బాటెన్ ప్లాన్

27. "Constitution Government in India" గ్రంథ రచయిత ఎవరు?
1) బార్కర్ 2) గ్రాన్‌విల్ ఆస్టిన్
3) జె.ఆర్. శివాక్ 4) ఎం.వి. పైలీ

28. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసు నిబంధనలను తెలిపే ఆర్టికల్ ఏది?
1) 307 2) 309
3) 314 4) 317

29. కొత్తగా ఒక రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే సవరించాల్సిన షెడ్యూళ్లు ఏవి?
1) 1, 2 2) 1, 3
3) 1, 4 4) 1

30. భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో ఉన్న 22 భాషల్లో కింది వాటిలో లేని భాషలు?
1) ఇంగ్లిష్, రాజస్థానీ
2) కశ్మీరీ, ఉర్దూ
3) సంస్కృతం, కొంకణి
4) డోగ్రీ, సంతాలీ

31. భారత రాజ్యాంగంలో అంతర్రాష్ట్ర వ్యాపారం గురించి ఏ భాగంలో పేర్కొన్నారు?
1) 12 2) 13
3) 14 4) 15

32. రాజకీయ పార్టీలు, అవి ఏర్పడిన సంవత్సరాల సరైన వరస క్రమం ఏది?
ఎ) డి.ఎం.కె బి) అకాలీదళ్
సి) శివసేన డి) నేషనల్ కాన్ఫరెన్స్
1) బి, సి, ఎ, డి 2) ఎ, బి, డి, సి
3) బి, డి, ఎ, సి 4) బి, ఎ, సి

33. కింద పేర్కొన్న ఏయే సంవత్సరాల్లో మనదేశం అణు ప్రయోగం నిర్వహించింది?
1) 1974, 1996 2) 1976, 1996
3) 1974, 1998 4) 1976, 1998

34. ఆర్టికళ్లకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) బిరుదుల నిషేధం – ఆర్టికల్ 18
2) బాల కార్మిక వ్యవస్థ నిషేధం – ఆర్టికల్ 23
3) మద్యపాన నిషేధం – ఆర్టికల్ 47
4) వివక్షత నిషేధం – ఆర్టికల్ 15

35. భారత రాష్ట్రపతికి ఏ బిల్లుల విషయంలో నిరపేక్ష వీటో అధికారం ఉంటుంది?
1) పబ్లిక్ బిల్లులు
2) ప్రైవేట్ బిల్లులు 3) సాధారణ బిల్లులు
4) పైవన్నీ

36. 'పోటా' బిల్లు విషయంలో పార్లమెంట్ ఉభయ సభల సంయుక్త సమావేశానికి అధ్యక్షత వహించిన వారెవరు?
1) జి.ఎం.సి. బాలయోగి
2) పి.ఎ. సంగ్మా 3) పి.ఎం. సయీద్
4) మనోహర్ జోషి

37. ఆర్టికల్ 360 ప్రకారం, రాష్ట్రపతి విధించే ఆర్థిక అత్యవసర పరిస్థితి గరిష్ఠ కాల పరిమితి?
1) ఏడాది 2) రెండేళ్లు
3) మూడేళ్లు 4) అనిశ్చితం

38. అతి ఎక్కువ వయసులో భారత ప్రధాని అయిన వ్యక్తి?
1) చరణ్‌సింగ్ 2) మొరార్జీ దేశాయ్
3) అటల్ బిహారీ వాజ్‌పేయి
4) చంద్రశేఖర్

39. "A Foreign Policy of India" పుస్తక రచయిత ఎవరు?
1) ఐ.కె. గుజ్రాల్ 2) వి.పి. సింగ్
3) జవహర్ లాల్ నెహ్రూ
4) దేవెగౌడ

40. మైనారిటీ ప్రభుత్వం అంటే?
1) మైనారిటీలకు ప్రాధాన్యం ఇచ్చేది
2) మైనారిటీలు అధికారం చేపట్టడం
3) సాధారణ మెజారిటీ కూడా లేని ప్రభుత్వం
4) సంకీర్ణ ప్రభుత్వానికి మరోపేరు

41. కింది వాటిలో ఇప్పటి వరకు తెలుగువారు చేపట్టని పదవులు ఏవి?
ఎ) లోక్‌సభ స్పీకర్
బి) సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
సి) ఉపరాష్ట్రపతి
డి) ఉప ప్రధానమంత్రి
1) బి, డి 2) ఎ, బి
3) ఎ, డి 4) డి

42. పార్లమెంట్‌లో నిర్వహించే 'జీరో అవర్'ను ఏ సంవత్సరం నుంచి ప్రత్యక్ష ప్రసారం చేస్తున్నారు?
1) 1994 2) 2004
3) 2008 4) 2010

43. పండిట్ గోవింద్ వల్లభ్ పంత్ పేరుతో ఇచ్చే 'ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు' పొందిన ఏకైక మహిళ ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మీరాకుమార్
3) సుమిత్రా మహాజన్
4) సుష్మా స్వరాజ్

44. ప్రత్యేక సెలవుతో కూడుకున్న వివాదాల (SLP) గురించి తెలిపే ఆర్టికల్ ఏది?
1) 134 2) 136
3) 137 4) 138

45. తొలి రాజ్యాంగ సవరణ చట్టాన్ని సవాల్ చేసిన కేసు?
1) చంపకం దొరై రాజన్ కేసు
2) ఎ.కె. గోపాలన్ కేసు
3) బెలా బెనర్జీ కేసు
4) శంకరీ ప్రసాద్ కేసు

46. 'మంత్రాలయం' అని ఏ రాష్ట్ర సచివాలయ భవనాన్ని పిలుస్తారు?
1) మధ్యప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఉత్తరప్రదేశ్

47. 'ఉన్నత విద్యా పరిశోధన' ఏ జాబితాలోని అంశం?
1) కేంద్ర జాబితా 2) రాష్ట్ర జాబితా
3) ఉమ్మడి జాబితా 4) అవశిష్ట అంశం

48. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) నివేదిక 'శవపరీక్ష' లాంటిదని విమర్శించిన వారెవరు?
1) వి.కె. షుంగ్లూ 2) పాల్ ఆపిల్ బీ
3) సి.జి. సోమయ్య
4) ఎం.పి. శర్మ

49. స్థానిక సంస్థల్లో మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించిన తొలి రాష్ట్రం ఏది?
1) రాజస్థాన్ 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) బిహార్

50. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ ఏ సంవత్సరంలో అమల్లోకి వచ్చింది?
1) 2010 2) 2011
3) 2012 4) 2013

సమాధానాలు

1) 2	2) 2	3) 4	4) 1	5) 3
6) 2	7) 3	8) 4	9) 4	10) 1
11) 3	12) 2	13) 3	14) 4	15) 1
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 3	22) 3	23) 2	24) 3	25) 2
26) 3	27) 4	28) 2	29) 3	30) 1
31) 2	32) 3	33) 3	34) 2	35) 2
36) 3	37) 4	38) 2	39) 1	40) 3
41) 4	42) 2	43) 4	44) 2	45) 4
46) 2	47) 1	48) 2	49) 4	50) 3

Who is the new Chief Justice of India?



N. Vijayender Reddy
Subject Expert, Hyderabad.

GENERAL AWARENESS

1. Union Home Minister Rajnath Singh attended a meeting of the Shanghai Cooperation Organization (SCO) on disaster prevention and relief held in August 2017 in Cholpon Ata, a resort town in:
1) Kazakhstan 2) Tajikistan
3) Kyrgyzstan 4) Uzbekistan
5) None of these

2. Who was sworn in as the 45th Chief Justice of India on August 28, 2017?
(He succeeded Justice J.S. Khehar)
1) Justice Deepak Gupta
2) Justice Dipak Misra
3) Justice Arun Mishra
4) Justice Ranjan Gogoi
5) Justice Kurian Joseph

3. Who won the 2017 Mark Twain Prize for American Humor?
(It is awarded by the John F. Kennedy Center for the Performing Arts)
1) Bill Murray
2) Eddie Murphy
3) David Letterman
4) Neil Simon
5) None of these

4. Where was the 2017 Global Platform for Disaster Risk Reduction held?
1) Geneva, Switzerland
2) New York, USA
3) Cancun, Mexico
4) Havana, Cuba
5) Nairobi, Kenya

5. Prime Minister Narendra Modi laid the foundation stone of the Indian Agricultural Research Institute (IARI) on May 26, 2017 at Gogamukh in:
1) Bihar
2) Odisha 3) West Bengal
4) Assam
5) Arunachal Pradesh

6. Who was the winner of the first ever genderless award at the MTV Movie & TV Awards in May 2017?
1) Emma Stone
2) Megan Fox
3) Emma Watson
4) Anne Hathaway
5) Natalie Portman

7. Who is the first Bollywood actor to speak at the TED Talks?
(TED stands for Technology, Entertainment and Design)
1) Akshay Kumar
2) Shah Rukh Khan
3) Aamir Khan
4) Amitabh Bachchan
5) None of these

8. The Organization of American States (OAS) is headquartered in:
1) Ottawa 2) Santiago
3) Mexico City
4) Washington, D.C.
5) Buenos Aires

9. Which country announced its intention to withdraw from the Organization of American States in April 2017?
1) Bolivia 2) Cuba
3) Venezuela 4) Costa Rica
5) Ecuador

10. Donald Trump became the first sitting US President to visit the Western Wall in May 2017. It is a holy site located in:
1) Israel 2) Vatican
3) Saudi Arabia
4) Germany 5) Italy

11. S. Ramassamy passed away on May 15, 2017. He was the former Chief Minister of:
1) Kerala 2) Puducherry
3) Tamil Nadu 4) Goa
5) Karnataka

12. The United Nations Organization has established a medal in recognition and commemoration of those who have lost their lives as a result of UN peacekeeping operations. It is named after which of the following Secretaries-General of the UNO?
1) Trygve Lie
2) Dag Hammarskjold
3) U Thant
4) Kurt Waldheim
5) Boutros Boutros-Ghali

13. The International Day of United Nations Peacekeepers is celebrated on:
1) March 29 2) April 29
3) May 29 4) June 29
5) July 29

14. Jonathan Demme passed away recently. He won the Academy Award for Best Director in 1991 for which of the following films?
1) Philadelphia
2) Beloved
3) A Master Builder
4) The Silence of the Lambs
5) Rachel Getting Married

15. Who became the first woman to climb Mount Everest eight times in May 2017?
1) Maya Gurung
2) Pema Diki Sherpa
3) Lhakpa Sherpa
4) Nimdoma Sherpa
5) Pujan Acharya

16. Which is the first country to have national plan for disaster risk reduction?
1) Australia 2) Canada
3) UK 4) India
5) Mexico





17. Who has been appointed as the Director General of the Indo-Tibetan Border Police (ITBP)?
1) R.K. Pachnanda
2) Rajiv Jain
3) K. Durga Prasad
4) Anil Dasmana
5) Rajiv Rai Bhatnagar

18. Which former Union Minister is the author of the book "Hope in a Challenged Democracy: An Indian Narrative"?
1) Natwar Singh
2) Jairam Ramesh
3) P. Chidambaram
4) Ashwani Kumar
5) Jaswant Singh

19. The 15th edition of Indo-French naval exercise was held in April 2017. It is known as:
1) Indra 2) Yudh Abhyas
3) Varuna 4) Sampreeti
5) Konkan

20. Which of the following days was celebrated on April 22, 2017?
1) Science Day
2) Earth Day
3) Technology Day
4) Diabetes Day
5) None of these

21. Who received the P.C. Chandra Puraskar in April 2017?
1) Kailash Satyarthi
2) Gulzar
3) Sourav Ganguly 4) Rekha
5) Hema Malini

22. Which of the following countries currently has an Indian-Origin Prime Minister?
1) Canada 2) Ireland
3) Poland 4) Australia
5) New Zealand

23. Which State government has signed a Memorandum Of Understanding (MOU) with IIT Khargpur for the development of a Happiness Index?
1) Punjab 2) Haryana
3) Madhya Pradesh
4) Andhra Pradesh
5) West Bengal

24. Hubert Minnis was elected as the new Prime Minister of which of the following countries in May 2017?
1) Haiti 2) Cuba
3) Panama 4) Bahamas
5) Dominican Republic

25. Kumarakom Bird Sanctuary is situated in which of the following States?
1) Tamil Nadu
2) Kerala 3) Goa
4) Karnataka
5) Rajasthan

26. Who was crowned Miss teen Universe 2017 in Managua, the capital city of Nicaragua?
1) Samantha Pierre (Canada)
2) Ary Trava (Mexico)
3) Srishti Kaur (India)
4) Nicole Obando (Costa Rica)
5) None of these

27. Who is the Present Prime Minister of France?
1) Emmanuel Macron
2) Edouard Philippe
3) Bernard Cazeneuve
4) Manuel Valls
5) Francois Hollande

28. Who was conferred with the first Bhairon Singh Shekhawat Lifetime Achievement Honor in Public Service in May 2017?
1) Vasudhara Raje
2) Mamata Banerjee
3) Manik Sarkar
4) Pawan Kumar Chamling
5) Naveen Patnaik

29. Which private bank has launched a new trading platform called "Selfie" for its customers?
1) Yes Bank
2) Axis Bank
3) Federal Bank
4) Kotak Mahindra Bank
5) South Indian Bank

30. According to a recently released survey, which railway station is the dirtiest among 75 busiest stations in India?
1) Bhopal 2) Indore
3) Darbhanga 4) Beas
5) Jammu

31. Which of the following micro finance institutions became a commercial bank?
1) Disha 2) Janalakshmi
3) Ujjivan 4) Bandhan
5) Equitas

32. In which country is the International Criminal Court (ICC) located?
1) Italy 2) Netherlands
3) France 4) Switzerland
5) Russia

33. Which of the following regulates commodities market?
1) FCI 2) IRDAI
3) SEBI 4) RBI
5) PFRDA

34. Vinay Mohan Kwatra has been appointed as India's Ambassador to?
1) Russia 2) Germany
3) Ukraine 4) France
5) Spain

35. "SIMBEX-17" is the bilateral naval exercise between India and:
1) South Korea
2) Sudan 3) Singapore
4) Seychelles
5) Slovakia

36. Which football team won the prestigious I-League title in April 2017?
1) Mohan Bagan
2) Minerva Punjab
3) Aizawl 4) East Bengal
5) Shillong Lajong

37. Valtteri Bottas Won the Russian Formula One Grand Prix title recently. He belongs to?
1) Russia 2) Finland
3) Australia 4) Argentina
5) Germany

38. Who won the Italian Open tennis title in Rome in May 2017?
1) Novak Djokovic
2) Rafael Nadal
3) Dominic Thiem
4) Alexander Zverev
5) Carlos Moya

39. Who won the Reykjavik Open Chess tournament in Iceland in April 2017?
1) Anish Giri
2) Abhijeet Gupta
3) Gata Kamsky
4) John Pigott
5) None of these

40. Which Indian won the Women's title in the Asian Continental Blitz Chess championship in Chengdu, China in May 2017?
1) Padmini Rout
2) Dronavalli Harika
3) Mary Ann Gomes
4) R. Vaishali
5) Soumya Swaminathan

KEY

1) 3	2) 2	3) 3	4) 3
5) 4	6) 3	7) 2	8) 4
9) 3	10) 1	11) 2	12) 2
13) 3	14) 4	15) 3	16) 4
17) 1	18) 4	19) 3	20) 2
21) 1	22) 2	23) 3	24) 4
25) 2	26) 3	27) 2	28) 4
29) 3	30) 3	31) 4	32) 2
33) 3	34) 4	35) 3	36) 3
37) 2	38) 4	39) 1	40) 4

నీడను గుర్తించండి

పక్కన ఇచ్చిన 4 నీడల్లో రంగులలో ఉన్న కుందేలు నీడ ఏదో గుర్తించండి



గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పజిల్‌లో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి

car, lip, worm, yoyo, home, panda

h	o	m	e	a	b
m	y	p	p	r	q
r	o	i	a	s	y
o	y	l	n	s	u
w	o	t	d	u	i
c	a	r	a	e	f

దారి కనుక్కోండి

మధ్యలో ఉన్న వంకాయ, ఉల్లిగడ్డ, బీరకాయ దగ్గరికి బయటి నుంచి టమాటా వెళ్లాలి. వెళ్లే దారి చూపండి.



నాన్నా చెప్పవా?

పేరుపెట్టి పిలిస్తే పందులు స్పందిస్తాయా?



మనుషులను పక్కన పెడితే, మిగతా జంతువులలోకి చింపాంజీలు చాలా తెలివైనవి. ఇక ఆ తరువాత మూడు స్థానాలనూ వరుసగా డాల్ఫిన్లు, ఏనుగులు, పందులు ఆక్రమిస్తాయి. అంటే తెలివైన జంతువుల్లో పందులది నాలుగో స్థానమన్న మాట. మనం పెంచుకునే జంతువులకు గాని, మనకు తరచూ ఎదురయ్యే జంతువులకిగానీ మనం ఏదన్నా పేరు పెట్టి పిలవడం మొదలుపెడితే దానిని అర్థం చేసుకోడానికి, అంటే అది 'తన పేరే' అని తెలుసుకోవడానికి ఒక్కో జంతువుకీ ఒక్కో సమయం పడుతుంది. ఆవులు, గేదెలు, మేకలు, ఎలుకలు, కుక్కలు, పిల్లులు, గుర్రాల వంటి ఎన్నో జంతువులు ...మనమేదైనా పేరు పెట్టి పిలిస్తే చక్కగా స్పందిస్తాయి. ఆఖరికి కొన్ని పక్షులు కూడా తమకుపెట్టిన పేరుని అర్థం చేసుకోగల్గుతాయి. అయితే దీనిని గుర్తించడానికి కొన్ని జంతువులు కేవలం కొన్ని వారాల సమయమే తీసుకుంటే మరికొన్ని జంతువులు కొన్ని నెలల సమయాన్ని తీసుకుంటాయి. అంతే తేడా. మనం పెంచుకునే పందికి గాని, రోజూ మన ఇంటి ముందు నుంచి పోయే పందికిగాని ఓ పేరుని పెట్టి పిలవడం మొదలు పెడితే కేవలం రెండు–మూడు వారాలలోనే దానికి ఆ విషయం అర్థమవుతుంది. మన పిలుపుకి, మాటలకి తగినట్లుగా అది స్పందించడం కూడా మొదలుపెడుతుంది. కుక్కలు తమ 'పేరుని' గుర్తించడానికి సాధారణంగా నెల రోజులకుపైగా సమయాన్ని తీసుకుంటాయి. వాటితో పోలిస్తే ఈ విషయంలో పందులు చాలా తెలివైనవని చెప్పవచ్చు. అన్నట్లు మనుషులకు ఎంతో అవసరమైన ఇన్సులిన్‌తో సహా, 40 రకాలకు పైగా మందుల తయారీకి పందులు ఉపయోగపడుతున్నాయి. ఆఖరికి, పాడైన మనిషి గుండె తాలూకు కవాటాలకు బదులుగా పందుల గుండె కవాటాలను అమర్చేందుకూ వీలవుతుంది.

మీకు తెలుసా?



మోటార్ సైకిల్ హెల్మెట్‌ను ఒక న్యూరోసర్జన్ కనుగొన్నాడు



ఇండోనేషియాలో నీలిరంగు లావాను వెదజల్లే అగ్నిపర్వతం ఉంది

హోండా 1949లో తన మొదటి మోటార్ సైకిల్‌ను ఉత్పత్తి చేసింది. 15 సంవత్సరాలకే ఉత్పత్తుల్లో ప్రపంచ నెం.1 స్థాయికి చేరుకుంది




కింది రెండు బొమ్మల మధ్య ఉన్న 6 తేడాలను గుర్తించండి





కనుక్కోండి

పక్కన ఉన్న బొమ్మల్లో ఒకేలా ఉన్న రెండు బొమ్మలను కనుక్కోండి.




రంగులు వేయండి





కింద ఇచ్చిన కోతి బొమ్మను పక్కన ఉన్న ఖాళీ గళ్లలో గీసి రంగులు వేయండి



స్వర్ణశేష విహారియై..



ఉత్సవ మూర్తులకు అభిషేకం



ఊరేగింపు ముందు కోలాటాలు



వివిధ వేషధారణలు



భజన బృందాలు

కాణిపాకం స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం, రాత్రి స్వర్ణ శేషవాహనంపై విహరిస్తూ భక్తులను స్వామివారు కటాక్షించారు. మేళతాళాలు, మంగళవాయిద్యాలు, కోలాట నృత్యాలు, వివిధ వేషధారణలు, అశేష భక్తజనుల జై గణేష్..జైజై గణేష్ నామస్మరణ నడుమ ఊరేగింపు ఆద్యంతం నేత్రపర్వంగా సాగింది.





స్వర్ణ పెద్ద శేషవాహన సేవలో అధికారులు, ఉభయదారులు (ఇన్‌సెట్‌లో) చిన్నశేష వాహనంపై సిద్ధి బుద్ధి సమేతంగా వరసిద్ధి వినాయకస్వామి

కాణిపాకం: బ్రహ్మోత్సవాలలో భాగంగా నాలుగో రోజు మం గళవారం రాత్రి ఉభ యదేవేరులతో కలిసి పెద్ద శేషవాహ నంపై కొలువుదీరి స్వామివారు కాణి పాకం పురవీధుల్లో విహరిం చారు. ఉదయం స్వామి వారి మూలమూర్తికి సంప్రదాయ బద్ధంగా అభిషేకం నిర్వహించి సుందరంగా అలంకరించి పూజలు చేశారు. సిద్ధి బుద్ధి సమే తంగా స్వామి వారు చిన్నశేష వాహనంపై విహరిస్తూ భక్తులకు కరుణించారు. అశేష భక్తజనం స్వా మి వారిని దర్శిం చుకుని పారవశ్యం చెందారు. ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది చిన్న శేష వాహన సేవను తిరు మల బ్రహ్మోత్సవాల తరహాలో నిర్వహిం చారు. రాత్రి స్వర్ణ పెద్దశేషవాహన సేవ అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత అలం కార మండపంలో ఉభయ దేవేరుల సహా వినాయక స్వామి వారి ఉత్సవ మూర్తులను సర్వాంగ సుందరంగా అలం కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవ మూర్తులను స్వర్ణ పెద్ద శేషవాహనంపై అధిష్ఠిం పజేసి పురవీధుల్లో మేళతాళాలు,మంగళవాయిద్యాలన డుమ ఊరేగించారు. అడుగడుగునా భక్తులు కర్పూర నీరా జనాలు సమర్పించారు. మిరుమిట్లు గొలిపే విద్యుద్దీపాలంకరణలు భక్తులను విశేషంగా అలంక రిస్తున్నాయి. దేవస్థానం ఈఓ పి.పూర్ణ చంద్రరావు, అసిస్టెంట్ కమిషనర్ హెచ్.డి. వెంకటేషు, ఏఈఓలు కేశవరావు, రవీంద్రబాబు, ఉభయదారులు పాల్గొన్నారు.

వైభవంగా అష్టోత్తర శతకలశ పంచామృత అభిషేకం

ఉదయం ఉత్సవమూర్తులకు ఆలయ కల్యాణోత్స వ మండపంలో అష్టోత్తర శతకలశ పంచామృత అభిషేకం వైభవంగా జరిగింది. తొలుత అష్టోత్తర శత కలశాలను మణికంఠేశ్వరస్వామి ఆలయం నుంచి పురవీధుల్లో ఊరేగింపుగా తీసుకువచ్చారు. పాలు, నెయ్యి, తేనె, పెరుగు, విభూది, సుగంధ ద్రవ్యాలతో ఆశేష భక్తజనం వీక్షిస్తుండగా శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. అనంతరం వేదమం త్రోచ్ఛారణల నడుమ ఉత్సవమూర్తులను విశేషం గా అలంకరించి ధూప దీప నైవేద్యాలను సమ ర్పించారు. భక్తులందరికీ ఈఓ పూర్ణచంద్రారావు ఆధ్వర్యంలో తీర్థప్రసాదాలు అందజేశారు.



అభిషేకం అనంతరం విశేష పుష్పాలంకరణ

డ్రోన్ కెమెరాతో భద్రత

బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం జరిగిన స్వర్ణ శేష వాహన సేవలకు సీఐ ఆదినారాయణరావు ఆధ్వర్యంలో భారీ భద్రత కల్పించారు. కాణిపాకంలో 20 సీసీ కెమెరాలను ఏర్పా టు చేశారు. తర్జనభర్జనల అనంతరం ఉన్నతాధికారుల అనుమతితో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా డ్రోన్ కెమెరాల తో భద్రతను పర్యవేక్షించారు.



హోరాహోరీగా సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నీ

మదనపల్లె సిటీ: మదనపల్లె మండలం ఆరోగ్యవరంలో సౌత్ ఇండియా ఫుట్‌బాల్ టోర్నమెంటు హోరా హోరీగా సాగుతోంది. టోర్నమెంటులో మంగళవారం మూడు జట్లు పోటీపడ్డాయి. మొదట ఎమ్మిగనూరు–ఆరోగ్యవరం జట్లు పోటీ పడగా, ఎమ్మి గనూరు జట్టు రెండు గోల్స్‌తో విజయం సాధించింది. తర్వాత కాకినాడ–బెంగళూరు జట్ల మధ్య జరిగిన పోటీలో, కాకినాడ 3 గోల్స్‌తో గెలుపొందింది. చివరగా బిట్రగుం ట–ఆత్మకూరు జట్లు పోటీ పడ్డాయి. బ్రిటగుంట జట్టు ఒక గోల్‌తో విజయం సాధిం చింది. టోర్నమెంట్ నిర్వాహకులు జాన్, న్యాసీ, ఆల్బర్ట్ మహేష్ పాల్గొన్నారు.

చదువే కాదు..క్రీడల్లోనూ రాణించాలి

చిత్తూరు ఎడ్యుకేషన్: విద్యార్థులు చదువులకే పరిమితం కాకుండా క్రీడల్లోనూ ప్రతిభ చాటాలని కలె క్టర్ ప్రద్యుమ్న సూచించారు. జాతీయ క్రీడా దినోత్సవం సంద ర్భంగా మంగళవారం నగరంలోని పీసీఆర్ జూనియర్ కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ధ్యాన్‌చంద్‌ను ఆద ర్శంగా తీసుకుని విద్యార్థులు క్రీడల్లో బాగా రాణించాలని తెలిపారు. క్రీడాదినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. అనం తరం క్రీడా జ్యోతిని వెలిగించి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎస్‌డీఓ బాలాజీ, క్రీడా సంఘాల నాయకులు చంద్రశేఖర్, చెంగల్రాయనాయుడు, పీసీఆర్ కళాశాల ప్రిన్సిపల్ ధనశేఖర్, పీఈటీలు శరత్, లోకేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడా జ్యోతితో ర్యాలీలో పాల్గొన్న కలెక్టర్ ప్రద్యుమ్న

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

తిరుచానూరు: తిరుచానూరులో కొలువైన శ్రీవారి దేవేరి శ్రీపద్మావతి అమ్మవారికి సెప్టెం బర్ 4నుంచి 6వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాలను పురస్కరించుకుని మంగళ వారం కోయిల్‌ఆళ్వార్ తిరుమంజన సేవను ఘనంగా నిర్వహించారు. ఏటా పవిత్రోత్స వాలు, బ్రహ్మోత్సవాలు, వసంతోత్సవాలు, రథ సప్తమి పర్వదినాలకు ముందు వచ్చే మంగళ వారం రోజున ఈ సేవను నిర్వహించడం ఆచారం. 18రకాల సుగంధ ప రిమళ ద్రవ్యాలతో తయారు చేసిన లేపనంతో ఆలయ సన్నిధి గోడలను శుద్ధి చేయడమే కోయిల్‌ఆళ్వార్ తిరుమంజనం సేవ. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున 4గంటలకు సుప్రభాత సేవతో మేల్కొల్పి నిత్యకైంకర్యాలు నిర్వహించారు. 6గంటల నుంచి కోయిల్‌ఆళ్వార్ తిరు మంజనం నిర్వహించారు. ఈ సేవకు హాజరైన టీటీడీ ముఖ్యభద్ర తాధికారి రవికృష్ణ, సిబ్బంది ఆలయ ధ్వజస్తంభం, అమ్మవారి సన్నిధి, శ్రీకృష్ణస్వామి, శ్రీసుందరరాజస్వామి సన్నిధి గోడలను లేపనంతో శుద్ధి చేశారు. అనంతరం 9.30గంటలకు అమ్మవారి దర్శనానికి భక్తులను అనుమతించారు. ఈ సందర్భంగా కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ తదితర ఆర్జిత సేవలను రద్దు చేశారు. ఆలయ స్పెషల్‌గ్రేడ్ డిప్యూటీ ఈఓ పి.ము నిరత్నంరెడ్డి, పేష్కార్ రాధాకృష్ణ, సూపరింటెండెంట్ మాధవకుమార్, ఏవీఎస్‌ఓ పార్థసారథి, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.



ధ్వజస్తంభాన్ని శుద్ధి చేస్తున్న ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ మునిరత్నంరెడ్డి, పక్కన టీటీడీ ముఖ్యభద్రతాధికారి రవికృష్ణ



జయ జయ రాధ

ఇస్కాన్ మందిరంలో కృష్ణభగవానుడి ఇష్ట సఖి అయిన రాధారాణి జన్మాష్టమిని మంగళవారం కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీకృష్ణజన్మాష్టమి తర్వాత 14వ రోజు రాధాష్టమి వేడుకలు నిర్వహించడం ఆనవాయితీ. రాధారాణి ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇస్కాన్‌లో రాధాగోవిందుల మందిరాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించారు. మధ్యాహ్నం 12 గంటలకు రాధారాణికి ప్రత్యేక అభిషేకం చేపట్టారు. అనంతరం భక్తులు రాధారాణి పాదాలను స్పర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఇస్కాన్ మందిరం అధ్యక్షుడు రేవతీరమణదాసు రాధాష్టమి విశిష్టతను తెలియజేశారు. -తిరుపతి కల్చరల్

T I R U P A T I C I T Y

www.sakshi.com

సాక్షి తిరుపతి సిటీ


బుధవారం 30-8-2017



కాంట్రాక్టర్ల వాత

రుయా ఆస్పత్రిలో కాంట్రాక్ట్ సంస్థలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయి. కార్మికులకు సక్రమంగా వేతనాలు చెల్లించకుండా చుక్కలు చూపిస్తున్నాయి. పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలలవుతున్నా ఇంతవరకు ఒక్కపైసా మంజూరు చేయలేదు. ఏడాదిగా 15 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బందికి జీతాల ఊసేలేదు. ఉద్యోగులు, కార్మికులు అష్టకష్టాలు పడుతున్నా వీరివైపు ఏ ఒక్కరూ కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది.

- నాలుగు నెలలుగా పారిశుద్ధ్య కార్మికులకు అందని వేతనాలు
- ఏడాదిగా జీతాలకు నోచుకోని 15 మంది ఔట్‌సోర్సింగ్ సిబ్బంది
- చెల్లింపుల్లో కాంట్రాక్ట్ సంస్థ నిర్లక్ష్యం
- పట్టించుకోని రుయా ఆస్పత్రి ఉన్నతాధికారులు



తిరుపతి (అలిపిరి): రాయలసీమ ప్రాంత వాసులతోపాటు ఇతర జిల్లాలకు చెందిన వేలాది మంది రోగులు రుయా ఆస్పత్రికి వస్తుంటారు. రోజుకు 1,200 నుంచి 2వేల మంది రుయాలో వైద్య సేవలు పొందుతున్నారు. ఆపరేషన థియేటర్ల మొదలుకుని రుయా ఆవరణను శుభ్రం చేసే బాధ్యత పారిశుద్ధ్య కార్మికులకు అప్పగించారు. వారికి నాలుగు నెలలుగా వేతనాలు లేవు. ఏ–1 కాంట్రాక్ట్ సంస్థలో 192 మంది పారిశుద్ధ్య కార్మికులు పనిచేస్తున్నారు. నిత్యం అపరిశుభ్ర వాతావరణం నుడమ గడిపే వీరికి సకాలంలో వేతనాలు అందకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. మరో ఔట్‌సోర్సింగ్ కాంట్రాక్ట్ సంస్థ కింద పనిచేస్తున్న 15 మంది ఉద్యోగులకు ఏడాదిగా వేతనాలు అందలేదు. కనీసం అధికారుల నుంచి స్పందన లేకపోవడంతో వారికి వేతనాలు అందుతాయా లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది.

63 మందికి వేతనాలు

రుయాలో 192 మంది పారిశుద్ధ్య కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు అందకపోవడంతో వారు ఆందోళన చేపడుతామని కాంట్రాక్ట్ సంస్థకు హెచ్చరికలు జారీచేశారు. దీనిపై స్పందించిన సదరు సంస్థ 63 మందికి మాత్రమే వేతనాలు చెల్లించి చేతులు దులుపుకుంది. మిగతా

▶ మిగతా II లో

ఒప్పద నిబంధన పాటించని వైనం

రుయా ఆస్పత్రిలో పారిశుద్ధ్య పనులకు ఏ–1 సంస్థ కాంట్రాక్ట్ తీసుకుంది. ప్రభుత్వం, కాంట్రాక్ట్ సంస్థ ఒప్పందంలో ప్రభుత్వం నుంచి బిల్లులు మంజూరు కాకపోయినా కార్మికులకు వేతనాలు క్రమం తప్పకుండా చెల్లించాల్సి ఉంది. అయితే ఒప్పంద నిబంధనను సదరు కాంట్రాక్ట్ సంస్థ పాటించడం లేదు. ప్రభుత్వం నుంచి రుయాకు నిధులు కేటాయింపులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది.

వేతనాల చెల్లింపు కాంట్రాక్ట్ సంస్థదే

“ కాంట్రాక్ట్ కార్మికులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు చెల్లింపు రుయా ఆస్పత్రికి సంబంధం లేదు. ఏ–1 కాంట్రాక్ట్ సంస్థకు పారిశుద్ధ్య పనులను ప్రభుత్వం అప్పగించింది. వేతనాలు చెల్లించాల్సిన బాధ్యత ఆ సంస్థపై ఉంది. రుయాలో బిల్లులు మంజూరులో ఆలస్యం అయినా కాంట్రాక్ట్ సంస్థ కార్మికులకు వేతనాలు చెల్లించాల్సిందే.

-డాక్టర్ సిద్ధానాయక్,
సూపరింటెండెంట్, రుయా ఆస్పత్రి

నృత్యం..తెలుగుకు దర్పణం

II లో

మాతృభాషా దినోత్సవం సందర్భంగా మహతిలో అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన నృత్య ప్రదర్శన ప్రేక్షకులను మైమరపించింది.



ఆకట్టుకున్న డాక్టర్ పద్మరాగిణి కూచిపూడి నృత్య ప్రదర్శన

నృత్యం..తెలుగుకు దర్పణం



డాక్టర్ పద్మరాగిణి దంపతులను సత్కరిస్తున్న అతిథులు



చిత్రాలు గీస్తున్న సింగంపల్లి సత్యనారాయణ



ఎస్వీ సంగీత నృత్యకళాశాల విద్యార్థులు నృత్యప్రదర్శన

తిరుపతి కల్చరల్: మాతృభాషాదినోత్సవాన్ని పురస్కరించుకుని టీటీడీ సహకారంతో 331వ కార్యక్రమంలో భాగంగా అకాడమీ ఆఫ్ ఫైన్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో మంగళవారం మహతి కళాక్షేత్రంలో నిర్వహించిన చిత్ర కళా నృత్య వైభవం తెలుగు భాషా విశిష్టతకు దర్పణం పట్టింది. అందులో భాగంగా మొదటగా రష్యాలో స్థిరపడిన భారతీయ కూచిపూడి కళాకారిణి డాక్టర్ పద్మారాగిణి ఆధ్వర్యంలో ప్రదర్శించిన కూచిపూడి నృత్యం రమణీయంగా సాగింది. పలు సంకీర్తనలకు పద్మరాగిణి శిష్యబృందం చక్కటి ఆహభావాలు, అభినయంతో నర్తించి సభికులను మైమరపించించారు. ఎస్వీ సంగీత, నృత్య కళాశాల విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన ప్రముఖ చిత్ర కళావధాని సింగంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో సాగిన చిత్రకళావైభవం, అవధానం ప్రేక్షకులను మంత్ర ముగ్ధుల్ని చేశాయి. ఆచార్య జి. మునిరత్నం, ఆచార్య రాణిసదామూర్తి, మిమిక్రీ ఆర్టిస్ట్ డి.విజయ్‌కుమార్, సంగీత దర్శకుడు వి.జయరాం భరద్వాజ, నృత్య కళాకారిణి శ్రీదేవి, సంగీతాచార్యులు విష్ణుప్రసాద్ నృత్యకులుగా వ్యవహరించారు. సంగీత కళాకారులు విష్ణుప్రసాద్ గానం 'ఎందరో మహానుభావులు', త్యాగరాజ సంకీర్తనకు సింగంపల్లె సత్యనారాయణ అద్భుత రీతిలో పాటకు అర్థాన్నిచ్చేలా చిత్రాన్ని గీచి అబ్బురపరిచారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తుడా చైర్మన్ నరసింహయాదవ్, తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సేవ్ నర్సింగ్ కళాశాల అధినేత ప్రవీణ్ హాజరయ్యారు. అకాడమి ఫైన్ ఆర్ట్స్ ప్రధాన కార్యదర్శి పాండ్ర సురేంద్రనాయుడు, జీఎల్ మనోహర్ పాల్గొన్నారు.

టీటీడీలో 17 మంది ఉద్యోగులు బదిలీ

తిరుపతి అర్బన్: టీటీడీలో పరిపాలనా సౌలభ్యం కోసం 17 మంది ఉద్యోగులను బదిలీ చేస్తూ స్పెషల్‌గ్రేడ్ డెప్యూటీ ఈవో మునిరత్నం రెడ్డి మంగళవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేశారు. వారిలో సీనియర్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, ఆఫీస్ అటెండర్లు ఉన్నారు. బదిలీ అయిన వారంతా తిరుమల, తిరుపతి, తిరుచానూరు ఆలయాలకు చెందిన వారితో పాటు టీటీడీ పరిపాలనా భవనంలో పనిచేస్తున్నవారు ఉన్నారు. చాలా కాలంగా ఒకేచోట పనిచేస్తున్న వారిని బదిలీ చేసే క్రమంలో ఒకచోట నుంచి మరొక చోటుకు జంబ్లింగ్, మ్యూచువల్ విధానాల్లో బదిలీ చేసినట్లు టీటీడీ వర్గాలు పేర్కొన్నాయి.

ఆరు గంటల్లో శ్రీవారి దర్శనం

సాక్షి, తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణ స్థాయిలో ఉంది. సాయంత్రం 6 గంటల వరకు 49,166 మంది భక్తులు శ్రీవేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. 8 కంపార్ట్‌మెంట్లలోని సర్వదర్శనం భక్తులకు 6 గంటలు, టైం స్లాట్‌లోని కాలిబాట భక్తులకు 2 గంటల్లోనే శ్రీవారి దర్శనం లభిస్తోంది. గదులు ఖాళీగా ఉన్నాయి. హుండీ కానుకలు రూ.3 కోట్లు లభించాయి.

బ్రహ్మాండంగా బ్రహ్మోత్సవాలు



సమావేశంలో మాట్లాడుతున్న టీటీడీ జేఈఓ కేఎస్.శ్రీనివాసరాజు

సాక్షి, తిరుమల: దేశ నలుమూలల నుంచి విచ్చేసే భక్తులకు ఆధ్యాత్మిక ఆనందం, మరింత భక్తిభావం కలిగేలా శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు చేపట్టాలని టీటీడీ జేఈఓ కేఎస్.శ్రీనివాసరాజు అధికారులను ఆదేశించారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆయన అన్ని విభాగాల అధికారులతో సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభమయ్యే శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు టీటీడీలోని అన్ని విభాగాలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. ఇంజినీరింగ్ పనులు దాదాపు పూర్తి కావస్తున్నట్లు వివరించారు. సప్తగిరి సత్రాల నుంచి ఆస్థాన మండపం వరకు నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి పనులు సెప్టెంబర్ 20వ తేదీకి పూర్తిచేస్తామన్నారు. మాడ వీధులతోపాటు భక్తులు రద్దీ అధికంగా ఉన్న ప్రాంతాల్లో 11 ఎల్ఈడీ స్క్రీన్‌లు అదనంగా ఏర్పాటు చేస్తామన్నారు. సెప్టెంబర్ 27న శ్రీవారి గరుడసేవకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తిరుపతిలోని భారతీయ విద్యాభవన్ పాఠశాల మైదానం, దేవలోక్ ప్రాంగణంలో 2,500 నాలుగు చక్రాల వాహనాలు నిలిపేలా పార్కింగ్ ఏర్పాట్లు చేపడుతున్నట్లు తెలిపారు. తిరుపతి జేఈవో పోలా భాస్కర్ ఆధ్వర్యంలో వాహనాల పార్కింగ్ ప్రదేశాల వద్ద అన్నప్రసాదాలు, తాగునీరు, మరుగుదొడ్లు, సహాయ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీటీడీ సీవీఎస్ఓ ఆకే రవికృష్ణ, అదనపు ఎఫ్ఏ అండ్ సీఏఓ బాలాజీ, ఎస్ఈ–2 రామచంద్రారెడ్డి, రవాణా విభాగం జీఎమ్ శేషారెడ్డి, డెప్యూటీ ఈఓలు కోదండరామారావు, సాగి వేణుగోపాల్, ఆరోగ్యశాఖ అధికారి శర్మిష్ట పాల్గొన్నారు.



ఆలయం వద్ద కుంటుంబ సభ్యులతో విజయబ్యాంక్ ఎండీ కిషోర్‌కుమార్ శాస్త్రీ





ఎమ్మెల్యే శ్రీనివాసులు, మంత్రి అమరనాథ్‌రెడ్డి





చింతమనేని ప్రభాకర్, సినీనిర్మాత అంబికా కృష్ణ

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

సాక్షి, తిరుమల: తిరుమల శ్రీవారిని మంగళవారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. వీరిలో రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రి అమరనాథ్‌రెడ్డి, రైల్వే కోడూరు వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే శ్రీనివాసులు, ఎమ్మెల్సీ రామ సుబ్బారెడ్డి, ప్రభుత్వ విప్ చింతమనేని ప్రభాకర్, సినీ నిర్మాత అంబికా కృష్ణ, విజయబ్యాంక్ ఎండీ కిషోర్‌కుమార్ శాస్త్రీ ఉన్నారు. ఈ సందర్భంగా వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శనం కల్పించి లడ్డూప్రసాదాలు అందజేశారు.

దేశ భాషలందు తెలుగు లెస్స

● ఘనంగా తెలుగు భాషా దినోత్సవం



లిటిల్ ఫ్లవర్స్ స్కూల్లో...

తిరుపతి రూరల్: చంద్రగిరి నియోజకవర్గంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వ్యవహారిక భాషోద్యమ నాయకుడు గిడుగు వెంకట రామ్మూర్తి చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఆయన తెలుగు భాష అభివృద్ధికి చేసిన కృషిని పలువురు కీర్తించారు.

లిటిల్ ఫ్లవర్ స్కూల్లో..

పేరూరు విద్యానగర్ కాలనీలోని లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ శేషాద్రినాయుడు ఆధ్వర్యంలో తెలుగు భాషోద్యమ వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నాగరాణి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రహ్మోత్సవాలకు నైపుణ్యమైన కళాబృందాలు



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జేఈవో పోలా భాస్కర్

తిరుపతి అర్బన్: సెప్టెంబర్ 23 నుంచి ప్రారంభం కానున్న తిరుమల శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు నైపుణ్యమైన కళాబృందాలను ఎంపిక చేయాలని తిరుపతి జేఈవో పోలా భాస్కర్ సూచించారు. స్థానిక శ్వేత భవనంలో వివిధ టీటీడీ ప్రాజెక్టుల అధికారులతో మంగళవారం సమీక్షించారు. జేఈవో మాట్లాడుతూ టీటీడీ పరిధిలోని హిందూ ధర్మ ప్రచార పరిషత్, దాససాహిత్య, అన్నమాచార్య ప్రాజెక్టులతో పాటు ఎస్వీ మ్యూజిక్ కాలేజీ అధికారులు మెరుగైన కళాబృందాల ఎంపికలో సమన్వయంగా వ్యవహరించాలన్నారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్‌కు ప్రత్యేకంగా వెబ్‌సైట్‌ను రూపొందించాలని ఈడీపీ అధికారులను జేఈవో ఆదేశించారు. సమావేశంలో ధర్మప్రచారపరిషత్ కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సప్తగిరి మాసపత్రిక ప్రధాన సంపాదకులు డాక్టర్ రాధారమణ, తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ కెజె కృష్ణమూర్తి, ప్రచురణల విభాగం స్పెషల్ ఆఫీసర్ ఆంజనేయులు, పురాణ ఇతిహాస ప్రాజెక్టు స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ సముద్రాల లక్ష్మణయ్య, సెంట్రల్ లైబ్రరీ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్, ఈడీపీ మేనేజర్ భాస్కర్ పాల్గొన్నారు.

అవిలాలలో అన్నదానం



అన్నదానం చేస్తున్న జెడ్పీటీసీ కుర్రకాల్వ సుభాషిణి

తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయతీ వినాయక నగర్‌లో వినాయక చవితిని పురస్కరించుకుని భక్తులకు మంగళవారం అన్నదానం చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు కుర్రకాల్వ సుభాషిణి, సుధాకర్, సాంబశివరావు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ దామోదర్‌రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్ల మాయ

▶ Iవ పేజీ తరువాయి

129 మందికి వేతనాలు ఎప్పుడు చెల్లిస్తారన్నదానిపై క్లారిటీ ఇవ్వలేదు. ఇక 15 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఏడాదిగా వేతనాలు చెల్లించడానికి గుత్తేదారు సంస్థ ముందుకు రాకపోవడంతో ఉద్యోగులు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. కలెక్టర్ ప్రద్యుమ్న దృష్టికి తీసుకెళ్లాలని ఉద్యోగులు ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం

నిరుపేదలకు సేవలందించే రుయా ఆస్పత్రిపై ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. రోజుకు వేలాది మందికి వైద్యసేవలందించే రుయాకు నిధుల కేటాయింపులో మొండిచెయ్యి చూపుతోంది. రుయా ఆస్పత్రి పరిధిలోని పలు కాంట్రాక్ట్ సంస్థలకు బిల్లలు చెల్లింపులో తీవ్ర జాప్యం చోటుచేసుకుంటోంది. ఏప్రిల్, మే, జూన్, జూలై నెలలకు సంబంధించి బడ్జెట్ విడుదల కాకపోవడంతో రుయా అధికారులు కాంటాక్ట్ సంస్థలకు బిల్లులు మంజూరు చేయడం లేదు. ఫలితంగా కార్మికులు, ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అమ్మవారి సేవలో 'శివానంద' స్వామీజీ



తిరుచానూరు: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని మంగళవారం ఉదయం తిరువణ్ణామలైలోని శ్రీ అరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానంద లహరి స్వామీజీ దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. కుంకుమార్చన సేవలో శిష్యబృందంతో కలిసి ఆయన అమ్మవారిని దర్శించుకున్నారు. ఆశీర్వాద మండపంలో స్వామీజీకి ఆలయ అధికారులు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఇక డిజిటల్ తరగతులు షురూ

తిరుపతి రూరల్: ప్రభుత్వ పాఠశాలలు ఆధునీకతను అందిపుచ్చుకుంటున్నాయి. కార్పొరేట్ స్కూళ్ళకే పరిమితం అయిన డిజిటల్ తరగతులు సర్కార్ బడుల్లోనూ అందుబాటులోకి రానున్నాయి. ఆ మేరకు తిరుపతి అర్బన్, రూరల్ మండలాల పరిధిలో ఆరు ప్రాథమిక పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. రాజీవ్‌గాంధీ కాలనీ ప్రాథమికోన్నత, మంగళం ట్రెండ్స్, రాజీవ్ గాంధీ కాలనీ ప్రాథమిక పాఠశాల, బైరాగిపట్టెడ రామానాయుడు స్కూల్, ముత్యాలరెడ్డిపల్లి, కొర్లగుంట ప్రాథమిక పాఠశాలల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ముత్యాలరెడ్డిపల్లిలోని డిజిటల్ క్లాస్ ఏర్పాటు పనులను మంగళవారం తిరుపతి రూరల్ ఎంఈవో ప్రసాద్ పరిశీలించారు.

ఉచితంగా పుస్తకాలు పంపిణీ

తిరుపతి కల్చరల్: మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని తిరుపతికి చెందిన సొసైటీ ఫర్ సోషియల్ సర్వీస్‌వారి ఆధ్వర్యంలో మంగళవారం పేద విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు పంపిణీ చేశారు. గుత్తివారిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ డాక్టర్ సిపాయి సుబ్రమణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని పాఠశాలలోని 200 మంది విద్యార్థులకు వేమన, సుమతి, నీతి శతక పుస్తకాలను అందజేశారు.

టీటీడీకి అనుకూలంగా కోర్టు తీర్పు

తిరుపతి లీగల్: భూసేకరణ కేసులో తిరుమల తిరుపతి దేవస్థానానికి తిరుపతి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు అనుకూలంగా తీర్పు చెప్పినట్లు టీటీడీ స్టాండింగ్ కౌన్సిల్ ఎల్. మధుసూదన్‌రెడ్డి తెలిపారు తిరుమల పాత పాపవినాశనం రోడ్డు, వరాహస్వామి గెస్ట్ హౌస్ సమీపంలో టీఎస్ నెంబర్ 11లోని 776 చదరపు అడుగుల భూమిని ప్రభుత్వం రోడ్డు విస్తరణకు తీసుకుని టీటీడీకి ఇచ్చింది. దీనిపై తిరుమలకు చెందిన కె.జి.దామోదరం ఆ భూమి తనదని వాదించారు. దీనిపై దామోదరానికి, టీటీడీకి కోర్టులో కేసు 2008 నుంచి విచారణ జరిగింది. కేసు పూర్వాపరాలు, పత్రాలను పరిశీలించిన న్యాయమూర్తి భూసేకరణ కింద 776 చదరపు అడుగులకు సంబంధించిన భూసేకరణ పరిహారం టీటీడీకే చెందుతుందని తుదితీర్పులో పేర్కొన్నారు.

ఆత్మీయ సత్కారం



తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం చిత్తూరులో కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్ చేతుల మీదుగా సన్మానం అందుకుంటున్న భాషా పండితులు రెడ్డెప్పల్లి షాజహాన్

సమరానికి సిద్ధం కండి

తిరుపతి మంగళం: తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడు వచ్చినా సమరానికి సిద్ధంగా ఉండాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమన కరుణాకరరెడ్డి పార్టీ నాయకులు, బూత్ కమిటీ సభ్యులకు సూచించారు. తిరుపతి కొటకొమ్మల వీధిలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కరుణాకరరెడ్డి, బూత్ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తిరుపతిలో ఎప్పుడైనా కార్పొరేషన్ ఎన్నికలు రావచ్చని, అందుకు సిద్ధంగా ఉండాలని, అవసరమైన బూత్ కమిటీ సభ్యులను పక్కాగా నియమించాలని సూచించారు. ప్రతి డివిజన్‌లో వైఎస్సార్ కుటుంబ సభ్యులు కాదలచిన వారితో సభ్యత్వ నమోదు చేయాలన్నారు. వైఎస్సార్ కుటుంబ సభ్యులైన వారి ఇంటికి 'వైఎస్సార్ గుర్తుగా జగనన్నకు తోడుగా' అన్న నినాదంతో ఉన్న స్టిక్కర్‌ను అంతికించాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భూమన కరుణాకరరెడ్డి

ప్రతి డివిజన్‌లో కనీసం వెయ్యిమందిని వైఎస్సార్ కుటుంబ సభ్యులుగా చేర్చాలని సూచించారు. అప్పుడే ఆ డివిజన్‌లో వైఎస్సార్‌సీపీ గెలుపు తథ్యమన్నారు. అలాగే ప్రతి ఇంటికి వెళ్లి మూడున్నరేళ్లలో ప్రజలకు చంద్రబాబు చేస్తున్న మోసాలను వివరించాలన్నారు. డివిజన్ నాయకులు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం శ్రమించాలన్నారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం జగనన్న ప్రవేశపెట్టిన నవరత్నాల్లాంటి తొమ్మిది సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. మహానేత డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తనయుడు వైఎస్.జగన్‌మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలు ప్రతి పేదవాడికి అందుతాయన్నారు. ఈ సమావేశంలో యువనాయకుడు భూమన అభినయ్‌రెడ్డి, పార్టీ నగర అధ్యక్షులు పాలగిరి ప్రతాప్‌రెడ్డి, సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మానసిక వార్డును పరిశీలించిన జడ్జి

తిరుపతి లీగల్: తిరుపతి మండల న్యాయసేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో తిరుపతి మూడవ అదనపు జూనియర్ జడ్జి సాయి కుమారి మంగళవారం తిరుపతి రుయా ఆస్పత్రిలోని మానసిక వ్యాధిగ్రస్తుల వార్డును పరిశీలించారు. వార్డులో చికిత్స పొందుతున్న 15 మంది పురుషులు, 10మంది మహిళలను పరామర్శించారు. వారికి చికిత్స ఎలా అందుతోంది అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. మద్యానికి బానిసగా మారి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఓ వ్యక్తితో జడ్జి మాట్లాడి భవిష్యత్‌లో ఎప్పటికీ మద్యపానం జోలికి వెళ్లనని దేవుడిపై ప్రమాణం చేయించారు. మద్యపానం వల్ల కలిగే అనర్థాలను అతనికి వివరించారు. మానసిక వ్యాధితో బాధపడుతున్న ఓ యువకుడికి న్యాయమూర్తి మనోధైర్యం నింపే ప్రయత్నం చేశారు. మానసిక వ్యాధితో బాధపడుతున్న వారికి ప్రత్యేక చట్టం ఉందని వాటి ద్వారా వ్యాధిగ్రస్తులు న్యాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మానసిక వార్డు విభాగాధిపతి డాక్టర్ ఎన్.ఎన్.నాగేశ్వరరావు, సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ మార్కండేయ శర్మ, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ అరుణ, ఇతర డాక్టర్లు పాల్గొన్నారు.

సదస్సును జయప్రదం చేయండి

తిరుపతి కల్చరల్: ప్రజా ఉద్యమాలపై ప్రభుత్వ అణచివేతకు వ్యతిరేకంగా హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సెప్టెంబర్ 2, 3 తేదీల్లో నిర్వహించే అఖిల భారత సదస్సును జయప్రదం చేయాలని పౌరహక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతి చైతన్య పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం పౌరహక్కుల సంఘం కార్యాలయంలో ఆయన సదస్సు పోస్టర్లను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య హక్కుల సమన్వయ సంస్థ ఏర్పాటై పదేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సదస్సు నిర్వహించనున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పౌరహక్కుల సంఘం జిల్లా సంయుక్త కార్యదర్శి హేమాద్రి పాల్గొన్నారు.

సీఐకి బెయిలబుల్ వారెంట్

తిరుపతి లీగల్: క్రిమినల్ కేసులో సాక్ష్యం ఇవ్వడానికి కోర్టుకు హాజరుకానందుకు సీఐ అజయ్‌కుమార్‌కు బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ తిరుపతి మూడవ అదనపు జూనియర్ జడ్జి సాయికుమారి మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2015లో వెస్ట్ పోలీస్ స్టేషన్‌లో ఓ క్రిమినల్ కేసు దర్యాప్తు అధికారిగా కె.అజయ్‌కుమార్ వ్యవహరించారు. ఆ కేసుకు సంబంధించిన విచారణలో ఆయన సాక్ష్యం ఇవ్వడానికి కోర్టుకు హాజరు కాకపోవడంతో న్యాయమూర్తి బెయిలబుల్ వారెంట్ జారీ చేస్తూ కేసును సెప్టెంబర్ 6వ తేదీకి వాయిదా వేశారు.

9 మందికి రిమాండ్

తిరుపతి లీగల్: ఓ లాడ్జీలో వ్యభిచారం నిర్వహిస్తున్న కేసులో 9 మందికి సెప్టెంబర్ 11వరకు రిమాండ్ విధిస్తూ తిరుపతి 2వ అదనపు జూనియర్ జడ్జి సన్యాసినాయుడు మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. తిరుపతి శివజ్యోతినగర్‌కు చెందిన స్థానిక పీకే స్ట్రీట్‌లోని శ్రీసాయి అమృత లాడ్జి యజమాని భోజనపు శ్రీనివాసులు, చెన్నైకి చెందిన వి.శ్రీనివాసులు, మంగళం బీటీఆర్ కాలనీకి చెందిన ఎం.వినోద్ కుమార్, అశోక్‌నగర్‌కు చెందిన ఎం.ఎస్.షఫీ, చెన్నారెడ్డి కాలనీకి చెంది లాడ్జి మేనేజర్‌గా ఉన్న సి.చంగల్‌రాయలు, ఎమ్మార్‌పల్లి ఎస్వీయూ నగర్‌కు చెందిన పటాన్ ఇమాం బాషా, పెనుమూరు మండలం గుడ్యాణంపల్లికి చెందిన కే.వెంకటేష్, తిరుపతి పీకే లేఔట్ హరిచరణ్ రెసిడెన్సీ మేనేజర్ సి.హరికృష్ణారెడ్డి, ఎస్ఆర్‌పురం మండలం తయ్యూరుకు చెందిన పి.వెంకటేష్‌ను తిరుపతి ఈస్ట్ పోలీసులు అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచారు. ఈస్ట్ స్టేషన్ సీఐ పిఎస్.వి రాంకిషోర్ ఫిర్యాదు మేరకు పోలీసులు 9మందిపై కేసు నమోదు చేశారు.

పేకాట రాయుళ్లకు జరిమానా

తిరుపతి అలిపిరి పోలీస్‌స్టేషన్ పరిధిలో డబ్బుపెట్టి పబ్లిక్ స్థలంలో పేకాడుతున్న ఆరుగురికి ఒక్కొక్కరికి రూ.300 చొప్పున జరిమానా విధిస్తూ తిరుపతి మూడవ అదనపు జూనియర్ జడ్జి సాయికుమారి మంగళవారం తీర్పు చెప్పారు. మరో కేసులో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న ఐదుగురికి 9,750 రూపాయలు, తిరుపతి ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్‌లేకుండా నడుపుతున్న ఇద్దరికి రూ.7వేలు, ట్రాఫిక్‌కు అంతరాయం కల్గిస్తున్న 9 మందికి రూ.1800 జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

రూరల్ పరిధిలో...

రేణిగుంట పోలీస్‌స్టేషన్ పరిధిలో పబ్లిక్ స్థలంలో డబ్బుపెట్టి పేకాడుతున్న ఏడుగురికి ఒక్కొక్కరికి రూ.300 చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. రేణిగుంటలో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న పలువురికి రూ.26,350, గాజులమండ్యం పోలీ స్స్టేషన్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్‌లేకుండా వాహనాలు నడుపుతున్న పలువురికి రూ.15,750, తిరుచానూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రైవింగ్ లైసెన్స్‌లేకుండా వాహనాలు నడుపుతున్న పలువురికి రూ.8,130, ఎమ్మార్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధి లో డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న పలువురికి రూ.35,500చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు.

చవితి వేడుకల్లో పేదలకు అన్నదానం

తిరుపతి మంగళం: వినాయకచవితి పండుగను పురస్కరించుకుని తిరుపతి ఎల్‌బీసీ రోడ్డులోని ఊతుకుంట, తిరుపతి ఓల్డ్ మెటర్నిటీ ఆస్పత్రి రోడ్డులోని రాజన్నపార్కు వద్ద భక్తులు ఏర్పాటు చేసిన వినాయకస్వామికి మంగళవారం వైఎస్సార్‌సీపీ యువనేత భూమన అభినయ్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పేదలకు అన్నదానం చేశారు. ప్రతి వీధిలోనూ వినాయకస్వామి విగ్రహాలను ఏర్పాటు చేయడం వలన స్థానిక ప్రజల్లో భక్తిభావంతో పాటు అందరిలో సమన్వయం ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఊతుకుంట వినాయకస్వామి ఆలయ నిర్వాహకులు సుధాకర్, రామస్వామి వెంకటేశ్వర్లు, నాగేశ్వరనాయుడు, మోహన్, అశోక్, సాయి, ధనంజయులు, రాజన్న పార్క్ వద్ద ఉన్న మహాగణపతి స్టాండ్ నాయకులు మణికంఠ, బాల, సుభాష్, ఢిల్లీ, మోహన్, వైఎస్సార్ సీపీ యువజన విభాగం జిల్లా, నగర అధ్యక్షులు బాలిశెట్టి కిషోర్, బండ్ల లక్ష్మీపతి, 35వ డివిజన్ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్ జీవి.కుమార్, మల్లికార్జునరెడ్డి, గౌతం కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



అన్నదానం చేస్తున్న భూమన అభినయ్ రెడ్డి


గిడుగు రామ్మూర్తి పంతులు వేషధారణలో తెలుగు భాష దినోత్సవం జరుపుకుంటున్న భవానీనగర్‌లోని గీతం పాఠశాల విద్యార్థులు


తెలుగు భాష గొప్పతనాన్ని చాటుతూ ర్యాలీ నిర్వహిస్తున్న సుధహా పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు


తెలుగు తల్లి విగ్రహం వద్ద తెలుగు భాష దినోత్సవాన్ని జరుపుకుంటున్న జీఎస్ మాడ వీధిలోని శ్రీచైతన్య పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు

తెలుగు భాషకు పట్టాభిషేకం

తిరుపతి ఎడ్యుకేషన్ : తిరుపతిలోని పలు ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రాచీన భాష హోదా కలిగిన తెలుగు భాష మాధుర్యాన్ని, తియ్యదనాన్ని, గొప్పదనాన్ని విద్యార్థులకు వివరించారు. తెలుగు భాష గొప్పదనాన్ని చాటుతూ పుర వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఆర్టీసీ బస్టాండు సమీపంలోని తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

విశ్వవిద్యాలయాల్లో..:

యూనివర్సిటీక్యాంపస్: వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామూర్తి జయంతి సందర్భంగా తిరుపతిలోని విశ్వవిద్యాలయాలు, విద్యాసంస్థల్లో తెలుగుభాష దినోత్సవాన్ని నిర్వహించారు.

మహిళా యూనివర్సిటీలో..: శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో తెలుగు అధ్యయన శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో 'వ్యవహారిక భాషోద్యమం–నేటి భాష తీరు తెన్నులు' అంశంపై వక్తృత్వ పోటీలు నిర్వహించారు. విభాగాధిపతి మధుజ్యోతి, అధ్యాపకులు మూలి విజయలక్ష్మి పాల్గొన్నారు.

ఎస్వీయూలో..: ఎస్వీయూ తెలుగు అధ్యయన శాఖలో నిర్వహించిన వేడుకల్లో గిడుగు రామూర్తి చిత్ర పటానికి విద్యార్థులు, పరిశోధకులు నివాళి అర్పించారు. ఇంచార్జ్ విభాగాధిపతి ఆర్.రాజేశ్వరమ్మ పాల్గొన్నారు.


స్ప్రింగ్‌డేల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ప్రదర్శన

ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో..: ఎస్వీ ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ పద్మావతి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. తెలుగు అధ్యాపకులు భీమన్న పాల్గొన్నారు.


జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ రిటైర్డ్ అసిస్టెంట్ డైరెక్టర్ డి.రామ చంద్రరాజును సత్కరిస్తున్న భారతీయ విద్యాభవన్ సిబ్బంది

పద్మావతి డిగ్రీ కళాశాలలో..: పద్మావతి డిగ్రీ కళాశాలలో నిర్వహించిన తెలుగుభాషా దినోత్సవ వేడుకల్లో ప్రిన్సిపాల్ నారాయణ హాజరై ప్రసంగించారు. వ్యవహారిక భాష ఉద్యమానికి గిడుగు రామ్మూర్తి చేసిన సేవలను ఆమె కొనియాడారు. తెలుగు అధ్యాపకురాలు కృష్ణవేణి పాల్గొన్నారు.


మల్లంగుంటలోని శ్రీచైతన్య పాఠశాలలో..


పద్మావతి డిగ్రీ కళాశాలలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ నారాయణమ్మ


ర్యాలీ నిర్వహిస్తున్న రైల్వేకాలనీలోని మాతృశ్రీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల సిబ్బంది

గిడుగు నేటి యువతకు స్ఫూర్తి


పేరూరు బాలసుబ్రమణ్యంకు సత్కారం

తిరుపతి కల్చరల్ : తెలుగు వ్యవహారిక భాషా పితామహుడు గిడుగును నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని తుడా చైర్మన్ నరసింహయాదవ్, బీజేపీ సీనియర్ నేత శాంతారెడ్డి తెలిపారు. మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయలసీమ రంగస్థలి ఆధ్వర్యంలో శ్రీనివాసం ఎదురుగానున్న హోటల్లో మంగళవారం గిడుగు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దీనికి వారు ముఖ్య అతిథులుగా విచ్చేసి గిడుగు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు అర్పించారు. అనంతరం సప్తగిరి పత్రిక ఎడిటర్ శైలకుమార్, ఆరసం రాష్ట్ర నేత సాకం నాగరాజు, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ తెలుగు భాషా వికాసానికి గిడుగు చూపిన ఉద్యమ స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. తన రచనలతో తెలుగు భాషాభివృద్ధికి కృషి చేస్తున్న ప్రముఖ రచయిత పేరూరు బాలసుబ్రమణ్యంకు గిడుగు రామ్మూర్తి భాషా పురస్కారాన్ని అందించి ఘనంగా సత్కరించారు.

ఆకట్టుకున్న సంగీత తరంగిణి

సాక్షి, తిరుమల: తిరుమల నాదనీరాజనం వేదికపై మంగళవారం వాయిద్య కచేరి భక్తులను ఆకట్టుకుంది. తిరుపతికి చెందిన అలుగోలు సత్యనారాయణ బృందం ఈ కచేరి నిర్వహించింది. నాదస్వరంపై హరిబాబు, వేణువుపై వీరనారాయణ, వయోలిన్‌పై చక్రపాణి, మృదంగంపై బాలసుబ్రమణ్యం, ఘటంతో రఘురాం.. వాగ్గేయకారుల భక్తి సంకీర్తనల్ని పలికించారు. కళాకారులకు నాదనీరాజనం సిబ్బంది లడ్డూప్రసాదాలు అందజేశారు.


నాదనీరాజనం వేదికపై సత్యనారాయణ బృందం వాయిద్యకచేరి

ఆ కళాశాలలపై చర్యలు తీసుకోవాలి


ఆర్ఐవోకు వినతిపత్రం ఇస్తున్న వైఎస్సార్ విద్యార్థి విభాగం నాయకులు

తిరుపతి ఎడ్యుకేషన్ : జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ అనుమతి లేకుండా నిర్వహిస్తున్న ప్రైవేటు, కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని వైఎస్సార్ విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆ మేరకు తిరుపతిలోని ఇంటర్ ప్రాంతీయ పర్యవేక్షణాధికారి(ఆర్ఐవో) కృష్ణయ్యకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు వి.హరిప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరంలోనే అనేక జూనియర్ కళాశాలలు నిబంధనలకు విరుద్ధంగా, అనుమతులు లేకుండా నడుస్తున్నాయని తెలిపారు. వైఎస్సార్ విద్యార్థి సంఘం నాయకులు పి.మురళీధర్, హేమంత్‌కుమార్‌రెడ్డి, సతీష్‌రెడ్డి, సుధాకర్, ముని, మౌళాలి, వాసు, సాయి, వెంకటేష్ పాల్గొన్నారు.



- పాఠశాలలు, వసతి గృహాల్లో వేధిస్తున్న సమస్యలు
- అరకొరగా విద్యార్థులకు సామగ్రి
- అందని యూనిఫాం
- దోమల నివారణకు చర్యలు లేవు
- పార్ట్‌టైం, కాంట్రాక్టర్ టీచర్లతో బోధన
- కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు


పలమనేరు : పాత యూనిఫామ్‌తోనే విద్యార్థినులు

గురుకులం.. సమస్యలు జటిలం

వారందరిదీ పేద కుటుంబాల నేపథ్యం. తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనా పట్టుదలతో చదివి ఉన్నతంగా రాణించాలన్నది వారి ఆశయం. ఈ విద్యార్థుల ఆశయాలకు ఆలంబనగా నిలవాల్సిన గురుకుల పాఠశాలలు, హాస్టళ్లు వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. ప్రధానంగా పూర్తి స్థాయిలో ఉపాధ్యాయ పోస్టులు భర్తీకి నోచుకోక పోవడంతో పార్ట్‌టైం, కాంట్రాక్ట్ టీచర్లతో బోధన సాగిస్తున్నారు. విద్యాసంవత్సరం ప్రారంభమై మూడు నెలలైనా యూనిఫాం, పుస్తకాలు పూర్తిస్థాయిలో అందలేదు. చిరిగిన, పాత దుస్తులతోనే సర్దుకోవాల్సి వస్తోంది. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నా నాణ్యతగా ఉండడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. పలుచోట్ల పిల్లల బాగోగులు తెలుసుకునేందుకు వచ్చే తల్లిదండ్రులపై ఛీదరించుకుంటున్నారు. చాలీచాలని మరుగుదొడ్లు, పారిశుద్ధ్య లోపంతో దోమల బెడదతో జ్వరాలు సోకుతున్నాయి. గురుకులాలపై 'సాక్షి' ఫోకస్ ..

శ్రీకాళహస్తి : ఒక వెలుగు వెలిగిన శ్రీకాళహస్తి బాలికల ఎస్సీ గురుకుల పాఠశాల ప్రస్తుతం చతికిలపడింది. ఉపాధ్యాయుల నిర్లక్ష్యం.. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేమి కొట్టచ్చినట్లు కన్పిస్తోంది.

- ఐదు నుంచి ఇంటర్మీడియెట్ సెకండియర్ వరకు 652 మంది విద్యార్థినులు చదువుతున్నారు.
- 18 మంది రెగ్యులర్, ఐదుగురు కాంట్రాక్ట్ టీచర్లు పనిచేస్తున్నారు.
- పాఠశాల, ఎలిమెంట్రీ సెక్షన్ ఉంటున్న డార్మిటరీ శిథిలావస్థకు చేరాయి. చినుకుపడితే పైఅంతస్తు తడిసిముద్దవుతోంది.
- పరిసరాలు లోతట్టులో ఉండడంతో వర్షం వస్తే నీళ్లు రోజుల తరబడి నిల్వ ఉంటున్నాయి. మున్సిపాలిటీకి ఏటా లక్ష రూపాయలు పన్ను కడుతున్నా ఫాగింగ్ చేసిన దాఖలాలు లేవు.


అన్నానికి ఒకే వరుసలో వెళ్లాల్సిందే..

- ఎలిమెంట్రీలో చదువులు అంతంతమాత్రమే. రెగ్యులర్ ఉపాధ్యాయులు స్టాఫ్ రూమ్‌లో సెల్‌ఫోన్లు చూస్తూ, కబుర్లు చెప్పుకుంటూ కాలక్షేపం చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. కనీసం నోట్సు సక్రమంగా చెప్పని పరిస్థితి. ఐదో తరగతి నుంచే ఆల్ ఇన్‌వన్ కొనుక్కోవాలంటూ ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఫలితంగా టెన్త్ రిజల్ట్ భారీగా పడిపోతోంది. 2010–11లో 76 మందికిగాను 75 మంది టెన్త్ విద్యార్థినులు పాసవగా, 2016–17లో 77 మందికి గాను కేవలం 56 మంది పాసయ్యారు.
- పిల్లల ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు వచ్చే తల్లిదండ్రులపై టీచర్లు ప్రతాపం చూపుతున్నారు. కొందరు విద్యార్థినులపై కక్షసాధింపులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది.
- బాత్‌రూములు వారానికి ఒక సారి కూడా శుభ్రం చేయడంలేదు.

జిల్లాలో ఎస్సీ గురుకులాలు

బాలికలు-8

చిత్తూరు, మదనపల్లె, వాల్మీకిపురం, కుప్పం, శ్రీకాళహస్తి, సత్యవేడు, పీలేరు, జీడీనెల్లూరు

బాలురు -4

పూతలపట్టు, విజిలాపురం, బి.కొత్తకోట, రామకుప్పం

చదువుకునేవారి సంఖ్య

బాలికల గురుకులాల్లో 5, 400

బాలుర గురుకులాల్లో 1900

వసతుల వినియోగంలో నిర్లక్ష్యం

మదనపల్లె రూరల్ : మదనపల్లె సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో వసతులు బాగానే ఉన్నా వినియోగించుకోవడంలో సమస్యలు ఎదురవుతున్నాయి.

- ఐదో తరగతి నుంచి ఇంటర్ వరకు మొత్తం 624 మంది బాలికలు ఉన్నారు.
- 32మంది బోధనా సిబ్బందికి గానూ, 23మంది టీచర్లు మాత్రమే ఉన్నారు. వారిలో కాంట్రాక్ట్ ఐదుగురు, పార్ట్‌టైం ఉపాధ్యాయులు 9 మంది ఉన్నారు.
- ఇప్పటివరకు ఐదు, ఆరు, ఏడు తరగతుల విద్యార్థినులు 240మందికి మాత్రమే యూనిఫాం ఇచ్చారు.
- హాస్టల్ పరిసరాల్లో కుక్కల బెడద అధికంగా ఉంది.
- వైద్యసహాయకురాలు అత్యవసర సమయంలో అందుబాటులో ఉండటం లేదని తెలుస్తోంది.
- దోమల బెడద ఎక్కువగా ఉంది.
- నీటి సమస్య అధికంగా ఉంది. రోజూ 3 ట్యాంకర్ల నీరు సరఫరా అవుతోంది.
- భోజనశాల చాలడం లేదు. 624మందికి ముగ్గురే ముగ్గురు పారిశుద్ధ్య సిబ్బంది ఉన్నారు.

209మందికి మూడే మరుగుదొడ్లు

రామకుప్పం: మండలంలో విజలాపురం, రామకుప్పంలో రెండు గురుకుల పాఠశాలలు ఉన్నాయి. సమస్యలు రాజ్యమేలుతున్నాయి.

–విజిలాపురం గురుకుల పాఠశాలను రెండేళ్ల క్రితం ప్రారంభించారు. సొంత భవనంలేదు. ఇక్కడ 209 మంది విద్యార్థులు ఉండగా ప్రిన్సిపాల్ మినహా మిగిలిన పోస్టులన్నీ కాంట్రాక్ట్ టీచర్లతోనే నెట్టుకొస్తున్నారు. చదువులు అంతంతమాత్రమే.

209 మందికి మూడు మరుగుదొడ్లే

పాఠశాలలోని 209 మందికి విద్యార్థులకు కేవలం మూడు మరుగుదొడ్లే ఉన్నాయి. ఎక్కువ మంది ఆరుబయటకు వెళ్లాల్సి వస్తోంది. స్నానం చేయడానికి ప్రత్యేకంగా గదులు లేవు. నీటి సమస్య అధికంగా ఉంది. వర్షం వస్తే అద్దె భవనం తడిసిముద్దవుతోంది. రాత్రి పూట జాగారం చేయాల్సి వస్తోంది.

వంటగదిగా రేకుల షెడ్

రేకుల షెడ్ కింద భోజనాలు చేస్తున్నారు. రెండు రోజుల క్రితం టిఫిన్‌లో బల్లిపడి 200 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు.

పలమనేరులో సమస్యలతో సహవాసం

పలమనేరు: గతమెంతో ఘనకీర్తి కలిగిన సంక్షేమ గురుకుల పాఠశాలల ప్రాభవం ఏటా తగ్గుముఖం పడుతోంది. ఇక్కడ ఐదోతరగతి నుంచి ఇంటర్ సెకండియర్ వరకు 600 మంది చదువుతున్నారు.

–26 పోస్టుల్లో 7గురు కాంట్రాక్టు ఉపాధ్యాయులు

- యూనిఫాం సగం మందికి అందలేదు.
- దోమల నివారణకు మందులు వాడడం లేదు.
- ప్రిన్సిపాల్ నిర్లక్ష్య వైఖరిపై పలువురు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
- పిల్లలను చూసేందుకు వస్తే తల్లిదండ్రులకు ఇబ్బందులు తప్పడం లేదు.

– హాస్టల్‌లో మంచి నీళ్లు లేవు. మున్సిపాలిటీ ట్యాంకర్ల నుంచి సరఫరా చేస్తున్నారు.

కనీస సౌకర్యాలు కరువు


వసతులు లేని వగళ్లు ఎస్సీ హాస్టల్

కేవీపల్లె : మండలంలో కేవీపల్లె, గ్యారంపల్లె, చీనేపల్లె, వగళ్లలో ఎస్సీ బాలుర వసతి గృహాలు ఉన్నాయి. చీనేపల్లె, గ్యారంపల్లెలో పక్కా భవనాలు ఉన్నాయి. కేవీపల్లెలో పాత భవనానికే మెరుగులు దిద్దారు. ఇక్కడ విద్యార్థులకు అవసరమైన మేరకు మరుగుదొడ్లు లేవు. నీటి సమస్య కూడా విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తోంది. వగళ్లలో హాస్టల్ అద్దె భవనలో నడుస్తుండడంతో ఎలాంటి సౌకర్యాలు లేవు. కనీసం సరైన గాలీ వెలుతురు కూడా లేదు. ఇక మరుగుదొడ్లు, స్నానపు గదులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

అందని యూనిఫాం



సత్యవేడు: విద్యా సంవత్సరం ప్రారంభమై 3నెలలు గడుస్తున్నా సత్యవేడు బాలికల గురుకుల పాఠశాల విద్యార్థులకు యూనిఫాం అందలేదు.

- జూలైలో ఫాగింగ్ చేశారు.
- వీక్లీ మెనూ పాటిస్తున్నారు.. అప్పుడప్పుడు నాణ్యమైన కూరగాయలు వాడడంలేదన్న ఫిర్యాదులు ఉన్నాయి.

చాలని గదులు, దోమల బెడద

బి.కొత్తకోట: మండలంలోని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో సమస్యలు తిష్టవేశాయి.


నిర్మాణాలు పూర్తికాని అదనపు గదులు

- 5 నుంచి ఇంటర్ రెండో సంవత్సరం వరకు ఇక్కడ 640 మంది విద్యార్థులు చదువుతున్నారు.
- చాలినన్ని తరగతి గదులు లేవు. అదనపు గదులను రెండేళ్లుగా నిర్మిస్తూనే ఉన్నారు.
- దోమల బెడద అధికంగా ఉంది. నివారణకు ఏలాంటి చర్యలు లేవు.
- 29మంది ఉపాధ్యాయులకు 13మంది పార్ట్‌టైమ్ వారే పనిచేస్తున్నారు. వీరికి వేతనం రెండింతలు చేస్తున్నట్టు గత జూన్‌లోనే ప్రభుత్వం ప్రకటించినా ఇప్పటి వరకు అందడంలేదు.

మండలం ఒక చోట.. స్కూలు మరో చోట

గంగాధరనెల్లూరు గురుకుల పాఠశాలకు శాశ్వత భవనం లేకపోవడంతో రెండేళ్లుగా చిత్తూరు లక్ష్మీనగర్‌లో ఒక భవనంలో కొనసాగిస్తున్నారు. ఆ మండలంలో నూతన భవన నిర్మాణ పనులను చేపట్టిన కాంట్రాక్టర్లు రెండేళ్లుగా పనులు చేస్తూనే ఉన్నారు.

- లక్ష్మీనగర్ కాలనీ పాఠశాల భవనం శిథిలావస్థకు చేరింది. కూలేందుకు సిద్ధంగా ఉంది.
- ఇక్కడ 360 మంది చదువుతున్నారు. సరైన సౌకర్యాలులేవు. పారిశుద్ధ్య లోపంతో పలువురు అనారోగ్యం పాలవుతున్నారు.
- రెగ్యులర్ టీచర్ పోస్టులు భర్తీ కాకపోవడంతో సిలబస్ సకాలంలో పూర్తి కావడం లేదు. విద్యార్థుల సమస్యలను, ప్రగతిని పట్టించుకునే వారే లేరు.
- వైద్యపరీక్షలు చేయాల్సిన ఏఎన్ఎంలు అటువైపు కన్నెత్తి చూడడడం లేదు.
- పాఠశాల ఎదురుగా ఉన్న రెడ్‌క్రాస్ భవనాన్ని అద్దెకు తీసుకుని విద్యార్థులకు వసతి ఏర్పాటు చేశారు. అద్దెకింద రూ.18వేలు చెల్లిస్తున్నారు.

Ganapathi Bappa Moriya

మట్టి విగ్రహాలతో గట్టి మేలు

'సాక్షి' పిలుపు మేరకు వినాయక చవితిని పురస్కరించుకుని జిల్లా ప్రజలు మట్టి విగ్రహాలనే పూజించారు. కాలుష్యం నుంచి ప్రకృతిని కాపాడేందుకు రసాయనాలతోచేసిన వాటితో కాకుండా మట్టి వినాయకుడికే జై కొట్టారు. ఈ విగ్రహాలతో కలిసి సెల్ఫీలు దిగి, వాటిని 'సాక్షి'కి పంపారు. వీరిలో లక్కీడిప్ ద్వారా ముగ్గురిని ఎంపిక చేసి త్వరలో నగదు బహుమతులు అందిస్తాం.


108 శాంతన్, మదనపల్లె


109 కె.సెల్వి, తిరుపతి


110 అఖిల్,చాణుక్యశ్రీ,తిరుపతి


111 అనిల్, పుంగనూరు


112 ఏడుకొండలు, తిరుచానూరు


113 యువరాజ్, చిత్తూరు


114 కాంచన, తిరుపతి


115 శ్రీనాథ్, తిరుపతి


116 కె.క్రిష్ణారెడ్డి, తిరుపతి



117 సుజి, శ్రీకాళహస్తి


118 వైష్ణవి, శ్రీకాళహస్తి


119 ప్రతాప్, తిరుపతి


120 దీప, తిరుపతి


121 విష్ణువర్ధన్, మదనపల్లె


122 లత, శ్రీకాళహస్తి


123 స్వరప్రపూర్ణ, తిరుపతి


124 ధనుష్,గీతాచరణ్, శ్రీకాళహస్తి


125 ఏ.కె. అనిల్‌కుమార్, చిత్తూరు


126 కృష్ణప్రియ, తిరుపతి


127 నాని,పుంగనూరు


128 శాంతి, తిరుపతి


129 శ్రీనివాస్, తిరుపతి


130 ప్రభు, తిరుపతి


131 దీక్షారెడ్డి, రేణిగుంట


132 తరుణ్,పలమనేరు


133 గిరిషా,హాషిత, కొల్లాగుంట


134 ఉమానాథ్, చిత్తూరు



మీ వీధిలో లేదా ఇంటిలో మట్టి విగ్రహంతో సెల్ఫీ తీసి 9705347806 నెంబరుకు వాట్సప్ ద్వారా పంపండి. సాక్షి.. కేఆర్ ఆస్పత్రి అందించే బహుమతిని గెలుచుకోండి.. ..ఎంపిక చేసిన చిత్రాన్ని సాక్షి ప్రచురిస్తుంది. మీ చిరునామా..మొబైల్ నెంబరు తప్పని సరిగా తెలియజేయండి. గణపతి ఉత్సవాలనంతరం లక్కీ డిప్ ద్వారా డ్రా తీస్తాం..ముగ్గురు విజేతలకు ఈ నగదును అందిస్తాం..